with atvantage. The Siddhavaṭam inscription, it may be remembered, refers to an expedition against Madura in the Drāviḍa country, under the guardianship of Maṭli Ananta; and the Kumudvatīkalyāṇam also speaks of an attack on Madura, when Ananta put to death Vīrappa of Madura and performed the commission entrusted to him by the Rāya. Obviously they allude to one and the same event, which happened sometime before AD 1605., when Vīrappa, the Nāyak king of Madura, was killed. Now, during the time of Venkaṭapatidēvarāya, there ruled two Nāyak kings of the name of Vīrappa at Madura, Viz. Vīrappa Nāyaka, son of Kṛishṇappa Nāyaka I (AD. 1572–1595) and Muttu Vīrappa Nāyaka I (AD. 1609-1623). As the latter came to the throne four years after the date of the Siddhavaṭam inscription, and survived Venkaṭapatidēvaraya ruling for nine years after his death, if a Madura Vīrappa was actually killed by Maṭli Ananta, as stated above, he must have been Vīrappa, son of Krishṇappa I; and the expedition in which he was killed must have taken place in AD. 1595, the last year of his reign. According to the order of events enumerated in the Siddhavaṭam inscription, the siege of Penugoṇḍa must have taken place after the expedition, and according to the Kumudvatīkalyāṇam earlier. Which of these two records mentions the events in their correct chronological sequence, it is not easy to determine. There is reason to doubt the correctness of the order of events described in the Siddhavaṭam inscription; for the battle Jambulamaḍugu, which according to the unanimous testimony of the kafiyats, took place in Śaka 1520 (AD. 1598-99)[1] is placed before the expedition to Madura which, as

1. Ibid, Nos. 211, 212, 250.

stated above, must have been sent in AD. 1595. Could the siege of Penugoṇḍa have taken place before the Madura expedition as stated in the Kumudvatīkalyāṇam? Possibly; for, Sayyid Mohiuddin Qadri Zor, who has gathered information from original sources not accessible to others, states in his '*Sultān Mohammad Quly Qutb Shāh*' that the sieges of Penugoṇḍa and Gaṇḍikōṭa took place in A. H. 1003 (AD. 1594–5.)[1] Therefore, the order of events in the Kumudvatīkalyāṇam may be accepted as genuine; and since Raghunātha participated in Venkaṭapatirāya's invasion of Murasu-naḍu, he might have remained in the north a little longer and returned to Tanjore about the end of AD. 1595.

How long Achyutappa continued to rule after the return of his son from Penugoṇḍa, it is not easy to determine. Rāmabhadrāmbā states in her Raghunāthābhyudayam that, on Raghunātha's return from Penugoṇḍa, he was crowned; and this happened before his attack on Śōḷaga, and the restoration of the king of Nēpāla to his throne. Achyutappa appears to have abdicated the kingdom in favour of his son, and lived in retirement during the last years of his life. However that may be, there is no doubt that Raghunātha was ruling the kingdom from at least AD. 1600; for he is referred to in the inscriptions as king from that time onwards; and as no record of Achyutappa is found subsequent to this date, it is reasonable to suppose that his reign ended and that of his son began either in that year or a little before. This is corroborated by the evidence of contemporary foreign writers. According to Anqutil du Perron

1. Sultān Mohammed Quly Qutb Shāh pp. 252-4.

and Fr. Cutinho, Achyutappa Nāyaka died about AD. 1600 and his 370 wives burnt themselves on his funeral pyre.[1]

Raghunātha was not the lawful heir to the throne. He had an elder brother whom he supplanted. Though Rāghunātha is made to appear in all the literary works produced at the Tanjore court as the only son of his father, the contemporary European travellers and Christian missionaries explicitly state that he had an elder brother. It is stated that by the order of Achyutappa, who was partial to Raghunātha, this unfortunate prince was at first imprisoned; and was subsequently murdered by Raghunātha after his accession to the throne.[2] This is indeed a damaging record which tarnishes the reputation of Raghunātha who is represented in all the contemporary works as a second Rāma irreproachable conduct. In the absence of confirmatory evidence, it is not possible to arrive at any definite conclusion; and for the present, it is advisable withhold final judgment.

Of the events of the reign of Raghunātha only two are singled out here by Vijayarāghava as worthy of mention. He is said to have defeated the king of Tuṇḍīra and put him to flight. The king of Tuṇḍīra referred to by Vijayarāghava was, no doubt, Krishṇappa, the Nāyak of Gingee. Though the circumstances in which Raghunātha won the victory over him are not described, it must have been gained in all probability in connection with his war with Sōḷaga, one of the most powerful nobles in the service of the Nāyak of Gingee. More important than this was Raghunātha's war with Jaggarāja and his ally the king of the

1. Heras, Āravīdu Dynasty, pp. 399-400.
2. Ibid, pp. 401-2.

Pāṇḍya country, i e., the Nāyak of Madura, in which he is said to have taken the latter's daughters as prisoners of war, and placed, as a result of the victory, Rāmadēvarāya on the throne of Ghanagiri i.e., Penugoṇḍa. A more detailed account of this war is found in the letter, which Gunṭūri Ayyaparasa Nārappa of the Northern country, Raghunātha's representative in the court of the Pāchchāvu (Pādshāh) is said to have addressed to his master. Raghunātha, according to this letter, set out from his camp at Palamānēri on the morning of śu. 5 of the month of Ashāḍha of the year Nala (8th June, A. D. 1616) after his morning meal accompanied by Rāmadēvarāya and thirty-two other chiefs mentioned by name. On arriving at the Western Camp a fierce engagement took place in which Gobbūru Jaggarāja was killed, and his allies Mākarāja, Daḷavāy Chenchu Rāviḷḷa Mādanna, the ruler of Tuṇḍīra, and Vīrappa Nēḍu of Madura took to their heels. Raghunātha took hold of the goddess of victory by the hand and caused the trumpet of beneficence (*dharma-dāra*) to be blown to proclaim that the battle was at an end. He also accepted the daughter of the Pāṇḍya ruler whom her father presented to him as an offering of peace, and returned to his capital accompanied by his queen Kaḷāvatī.

This letter is important. In the first place, it gives the precise date on which the battle of Tōpūr,—though it is not so named here—, was fought. Secondly, it mentions the names of a number of chiefs, not known from other sources, who supported the cause of Rāmadēvarāya. Most of them were the nobles of the Vijayanagara court; and they followed, as stated in

the letter, Rāmadēva, because they were attached to the emperor's family for generations.[1] It is curious that the name of Velugōṭi Yāchama, who was responsible more than any one else for the destruction of Jaggarāja and the enthronement of Rāmadēvarāya, does not find a place in this letter, though we learn from other sources that he played an important part

---

1. Though these nobles were men of no historical importance, one of them Kaṭṭā Rangaparāja deserves notice, as he was the paternal grandfather (or great grandfather) of the poet Kaṭṭā Varadarāja, the author of the *Parama bhāgavata Charitra*, *Śrīrangamāhātmya* and *Dvipada-Rāmāyaṇa*. In the introduction of Varadārāja's Śrīrangamāhātmyam, it is said that in the family of Karikāla Chōla, Telugu Bijjana was born; one of his descendants was Ranga; his son was Śrīranga; and the latter had five sons viz., Kāṭrāja, Peddirāja, Haridāsa, Raghunātha, and Lachchirāja. Of these five sons, Haridāsa, the middle one, became famous; and he married, according to the genealogy given in Varadarāja's Rāmāyaṇam, Krishṇamāmbā, a daughter of Pōchirāja-Singarirāja, and a sister of Obamāmbā, the queen of of Śrīrangarāja II (AD. 1614). To Haridāsa and Krishṇamāmbā were born two sons viz. Rāmarāja and Varadarāja. The latter became a great poet. The following is the pedigree of Varadarāja as described in these poems:—




Now, who was the Kaṭṭā Rangaparāju mentioned in the Raghunāthābhyudayam? Was he the great grandfather or the grandfather of Varadarāja? As Haridāsa, the father of Varadarāja, is said to have married a sister of Śrīrangarāja II's wife, it is likely that Kaṭṭā Rangaparāja who participated in the Tōpūr battle was Varadarāja's grandfather rather than his great grandfather.

in the battle of Tōpūr. Vijayarāghava appears to have deliberately omitted the name of Yāchama in order to present his father as the sole hero of the battle and attribute to him the entire credit of winning the victory and placing Rāmadēvarāya on his ancesteral throne.

Raghunātha Nāyaka ruled until AD. 1630. The latest known record of his reign is dated in Ś.1553, Prajōtpatti, corresponding to AD. 1631-32.[1] This record is, however, dubiously dated and its evidence cannot therefore be accepted as conclusive. An entry in the Day Book of the Dutch factory at Pulicat against 24th Jan. AD. 1631 refers to the death of the Nāyak of Tanjore after a reign of three years. He had put out the eyes of his elder brother from fear of his claiming the throne; and the latter owing to disappointment took poison. A younger brother of 15 or 16 now succeeded.[12] The passage, short as it is, bristles with difficulties. The only Nāyak of Tanjore that

1. 290 of 1927. The record is dated actually in Ś. 1551 Prajōtpatti; but as the Śaka and cyclic years do not agree, the date has been corrected by the Govt Epigraphist to Ś 1553 Prajōtpatti, on the assumption that the cyclic year is correct and the Śaka year wrong (ARE 1927 Part I. P. 49). If, on the contrary, Śaka year happens to be correct, the cyclic year wrong, then the record has to be assigned to Śaka 1551 Śukla (AD. 1629-30) This is probably the correct date of the inscription. Another record 257 of 1927 dated only in the cyclic year Bhava (A.D. 1634) is also attributed by the Government Epigraphist to Raghunātha on the assumption that Dikshitasvāmi and Nāyakarayyan mentioned in it are identical with Gōvinda Dikshita and Raghunātha Nāyaka respectively (ARE 1927. II, Para 95). This is extremely doubtful, as there is no evidence to show that Raghunātha's rule lasted until AD. 1634. The Dikshitasvāmi mentioned in the inscription may very well have been Yajnarāyaṇa Dikshita and the Nāyakarayyan Vijayarāghava Nāyaka.

2. N. Macleod: De Oost-Indische Compagnie als Zeemogandheid in Azie p. 492.

could have died at this time was Raghunātha who is seen to have been ruling in Śaka 1551 (AD. 1629-30). In that case, the period of three years which is said to have been the duration of his reign must be a mistake for thirty years. The prince who was blinded and who subsequently put an end to his life by taking poison must have been the brother, whom, according Anquetil du Perron and Father Cutinho, Raghunātha murdered. Who the younger brother of 15 or 16 that succeeded Raghunātha, it is not easy to discover. 'Younger brother' is probably a mistake for 'younger son'. However that may be, it may be accepted that the Nāyak of Tanjore who died in the beginning of AD. 1631 was none other than Raghunātha himself.

After the death of Raghunātha, the succession to the throne was disputed; his three sons Achyuta, Rāmabhadra and Vijayarāghava fought with one another for nearly three years. The details of the civil war are not recorded; but the last prevailed ultimately against his rivals. Vijayarāghava who managed to seize his brothers, blinded them both and having imprisoned them in the fort of Vallam crowned himself king on Ś. 1555 Śrīmukha, Śrāvaṇa śu. 12, Tuesday (Tuesday 6th August AD. 1633).[1]

The achievements of Vijayarāghava are described at some length in the introduction to his Ragunāthanāyakābhyudayam. It is said that, while he was still young, he won a victory over the 'Lord of the West' *i. e*, the Nāyak of Madura. This event appears to have taken place during the reign of his father. Vijayarāghava is also said to have performed all the sixteen

1. Descriptive Catalogue of the Telugu Books in T.M.S.S.M. Library p. 61.

great *dānas* (gifts) on a single day in the year of his coronation. This is corroborated by the evidence of the poet Kāḷaya, according to whom they were made by Vijayarāghava on the day of his coronation.[13] Next, he is said to have put to flight the great Savaram Venkaṭapati and captured Pandanallūr within a *ghaṭika*. The Savaram Venkaṭapati, whom Vijayarāghava defeated, was one of the half-brothers of Savaram China Nārāyaṇarāju, the author of the Telugu *Kuvalayāśva Charitram.* [1] The circumstances in which Vijayarāghava had to fight with Savaram Venkaṭapati are not known. It is interesting to note that Pandanallūr together with Tirukāṭṭupalli belonged to one of Vijayarāghava's elder brothers to whom his father had made them over. [2] Savaram Venkaṭapati probably supported this prince during the civil war and the battle of Pandanallūr in which he was defeated was fought in that connection. Vijayarāghava claims to have defeated the rulers of the Pāṇḍya and Tuṇḍīra countries, who rebelled against Śrī Rangarāya III and compelled them to wait at the gate of the imperial palace. He seems to have assumed also on this occasion the title of *Jīrṇakarṇāṭaka-sāmrājya-samsthāpanāchārya*, or the re-establisher of the decaying empire of Karṇāṭaka. This happened in A.D. 1643. Though Vijayarāghava takes considerable credit for the part played by him in this affair, his conduct was highly reprehensible. He conspired with the Nāyaks of Madura and Gingee against Śrī Ranga at first and then betrayed his fellow conspirators to the latter. "The Nāyak of Madura enlisted in his

---

1. Ibid.

2. Vṛiddhagirīsan: Nayaks Tanjore. p. 127.

defection" says a Jesuit missionary, "those of Tanjore and Gingee, by concluding with them a league against their common sovereign. The latter, informed of everything through the Nāyak of Tanjore, who had the meanness to betray his allies, marched at the head of his army and advanced on the territory of Gingee."[1] The Nāyaks of Madura and Gingee were perhaps defeated as stated in the Raghunāthanāyakābhyudayam and entered into some sort of an agreement with Śrīranga III, though they had no desire to honour it.

Vijayarāghava was, like his father and grandfather, a staunch Vaishṇava; he was specially devoted to god Rājagōpāla of Mannārguḍi and assumed the name of Mannārudāsa as a mark of his devotion to that god. His gifts to the temples of Ranganātha at Śrīrangam and of Rājagōpāla at Mannārguḍi are enumerated here as well as in his inscriptions. It is said that he presented to god Ranganātha a coat of gems (*ratnāngi*), a tiara and several ornaments set with precious stones; he built the *prākāra*, *gōpura*, *prāsādas* (mansions) and an audience hall called the Vaikuṇṭha Sabha in the temple, planted a flower garden and excavated a tank. He made provision for carrying on all services in the temple of Rājagōpāla, granted several agrahāras such as Raghunāthapura to Brahmans, and maintained free feeding houses (*sattras*) where they were sumptuously fed

iii. *Administradion*, The Raghunāthanāyakābhyudayam and Raghunāthābhyudayam throw some light on the administration of the Nāyak kingdom. While

1. Nayaks of Madura p. 264.

describing the royal palace, Vijayarāghava mentions a large hall, where all the *samprati karaṇams* of the state assembled together and kept accounts. According to the Rāyavāchakam, there were nine sampratis in Vijayanagara.[1] Now a samprati is said to be 'the head karaṇam (accountant) who supervises the accounts.'[2] As the karaṇikas of the *Kandāchāra*, of the cavalry, of the *Nallapraja* &c are referred to in the Rāyavāchakam, [3] it is reasonable to suppose that each section in the army had its own karaṇikas, and that the head karaṇika of the Kandāchāra (army) was one of the nine sampratis mentioned above. The Nāyak kings, who adopted the administrative machinery of the Vijayanagara empire, had perhaps also nine sampratis under them ; and the hall of samprati-karaṇams, referred to in the Raghunāthanāyakābhyudayam, must have been the office, where all these worked together. A passage in the Raghunāthābhyudayam in which Aṭṭhavaṇa Rangayya, [4] who was the head karaṇam of the Revenue Department, is mentioned lends colour to this view. [5] He renders accounts of the entire revenue of the state, showing thereby that he was in charge of the whole department. Other

1. Rāyavāchakam p 5.
2. Śabdaratnākaram, S.V. Samprati.
3. Rāyavāchakam pp. 41, 42.
4. Aṭthavaṇa Rangayya, like all the other characters of the yakshagānam is a historical person. He is mentioned in an epigraph in the Vishnu, temple at the Nāchchiyārkoil (256 of 1927) dated Ś. 1540 (AD. 1618).—ARE. 1926-27, Part II, Para 95.
5. Another interpretation of the term samprati is that he was the head karanam of a *sthala* or *sima*. A number of villages constituted a sthala. The karanams of all the villages of the sthala were subjected to the authority of the karaṇam of the sthala, and the karaṇams of all the sthalas in a sima were under the cotrol of the karaṇam in charge of the sima and so on.

departments such as *hasham* (army) were probably under the charge of a separate samprati, and the hall in which all these met daily and worked was the Chief Secretariat of the Government.

The passage which embodies the statement of accounts by Aṭṭhavaṇa Rangayya is of immense importance, as it gives us valuable information about the revenues of the Tanjore Nāyak kingdom and the manner of its collection :—

"The rendering of the accounts by Aṭṭhavaṇa Rangayya :—After subtracting 235,000 *māḍas* from 300,000 from the *Dharmāsanam* (judicial and charitable institutions) the balance still due from Chidambaranātha Mudaliār is 65,000 māḍas [Pārva? arrears 15,000 absolute arrears 50,000]; from 250,000 māḍas due from the *maṇiyam* and *manōvarti* (the government of state villages and of those reserved for the maintenance of the royal household), after substracting 150,000 paid in cash and 50,000 in grain, a balance of 50,000 (māḍas) is the still due from Kubusam Lakshmayya; a sum of 20,000 varāhas is due from Vāchamāṭi after deducting 80,000 paid in cash from 100,000 due from *kara-toras* (ports and rivers); and a sum of 6000 māḍas is due from Kōnēri Piḷḷa after subtracting 12000 māḍas from 18000, the income from *sunkam* (the excise duties). The total amount of arrears is 141,000 māḍas."

It is seen from this that the territory belonging to the state was divided, as in Vijayanagara, into two kinds, state land (*maṇiyam*) and the land for the maintenance of the palace (*manōvarti*); the total revenue

of the state, which was derived from four sources, viz., *dharmāsanam*, *maṇiyam* and *manōvarti*, *kara-toras* and *sunkam*, was 663,000 māḍas. This amount was not wholly realised in cash. The land revenue (*maṇiyam* and *manōvarti*) was collected partly in cash and partly in grain. Nearly half the income of the state was derived from the dharmāsanam, the maṇiyam and manōvarti coming only next. The revenues were most probably let to tax farmers, who appear to have been tardy in the payment of the monies due to the government.[1] The wrangle between Aṭṭhavaṇa Rangayya and another karṇam called Kastūri in the presence of Raghunātha, though intended to introduce an element of humour, indicates that corrupt practices were not unknown. To check the accounts of karaṇams and bring them to book in case they were found guilty of falsfication, an Audit Department was maintained of which Asteppa was the head. Incidental references to *hasham* (army) are found both in the Raghunāthābhyudayam and the Raghunathānāyakābhyudayam. The letter of Gunṭūr Ayyaparasa Nārappa also mentions the various sections of the Tanjore army such as the *elagōlu* (van) at the head of which were the petty chieftains under the command of Āḍiyapādam (?), *chivagaḍas* (lancers), *kaijītam* forces (forces who received the salary from the king himself), the *nallapraja* (men of the forest tribes), musketeers, cavalry and the elephants. Similarly, the practice of pitching the *Veliguḍāru* or the royal tent outside the city, the twanging of his bow by the king and the

24. From Rangājamma's *Mannārudāsavilāsam*, we learn that the revenues of the temple of Mannārugudi were sold to tax farmers (See. Mannārudāsavilāsam, Āndhra Sāhitya Parishat Publications No. 19. p. 5.). It is not unlikely that the temple authorities adopted the practice that was followed by the government.

mustering of the forces before setting out on an expedition are also referred to in a song.[1] It is evident that the army was organized on the imperial model. This is but natural; for that was the only organization known to them; and the days of the drilled and disciplined forces in the European fashion were still far off.

Much intresting information on food, dress and the articles of luxury imported from abroad, both from Europe in the west and the East Indian Archipelago, lies scattered throughout these two works. It is not, however, possible to gather all that material here. The Raghunāthābhyudayam the Raghunāthanāyakābhyudayam, the Mannārudāsavilāsam and a host of other works produced at the court of the Nāyak kings of Tanjore embody valuable information about the social and economic conditions of the time and are well worth investigation.

Hēmakūṭa
10, Raman St.,
T' Nagar, Madras.
*20-3-1951*

N. VENKATARAMANAYYA.

1. That this was a practice borrowed from Vijayanagara is shown by the following passage from the Book Durate Barbosa (I. P. 221):—

"When the war arrived at such a point that he considers it necessary to go in person, and when he has settled in his council that he will go; on an appointed day *the king goes forth to an open plain*.........When he arrives at the plain, they bring him a horse whereon he rides holding in his hand a bow and arrow, which he lets fly towards the country with which he is about to wage war He then gives out in how many days from that time he will start, and this news runs through the whole city and kingdom. Hence he goes forth at once and *fixes his camping ground in the open country where he awaits the time fixed for advance* When the time is fulfilled he issues a proclamation.........that all men should attend with their wives, and sons, and households, all are ordered to go thither."

# పీఠిక

## గ్రంథముమాతృకలు :

ఈ సంపుటమునందలి రఘునాథనాయకాభ్యుదయ, రఘునాథాభ్యుదయములను రెండు గ్రంథములకును మాతృక లొక్క తంజావూరు సరస్వతీమహాలులోని పుస్తకభాండాగారమున మాత్రమే యున్నవి. వానికి భాండాగారాధిపతులు వ్రాయించి పంపిన పుత్రికల ననుసరించి యివి ముద్రితములైనవి. మొదట రఘునాథనాయకాభ్యుదయమునకు వ్రాయించి పంపిన ప్రతి బాగున్నది కాదని వ్రాయఁగా గ్రంథాలయాధిపతులు దయతో మఱలఁ జక్కని రెండవప్రతిని వ్రాయించి పంపినందుకు వారికి మాకృతజ్ఞతాభివందనములు. ఈగ్రంథములకు మాకందిన పుత్రికల ననుసరించియే పాఠనిర్ణయము చేయఁబడినది. సరియైన పాఠము గుర్తింపఁగుదరనిస్థలము లింకను బెక్కులు కలవు. అటువంటి చోటుల నిచ్చవచ్చినట్లు సవరించుటకు మాఱుగాఁ బాఠము నున్నది యున్నయట్లే వేసి దాని ప్రక్కఁ గుండలీకరణమునఁ బ్రశ్నార్థకపుగుర్తు చూపఁబడినది.

## కృతికర్త తంజాపురాంధ్ర నాయకరాజు :

పూర్వోక్తములైన రెండు గ్రంథములకును కర్త యొక్కఁడే, విజయరాఘవనృపాలుఁడు. తెలుఁగునాయకరాజగుటచేత నతనికి విజయరాఘవనాయనయ్యవారని వ్యవహారనామము. పూర్వము మనదేశమును బరిపాలించిన సామంతమండలేశ్వరులు, మహారాజులు మొదలైనవారు కేవలము రాజ్యతంత్రమునందే కాక విద్యావిషయమునను పట్టభద్రులే. సంస్కృతమున ననేకశాస్త్రములందుఁ బాండిత్యమును గడించి యాంధ్ర

మునఁ జక్కని వైదుష్యమును సంపాదించుట ప్రాచీనాంధ్ర రాజన్యుల కందఱకు ననూచానముగ వచ్చుచుండిన యాచారము. వా రానాఁడు పేరు గాంచిన యఖిలవిద్యలయందును, శాస్త్రములందును దగిన ప్రజ్ఞాపాండిత్యములు గడించిన కారణముననే తమ యాస్థానములకు వచ్చునట్టి తమ్మాశ్రయించినట్టి కవుల, పండితుల ప్రజ్ఞావిభవమును, శాస్త్రవైదుష్యమును గ్రహించి మెచ్చుకొని వారికిఁ దగినరీతిని గౌరవసమ్మానములను జేయుచు వచ్చిరి. ప్రాచీనాంధ్రరాజసామాన్యమైన ఈ యాచారము నాఁటిది నేఁటిది కాదు ; అతి ప్రాచీనమైనది. ఆంధ్రదేశమును మహావిభవముతోఁ బరిపాలించిన సూర్యవంశజులు కాకతికులశేఖరుల కాలమునుంచి వచ్చుచుండిన సంప్రదాయ మిది. కాకతి రాజన్యుల యనంతరమున నాంధ్రదేశమును బరిపాలించిన రాజవంశములలోని భూనాథు లెందఱో సంస్కృతాంధ్రముల నిష్ణాతులు; వారిలోఁ గొందఱు సంస్కృతమున శాస్త్రములను గావ్యములను రచియించినవారు. ఎల్లభాషలకును దల్లియగుటవలననో గీర్వాణవాణియగుటవలననో ఆంధ్రరాజలోకమునకు సంస్కృతముమీఁద నభిమానము మెండు. సదస్యలోకమున సంస్కృతభాషావిశారదుఁడు కానివానికి గౌరవమర్యాదలు పూజ్యము కాదు కాని తక్కువ.

విజయనగరాధీశ్వరులు కావ్యరచనయందును, సమరవ్యూహరచనయందును సమానకౌశలముగలవారు. వారిలోఁ గొందఱు రచియించిన గ్రంథములు నేఁటికిని గలవు. విజయనగర సామ్రాజ్యాధినేతల గౌరవమర్యాదలును, రాజవృత్త సంప్రదాయములును దత్సామంతమండలేశ్వరవర్గమున కనుకరణయోగ్యములైనవి. వారు సంస్కృతాంధ్రముల నాదరించుటం జేసి

సామంతమండలేశ్వరాస్థానములు సయితముభయభాషలకును విహారభూములైనవి. విజయనగరాధీశ్వరుఁడు శ్రీకృష్ణదేవరాయ మహారాయలు తెలుఁగున ఆముక్తమాల్యదను రచియించి తెనుఁగు కవితను పట్టోద్ధతిఁ గావించుటతో విజయనగరసామంత మండలేశ్వరులుసయితము ఆంధ్రకావ్యరచనాకుశలులై యశస్సు నార్జించుకొనిరి. సంస్కృతాంధ్రములను సరిసమానముగ నాదరించి యాయుభయభాషలయందును గవిశేఖరులును రసజ్ఞులునై వినుతికెక్కిన విజయనగర సామంతరాజన్యులలోఁ దంజావు రాంధ్రనాయకచంద్రులు ప్రథమగణ్యులు. దక్షిణమునఁ దమిళ దేశమునఁ దంజాపుర నాయకరాజ్యము విజయనగర రాజగౌరవ మర్యాదలను, సంగీత సాహిత్య కలాసంప్రదాయములను, రాజవృత్తసభావ్యవహారములను వరవడిగాఁ బెట్టుకొని యనుకరించి మఱల నాకలాసంప్రదాయముల నచట వెలయింపఁజేసినది. తంజాపురము మఱల రెండవ విజయనగరమయినది. తంజావు రాంధ్రనాయకరాజన్యు లందఱు నుభయభాషావిశారదులే, సంగీత సాహిత్యకలాధురీణులే, రసజ్ఞులే. తంజాపురి కవులు గాయకులు పండితులు విద్యావంతులు మొదలైనవారి కాశ్రయమిచ్చి కామితార్థముల నీడేర్చిన కల్పకము. తంజాపురాంధ్రనాయకరాజ్యము విజయనగరసామ్రాజ్యదీపపుఁ గడపటి మెఱుపు. తంజావురాంధ్ర నాయకరాజ్యస్థాపనముతో దక్షిణదేశము ఆంధ్రాధినివేశమై యాంధ్రసంగీతసాహిత్యకలాసుసంపన్నమైనది. తంజాపుర రాజ్యమును బరిపాలించిన ఆంధ్రనాయకరాజచంద్రులు నలువురే పినచెవ్వ, అచ్యుత, రఘునాథ, విజయరాఘవ నాయకులు. వీరు క్రీ. శ పదునాఱవ పదునేడవ శతాబ్దులలో వర్ధిల్లినవారు. వీరి రాజ్యపరిపాలనకాల సంపూర్ణ పరిమితి రమారమి నూఱు నూట

పాతిక సంవత్సరములు. ఈ తంజావుగాంధ్రరాజన్యులలోఁ గడపటివాఁడయిన విజయరాఘవ భూపాలుఁడు పైనుడివినయట్లు ఈ సంపుటములోని కృతిద్వయమునకుఁ గర్త.

## కృతికర్త్ర వంశావళి :

కృతికర్తయైన విజయరాఘవ నృపాలుని వంశావతార క్రమము రఘునాథనాయకాభ్యుదయమున సవిస్తరముగ వర్ణితమైనది. నాలవజాతిలోఁ బుట్టి చాల నధికులైనట్టి రాజులలోఁ గృష్ణభూవరుఁ డొకఁడు. ఇతఁడే తంజావూరి ఆంధ్ర నాయక రాజవంశమునకు మూలపురుషుఁడు. ఇతని కుమారుఁడు తిమ్మభూపాలుఁడు. ఇతనిభార్య బయ్యాంబిక. ఈదంపతు లుభయులకుఁ బెదచెవ్వ, పినచెవ్వ, పెదమల్ల, పినమల్ల నృపతులని నలువు రాత్మసంభవులు కలిగిరి. వీరిలోని పినచెవ్వ భూపాలుఁడే తంజాపుర రాజ్యమును బరిపాలించిన ప్రథమనాయక భూపతి.[1] ఇతఁడు చాల ధర్మనిరతుఁడు; శ్రీశైలారుణాచల వృద్ధాచలాదులలో శంకరార్పణముగా 'శాశ్వతానేకకైంకర్యములు చేసి' కీర్తిఁగాంచెను.

1. కాని చెవ్వప్పదని చెప్పఁబడు శాలివాహన శకము 1502 నాఁటి సంజక్ గూడు తామ్రశాసనమునఁ దెలుపఁబడిన తంజావూరి నాయక రాజుల వంశానుక్రమము పైని చెప్పినదాని కించుక భిన్నముగా నున్నది. ఈ వంశావతార క్రమము ననుసరించి ఈ వంశమునకు మూలపురుషుఁడు కృష్ణభూవరుఁడు కాఁడు; దేవరాజు. ఇతని భార్య మంగాంబిక. దేవరాజు కృష్ణరాజు ప్రధాని. కృష్ణరాజు విజయనగరాధీశ్వరుఁడైన కృష్ణదేవరాయ మహారాయలే కాని యన్యుఁడు కాఁడు. ఇతఁడు ఉదయగిరి దుర్గమును సాధించి ప్రతాపరుద్రగజపతి తోడియుద్ధమున విజయము సంపాదించి యిచ్చి కృష్ణరాజు నాదరాభిమానములకుఁ బాత్రుఁడై, యా మహారాజు వలననుండి శ్వేతచ్ఛత్రమును ఇతరరాజలాంఛనములను బడసెను. దేవరాజ మంగాంబికలకు కృష్ణరాజు నల్లుఁడగు రామరాజుప్రధానియైన చిన్నరా జుదయించెను. చెవ్వప్ప

ఈతఁ డొనరించిన ధర్మకార్యములలోఁ గొన్నిటికి శాసనప్రమాణములు కలవు. వీనిలో నరుణాచలములోని గోపురనిర్మాణము శాలివాహనశకము 1494-వ ఆంగిరసకు సరియైన క్రీ. శ. 1572-73 నాఁటికిఁ బూర్తియయ్యెనని తిరువణ్ణామలైలోని యరుణాచలేశ్వరాలయము తూర్పుగోపురముమీఁదఁ జెక్కిన పినచెవ్వప్ప

చినచెవ్వప్ప యని చిన్నరాజునకు నిరువురు తనూభవులు. రామరాజనియోగమునఁ జిన్నరాజు సేతుపర్యంతముఁగల ద్రవిడదేశాధిపతులను జయించి తంజాపురిఁ దన నివాసముఁ గావించుకొనెను. చిన్నరాజునకుఁ బిదప నతని పదవి నలంకరించినవాఁడు చెవ్వప్ప. ఈతనిని జినచెవ్వప్ప తండ్రిగా భావించుకొనెను. చెవ్వప్ప విద్యాపోషకుఁడు ; వేదవేదాంగవిదులైన విప్రుల కగ్రహారములను, శ్రోత్రియముల నొసంగెను. సకల శాస్త్రపారంగతుఁడును, వైష్ణవాధినేతయు నైన విజయీంద్రతీర్థులును, తాతాచార్యులును, శివాద్వైతైక చక్రవర్తి అప్పయ దీక్షితులును త్రేతాగ్నుల వలెఁ దమ తమ సమయతత్త్వసిద్ధాంతములను స్థాపించు నిమిత్తము చెవ్వప్ప కొలువుకూటమునఁ గలియుచుండువారు. చెవ్వప్ప శాలివాహనశకము 1502 కు సరియైన విక్రమసంవత్సరమునఁ గార్తిక పూర్ణిమనాఁటి చంద్రగ్రహణ నిమిత్తమునఁ గుంభకోణమునందుఁ గావేరీతీరమున శ్రీరామపూజనావసరమున సిరనాడులోని మాయూరదేశమునందలి కొక్కూరు, గూళ్లూరు, పల్ల, రఘుపకల్లెయను నాలుగు గ్రామములను రఘునందనతీర్థుల ప్రశిష్యుఁడును, సురేంద్రతీర్థుల శిష్యుఁడును, మాధ్వసిద్ధాంత భాష్యకారుఁడు నైన విజయీంద్రతీర్థులకు మధ్వమతములోని శ్రీరామచంద్రుని ధూపదీపనైవేద్యములనిమిత్త మొసంగెను. శాసనము కడపట శ్రీరాజగోపాల యని చెవ్వప్పనాయని వ్రా లున్నది. శాసనమును జెక్కినవాఁడు కుంభలింగకుమారుఁడైన కుంభకోణము సభాపతి (Mys. Ar. Rep., 1917 pp. 55-57).

ఈ శాసనము గాక ఈ నాయకరాజులవి శాలివాహనశకము 1536 నాఁటి మఱిరెండు తామ్రశాసనములు కలవు. చెవ్వప్పవలనఁ బూర్వోక్తశాసనములోను వీనిలోను వంశావతారక్రమ మొక్కరీతి నున్నది. అటుపిదప నీశాసనములు చెవ్వప్ప రాజ్యమును జినచెవ్వప్పకొప్పగించి తాను గుంభకోణమున నివసించుచుఁ బారమార్థికచింతతోఁ గాలముఁ గడపెనని చెప్పుచున్నవి. చినచెవ్వప్ప దక్షిణద్వారక

కాలమునాఁటి శాసనమువలనఁ దెలియుచున్నది. శివనేశ, లోక
నాథులను సోదరతపస్వు లిరువురి కోరిక ననుసరించి తిమ్మయ పిన
చెవ్వభూవరుఁ డీ మహాక్షేత్రమునఁ గట్టించిన గోపురము పదు
నొకం డంతరువులది. ఈ గోపురనిర్మాణము నభినందించుచు
సంస్కృతభాషలో శక్తిమంగలము శ్రీనివాసదీక్షితులును, దమిళ

---

యైన మన్నారుగుడిని నివాసముగఁ జేసికొని యచ్చటి కృష్ణదేవునిభక్తుఁ డయ్యెను. చినచెవ్వప్ప శాలివాహనశకము 1536 కు సరియైన ఆనందసంవత్సరమున శ్రీరామ నవమీదినమున శ్రీరామాభిషేకకాలమునందు రామవ్యాససమక్షమున విజయీంద్ర తీర్థులకు గ్రామదానముఁ జేసెను. చినచెవ్వప్ప రెండవశాసనము నించుమించుగ నిట్టిదే.

పూర్వోక్తశాసనములలోఁ జెప్పిన వంశానుక్రమము తంజావూరిరాజ్యమునఁ బుట్టిన సంస్కృతాంధ్రగ్రంథములలోను, తంజావూరి నాయకరాజుల ఇతర శిలా తామ్రశాసనములలోను వర్ణితమైనదానికి భిన్నమైనది. నాయకరాజులకు సమ కాలికులైన కవులును బండితులును జెప్పినదానికిని, నాయకరాజులు తమ దానశాస నములలోఁ జెప్పుకొనినదానికిని అది భిన్నముగ నుండుటవలనను, ముందుఁ జూపఁ బడురీతిని శాసనకాలసంవత్సరములు దాతలైన నాయకరాజుల పరిపాలనకాల మునఁ బడక లేడాగ నుండుటవలనను పూర్వోక్తశాసనములం దభివర్ణితమైన తంజా పురాంధ్రనాయకరాజవంశానుక్రమము సరియైనదని విశ్వసించుటకు వీలులేదు. అందువలన నీశాసనములను గూటసృష్టియని పరిగణించి కొట్టివేయవచ్చును.

రంగాజమ్మ రచియించిన యుషాపరిణయకావ్యమునఁ గృష్ణభూపాలుని పుత్రుఁడు తిమ్మనాయకుఁ డనియు, నతనికిని గోపమాంబకును దిమ్మభూవరుఁ డుద యించె ననియు, నీతని కుమారుఁడు పినచెవ్వభూపతి యనియుఁ గలదు. ఈవంశాను క్రమమునే రంగాజమ్మ తన మన్నారుదాసవిలాసకావ్యమున నిచ్చినది. దీని నను సరించి పినచెవ్వభూపతి మన ద్విపదకావ్యమున నుడివినరీతిని గృష్ణరాజునకుఁ బౌత్రుఁడు కాక ప్రపౌత్రుఁ డగుచున్నాఁడు. విజయరాఘవక్ష్మాపతికి సమకాలమున విరచితమైన కావ్యముననే యిట్టి విభేద మెందులకుఁ గలిగెనో తెలియరాదు.

భామలో నెల్లప్పనయినారు, కాళింగరాయర్ ఉణ్ణామలై నయినారు ఎల్లప్పరును, కల్లడత్తు ముదలియారును బద్యములను రచించిరి[1].

పినచెవ్వ భూనాథుఁడు విజయనగరాధీశ్వరుఁడును, దుళువవంశజుఁడగు శ్రీకృష్ణదేవరాయ మహారాయుల సోదరుఁడునైన అచ్యుతదేవరాయ మహారాయుల రాణులలో నొకతెకు సోదరియైన మూర్తిమాంబను బరిణయమాడెను. ఈ విషయ మీ రఘునాథనాయకాభ్యుదయము ననుసరించియే కాక రఘునాథనాయకచరితము నభివర్ణించుచు సంస్కృతమున రామభద్రాంబ విరచించిన రఘునాథాభ్యుదయమువలనను, రఘునాథనాయని కంకితమీయఁబడిన చేమకూర వేంకటకవికృత విజయవిలాసము వలనను, ఇంక నితరగ్రంథముల ననుసరించియుఁ దెలియవచ్చుచున్నది. మూర్తిమాంబ సోదరియగు అచ్యుతదేవరాయ మహారాయుల రాజమహిషి తిరుమలాంబ. ఈమెపేరు విజయవిలాస ప్రబంధముననను, అచ్యుతదేవరాయ మహారాయుల శ్రీరంగము శాసనముననను,[2] 'తంజావూరి యాంధ్రరాజుల చరిత్ర' యను స్థానిక వృత్తాంతముననను కలదు. ఈమెకు ఓదువ తిరుమలాంబ యనియుఁ బేరు.

పినచెవ్వధరాధీశునికిని మూర్తిమాంబకును జనియించినవాఁడు అచ్యుతభూజాని. తండ్రివలెనే యితఁడును అనేక ధర్మకార్యము లాచరించిన ధర్మతత్పరమతి. ఇతని ధర్మకార్యములలో నీకావ్యమున నతఁడు శ్రీరంగక్షేత్రమున రంగధామునకుఁ

1. Ep. coll., Nos 419 and 424 of 1928-29
2. Ep. Ind., Vol. XX,

గావించిన 'బంగారు సజ్జలు, ప్రాకారములు, కిరీటరాజము, శృంగారవనములు' మొదలైనవి వర్ణితమయినవి. ఇతఁడు మూర్తిమాంబను[1] బరిణయమై యామెయందు రఘునాథనాయకునిం[2] గనెను. రఘునాథనాయకుఁడు తంజాపురాంధ్రనాయక రాజన్యులందఱిలో శిరోభూషణము; ఈతఁ డమితశౌర్యసాహసోపేతుఁడు. తుండీరవీరుని దురములోఁ దఱుముట, జగ్గభూవిభుని ఖండించుట, పాండ్యభూనాథుని జయించి యాతని బాలికమణు

1. అచ్యుతప్పనాయకుని కెనుబదిమంది భార్య లుండినట్లును, వా రందఱు నతనితో సహగమనము చేయుట కతని చివరి దినములలో నతనితోఁగూడ శ్రీరంగమున కరిగినట్లును పిమెంటా, డ్యు జార్రిక్ లను పోర్చుగీసువారు వ్రాసియున్నారు. (The Aravidu dynasty of Vijayanagar, p. 400). క్రీ. శ. 1600 లలోఁ జంద్రగిరిలో నుండిన కౌటిన్హో పాదిరి "ఇటీవలనే అచ్యుతప్పనాయకుఁడు చనిపోయెను. బ్రతికియున్న 370 మంది భార్యలతో నాతని శవమును చందనకాష్ఠములమీఁద నుంచి దహనము చేసి" రని వ్రాసెను (Ibid, p. 400).

2. సాహిత్యరత్నాకరకర్తయగు యజ్ఞనారాయణ దీక్షితులవారును, రఘునాథాభ్యుదయమును రచియించిన రామభద్రాంబయు అచ్యుతప్పనాయకునికి రఘునాథనాయకుఁ డొక్కఁడే కుమారుఁడని చెప్పుదురు కాని ఆంక్వేటిల్ డ్యు పెర్రాన్ అను పోర్చుగల్ దేశీయుఁడు అచ్యుతప్ప యను పేరుగల యగ్రతనూజుఁ డింకొకఁ డుండె ననియు, నతనినిఁ దండ్రి చెఱయం దుంచెననియుఁ జెప్పుచున్నాఁడు. ఈవిషయమును పిమెంటా పాదిరికి కౌటిన్హో పాదిరి 1600లలో జూలై 17న వ్రాసిన యుత్తరములో ధ్రువపఱుచుచున్నాఁడు; కాని యతనిని చెఱయం దుంచుటకుఁ గారణము మాత్రము వ్రాయలేదు. సింహాసన మెక్కిన పిదప రఘునాథనాయకుఁడే యన్నగారిని జంపినట్లు ఆంక్వేటిల్ డ్యు పెర్రాన్, కౌటిన్హో పాదిరులిరువురును గూడఁ దెలుపుచున్నారు. (Ibid, p. 402).

రఘునాథనాయకుఁడు కాక అచ్యుతప్పనాయకుని కచ్యుతనాయకుఁ డను నగ్రతనూజుఁ డుండుట యెంతవఱకు నిజమో విచారణీయము.

లను దన మూకలచేతఁ జెఱపట్టి తెప్పించుట, రామదేవరాయ లను బెనుగొండ సింహాసనమున నిలుపుట యనున వీపద్యకావ్య మున నభివర్ణితములైన రఘునాథ పృథివీశ్వర పరాక్రమకృత్య ములు వేదకోవిదులైన విప్రులకు షోడశమహాదానములను జేసి కీర్తి వహించిన వితరణశాలి యితఁడు. ఇతఁడు వెంపరాజచంద్రు నకును లక్ష్మాంబకును జనియించిన కళావతీసతిని వివాహమా డెను. ఈతని కీమె యొక్కతెయే కాక యీ కావ్యములోఁ దృతీ యాశ్వాసమున రఘునాథనాయకుని భోజనసమయ వర్ణన సంద ర్భమున వర్ణితయైన విశ్వనాథుని పేరవిభుపుత్రి (మాతృకలో నీమె పేరున్న భాగము పోయినది), వేంకటేంద్రుని తనయ వేంకటమ్మ, రఘునాథాభ్యుదయ యక్షగానమువలన లక్ష్మమ్మ యను మఱి ముగ్గురు భార్య లుండిరని విశదమగుచున్నది. లక్ష్మమ్మ యను నామె చెంజిరాజ పుత్రియుట. ఈ సంపుటములోని కృతి ద్వయమునకుఁ గర్తయైన విజయరాఘవనాయకుఁడు కళావతీ రఘునాథనాయకుల పుత్రరత్నము. విజయరాఘవనాయకుఁ డొక్కఁడే కాక రఘునాథ నాయకునికి నచ్యుత నాయకుఁడు, నచ్యుత రామభద్ర నాయకుఁడు నని మఱి యిరువురు తనయులు కూడ నుండిరి. చూడుఁ డీక్రింది చరణములు :

'అచ్యుతనామాంకితాగ్ర తనూజుఁ
డచ్యుత రామభద్రావనివిభుఁడు

మొదలైన తనయులు మువ్వు రవ్వేళఁ
బొదలి మూర్తిత్రయంబో వీర లనఁగ —పుట, 32.

ఈ మువ్వురు తనూభవులలో నచ్యుత నాయకుఁడు జ్యేష్ఠుఁడు. అచ్యుత రామభద్ర భూవరుఁడు ప్రాయికముగ రెండవ తనయుఁడు కాఁదగును; కడపటివాఁడు విజయరాఘవుఁడు.

విజయరాఘవ నాయకునికి రాజగోపాలాంబికయందు మన్నారుదేవుఁడని యొకకుమారుఁ డుండెను. మధురనాయకుల కడపటి తంజాపూరి దండయాత్రకాలమునాఁటి కీతఁడు కారాగారమున నుండె ననియుఁ, దన కింకఁ బరాజయము తప్పదని తెలిసికొని విజయరాఘవుఁడు తన యేకైకపుత్రుఁడగు మన్నారుదేవునిఁ గారాగారవిముక్తునిఁ గావించె ననియుఁ, బిదపఁ దండ్రి కొడుకు లిరువురును దెంపరితనముతో శత్రువులతోఁ బోరాడి వీరశయనమునొంది రనియుఁ దెలియుచున్నది. తంజాపూరి నాయకరాజ్యమీ సంగ్రామముతో నంతరించినది. ఈ సంగ్రామములో శత్రునిహతుఁడు కాక తప్పించుకొనిపోయినవాఁడు రాజవంశమునకుఁ జెందిన బాలుఁడు చెంగమలదాసు. ఈతనికిని మన్నారుదేవునకునుగల సంబంధ మెక్కడను అంత సుస్పష్టముగఁ దెలుపఁబడక పోయినను విజయరాఘవుని కాలముననే యితఁడు మన్నారుదేవునితోఁ బాటు సభ నలంకరించియుండినట్లు రంగాజమ్మ యుషాపరిణయమువలనఁ దెలియుచున్నది. ప్రాయికముగ నీతఁడు మన్నారుదేవతనూభవుఁడయి యుండవచ్చును. చెంగమలదాసుతోనే చిన చెవ్వప్పనాయకుని వంశ మంతరించినది.

## —: తంజాపురాంధ్రనాయక రాజవంశవృక్షము :—

చతుర్థవంశమున
కృష్ణనాయకుఁడు
|
తిమ్మనాయకుఁడు = గోపమాంబ[1]*
|
తిమ్మనాయకుఁడు = బయ్యాంబిక
|
- పెదచెవ్వనాయకుఁడు
- 1. పినచెవ్వనాయకుఁడు[2] = మూర్తిమాంబ (తంజాపురాధీశ్వరుఁడు) (క్రీ. శ. 1550(?) - 1580)
  - 2. అచ్యుతప్పనాయకుఁడు = మూర్తిమాంబ (క్రీ. శ. 1580 - 1600 (?))
    - అచ్యుతనాయకుఁడు[3]
    - 3. రఘునాథనాయకుఁడు = కళావతి[4] (క్రీ. శ. 1600 - 1631)
      - అచ్యుతనాయకుఁడు[5] (క్రీ. శ. 1631 - 1633
      - అచ్యుతరామభద్ర నాయకుఁడు
      - 4. విజయరాఘవనాయకుఁడు = రాజగోపాలాంబిక (క్రీ. శ. 1633 - 1673)
        - మన్నారుదేవనాయకుఁడు
          - చెంగమలదాసు
- పెదమల్లనాయకుఁడు
- పినమల్లనాయకుఁడు

ఈ యంకెలకు దీని తరువాతి పుట చూడుఁడు.

ఏతత్కావ్యరచనాకాలమును నిర్ణయించుటకుఁ బూర్వమునఁ బినచెవ్వప్పయుఁ దత్పుత్ర పౌత్రాదులయు రాజ్యపరిపాలనారంభాంతిమసంవత్సరనిర్ణయము గావింపవలసియుండును.

తంజాపూరి రాజ్య స్థాపనకాలము :

తంజాపుర నాయకరాజులలో రాజ్యభారమును వహించి పరిపాలనము నెఱపిన మొదటి భూవరుఁడు పినచెవ్వ భూపాలుఁ డనుట నిర్వివాదాంశము. పినచెవ్వ భూధవునికి తంజాపూరురాజ్య మేవిధమునఁ జేపడినదో "తంజాపూరి యాంధ్రరాజుల చరిత్ర" మీక్రిందిరీతిని నుడువుచున్నది :

"కొన్ని సంవత్సరములు గడచిన తరువాత శ్రీకృష్ణదేవ రాయల తమ్ములు అచ్యుతదేవరాయలవారు రాజ్యానకు వచ్చిరి. ఆయనభార్య తిరుమలమ్మ. ఆమె చెల్లెలు మూర్తిమ్మను వివాహ

---

(ముందు పుటచూడుఁడు)

1. ఈతరము రంగాజమ్మ యుషాపరిణయ, మన్నారుదాస విలాసముల వలనఁ దెలియవచ్చినది.

2. నాయక నామములకుఁ బూర్వముననున్న యంకెలు తంజాపుర రాజ్యమును బాలించిన రాజులను దెలియఁజేయును.

3. ఈతఁడు మూర్తిమాంబ తనయుఁడగునో కాదో తెలియదు.

4. ఇతనికి కళావతికాక యితరభార్యలుకూడఁ గలరు.

5. క్రీ. శ. 1631 - 1633 లు అచ్యుతనాయకుఁడును విజయరాఘవ నాయకుఁడును సింహాసనమునకుఁ బోరాడుచుండిన సోదరకలహకాలము. ఈ కాలమున అచ్యుతనాయకుఁడు నామమాత్రమునకు రాజుగ నుండె నేమో; డచ్చివారి 'డాగ్ బుక్'ను అనుసరించి చేసినయూహ యిది. అచ్యుతనాయకుఁడును, అచ్యుత రామభద్ర నాయకుఁడును కళావతీతనయు లగుదురో కారో తెలియదు.

6. ఇతఁడు మన్నారుదేవతనయుఁ డగునని యూహ.

మాడిన చెవ్వప్పనాయనివారికి అచ్యుత దేవరాయలవారు స్త్రీ ధనంగా చోళరాజ్యం (తంజావూరు రాజ్యము) దయచేసి, పట్టాభిషిక్తుణ్ని చేసి కావలసిన వస్తువాహనసామగ్రిన్నీ యిచ్చి అక్కడకు పంపించిరి. చోళదేశానికి ప్రత్యేకంగా నాథుడు లేనందువల్ల విశ్వనాథనాయనివారినే కాక స్వజనంగా అక్కడ మరివకరిని కూడా యేర్పరచవలెననే తలంపుతో అచ్యుతరాయలవారు ఈ విధంగా చేసిరి."

పైనుదాహరించిన పంక్తులవలన చోళరాజ్యమునకుఁ బిన చెవ్వప్పనాయనికిఁ బూర్వము విశ్వనాథనాయఁకుడు నియమితుఁడైనట్లును, మూర్తిమ్మను బినచెవ్వప్పనాయకుఁడు వివాహమాడిన సందర్భమున అతనికిఁ జోళరాజ్యమును స్త్రీ ధనముగా నొసంగి, విశ్వనాథనాయనివారినే కాక స్వజనమును మఱియొకరినిగూడ నేర్పఱుచవలెనను తలంపుతో నతని నా రాజ్యమునకు పట్టాభిషిక్తునిఁ గావించినట్లును విదితమగుచున్నది. పైని చెప్పిన విశ్వనాథనాయకుఁడు నాగమనాయని కుమారుఁడైన విశ్వనాథనాయకుఁడే. కృష్ణదేవరాయలు మొదట విశ్వనాథ నాయకునిఁ దంజావూరు మధురరాజ్యములను బరిపాలింప దక్షిణదేశ రాజప్రతినిధిగా నియమించె ననియుఁ, గృష్ణదేవరాయలకుఁ బిదప విజయనగర సింహాసనము నధిష్ఠించిన యతని సోదరుఁ డచ్యుతదేవరాయలు పినచెవ్వప్ప నాయకునికిని మూర్తిమాంబకును వివాహము జరిగినపిదప ఆ రెండు రాజ్యములను విడఁదీసి చోళరాజ్యమునకుఁ బినచెవ్వప్పను బట్టాభిషిక్తునిఁ గావించి మధురరాజ్యమును బ్రత్యేకము విశ్వనాథనాయకుని కిచ్చెనని యు మధురనాయకరాజ్య చరిత్రకారులు శ్రీ ఆర్. సత్యనాథ అయ్యరుగారు విశ్వసించుచున్నారు. తంజావూరి నాయకరాజ్య

చరిత్రమును రచియించిన శ్రీ. వి. వృద్ధగిరీశన్ గారుకూడ ఇంచు మించుగ నిట్టి యభిప్రాయమునే కలిగి, మూర్తిమాంబతోడి వివాహామువలనఁ గలిగిన చుట్టఱికము ననుసరించి అచ్యుత దేవ రాయల పరిపాలనకాలమునఁ జినచెవ్వప్ప కీతంజావూరురాజ్యము చేపడినట్లు వ్రాయుచున్నారు. నాయకరాజ్య చరిత్రమును రచించిన పలువురు చరిత్రకారు లిట్లే యభిప్రాయపడినారు.

ఈ రీతినే తంజావూరి రాజ్యస్థాపనకాలమునుగుఱించి చరిత్రకారులలో నభిప్రాయభేదములు కలవు. హీరాసు పాదిరి గారి యభిప్రాయప్రకార మిది క్రీ. శ. 1541 ; వెంకసామిరావు గారి యూహా ననుసరించి క్రీ. శ. 1530 ; శ్రీ కుప్పుస్వామి శాస్త్రి గారి నిర్ణయము ననుసరించి యిది క్రీ. శ. 1549. తంజావూరు గెజెటీరు కర్తల యుద్దేశమునఁగూడ క్రీ. శ. 1549- వ సంవత్సరమే తంజావూరి రాజ్యస్థాపనకాలము. రామరాజ విఠ్ఠలదేవ భూపాలుఁడు క్రీ. శ. 1544 వఱకు దక్షిణదేశముననే యుండుటచేతఁ దంజావూరి నాయకరాజ్యస్థాపన మాతఁడు దక్షిణదేశమున నుండి వెళ్ళిపోయిన పిదపనే 1544 కుఁ దరువాత జరిగియుండవలె నని తంజావూరుజిల్లా గెజెటీరుకారుల యభిప్రాయము. ఇది క్రీ. శ. 1535 లో జరిగియుండవలెనని తంజాపురాంధ్ర నాయక రాజ చరిత్రకారులు శ్రీ కురుగంటి సీతారామయ్యగారు వ్రాసి యున్నారు.

పూర్వోక్తవిషయములనుగుఱించి యించుక విచారింతము. చినచెవ్వప్ప నాయకుఁడు అచ్యుతదేవ మహారాయల భార్య చెల్లెలయిన మూర్తిమాంబను బరిణయమాడెనని తెలుపుగ్రంథము లేవియుఁ జినచెవ్వప్పనాయకుని కచ్యుతదేవ

మహారాయలు చోళరాజ్యమని ప్రసిద్ధి వహించిన తంజనగరరాజ్యమును స్త్రీధనముగ నొసంగినట్లు చెప్పను. అందువలన నీరాజ్యము చినచెవ్వప్పనాయకునికి స్త్రీధనరూపమున సంక్రమించెనన్నవిషయము మృషయేకాని విశ్వాసపాత్రమైనది కాదు. ఇఁకఁ బినచెవ్వప్పనాయని అచ్యుతదేవరాయలు తంజాపురరాజ్యమునకు నియమించెనన్న విషయమును, తంజాపురరాజ్యస్థాపన కాలమునుగూర్చి యాయాయి రచయితలు చేసిన నిర్ణయములును ఎంతవఱకు సరియైనవో విచారింతము.

పినచెవ్వప్ప నాయకునిఁ దంజాపుర రాజ్యమున కధిపతిగ నియమించినట్లు తెలుపు అచ్యుతదేవరాయల శాసనమేదియు లేదు. దీనం జేసి పినచెవ్వప్పనాయకుఁడు తంజాపురరాజ్యమున కేసంవత్సరమున నధిపతియయ్యెనో సరిగాఁ దెలియరాదు. కాని మొట్టమొదటిమాఱు పినచెవ్వప్పనాయకుఁడు మనకు అచ్యుతదేవ మహారాయల కాలమునాఁటి శాసనములవలననే తెలియవచ్చును. ఉత్తరార్కాడుజిల్లా ఆర్ని జాగీరులోని దేవికాపురమునందలి శార్వరి సంవత్సరమునాఁటి యొకశాసనము[1]న అచ్యుతదేవమహారాయలకుఁ బుణ్యముగాఁ బెట్టిన దీపదానమునకు నేతి నిచ్చుటకు గొల్లబోయలను నియమించినవారు మల్లప్పనాయక చెవ్వప్పనాయకులు. అచ్యుతదేవ మహారాయల కాలములో శార్వరి శాలివాహనశకము 1462 కు సరిపోవును. ఈ చెవ్వప్పనాయక మల్లప్పనాయకులు ప్రాయికముగాఁ బినచెవ్వ నాయకుఁడును, అతని సోదరుఁడు పెదమల్లనాయకుఁడు కాని పినమల్లనాయకుఁడు కాని

1. Ep. Coll., No. 376 of 1912.

కావచ్చును. చెవ్వప్పనాయకునిఁ జేర్కొను రెండవశాసనము[1] కూడ దేవికాపురములోనిదే ; ఇది అచ్యుతదేవ మహారాయుల కాలములో శుభకృతు సంవత్సరమునకు సరియైన శాలివాహన శకము 1464 నాఁటిది. ఇది చెవ్వప్పనాయకునికిఁ బుణ్యముగా అడపము మల్లప్పనాయకుని కార్యకర్త నయినప్పనాయకుఁడు చేసిన ధర్మమును దెలుపును. చెవ్వప్పనాయకునికిఁ బుణ్యముగా జేసిన దానమగుటవలన నీశాసనకాలము 1542 నాఁటికి చెవ్వప్ప అచ్యుతదేవ మహారాయుల రాజకీయోద్యోగి వర్గమున ఒక ప్రముఖుఁడని చెప్పవచ్చును గాని యతఁడు తంజాపురరాజ్యమున కప్పటి కధిపతియైన ట్లూహించుట కవకాశములేదు. పైగా నీశాసనము కానవచ్చిన దేవికాపురము తొండమండలములోనిది కాని తత్ప్రాంతపుది కాని కావచ్చును. పినచెవ్వప్పనాయకుఁడు తొండమండలములోని నెడుంగున్నమునివాసి యని యతని శాసనముల వలనఁ దెలియవచ్చుచున్నది[2]. ఈ నెడుంగున్నము గ్రామము ఇప్పటికి నదే పేరుతో చెంగల్పట్టుజిల్లా చెంగల్పట్టు తాలూకాలో నున్నది. ఈ కారణముననే యతని మొదటిశాసనములు చెంగల్పట్టుజిల్లాకుఁ బొరుగుననున్న ఉత్తరార్కాడు జిల్లాలోఁ గానవచ్చుచున్నవి. తంజావూరుజిల్లాలోఁ గానవచ్చు చెవ్వప్పనాయక ప్రప్రథమ శాసనము[3] సాధారణ సంవత్సరము నాఁటిది; ఇది తంజావూరి రైలుస్టేషనుకు సమీపముననున్న మసీదులో నున్నది. దీనిలో శాలివాహన శకములేదు. రాజయిన చెవ్వప్పనాయకుని యాజ్ఞ

---

1. Ibid, No. 383 of 1912.
2. Ibid. No. 497 of 1907.
3. Ibid, No. 425 of 1924.

చేత నంజికోట మన్నియారు లయిదుగురు సోముసుప్పిరుపల్లి ఫకీరులకుఁ జేసిన భూదానమును దెలుపుట కీ శాసనము వేయఁబడినది. ఆమసీదు కిప్పటికిని సోంసుపెరుప్పల్లి యని వ్యవహారము. సాధారణకు సరియైన శాలివాహన శకవర్షము 1472, అనఁగా క్రీ. శ. 1550 అగుచున్నది. తంజావూరుజిల్లాలోఁ గానవచ్చినట్టి చెవ్వప్పనాయకుని రెండవశాసనము[1]కూడ సాధారణ సంవత్సరమునాఁటిదే. ఇది మాయవరము తాలూకా మంత్రైగ్రామములోని సుందరేశ్వరాలయములో నున్నది. ఇది తిరుమిగ్గైచ్చూరు గ్రామములోని దేవాలయములోఁ బ్రతిసంవత్సరమును రథసప్తమి, అష్టమి తిథులలో సదాశివదేవమహారాయులకుఁ బుణ్యముగా నెడుంగున్నము చెవ్వప్పనాయకరయ్య యుత్సవములు జరిపించుటకుఁ జేసిన యేర్పాటులకు సంబంధించినది. క్రీ. శ. 1540, 1542 సంవత్సరములనాఁటి శాసనముల ననుసరించి చెవ్వప్పనాయకుఁ డప్పటివఱకు నుత్తరార్కాడుజిల్లాలోనే యుండెనని తెలియుచున్నది. క్రీ. శ. 1550 నాఁటికి చెవ్వప్పనాయకుని రెండుశాసనములును తంజావూరు జిల్లాలోనే కానవచ్చుటచేతను, అతఁడు రాజనియు చెవ్వప్పనాయకరయ్య యనియు వానిలోఁ జేర్కొనఁబడుటచేతను అప్పటి కతఁడు విజయనగరరాజప్రతినిధిగఁ దంజాపురమును బాలించుచుండెననుట స్పష్టము. క్రీ. శ. 1542, 1550 సంవత్సరముల మధ్య చెవ్వప్పనాయని శాసనము లేవియుఁ గానరాలేదు. అందువలన నారెండు సంవత్సరములకు నడుమ నతఁడు సరిగా నేసంవత్సరమునఁ దంజాపుర రాజ్యమున కధిపతి యయ్యెనో నిశ్చయముగాఁ దెలియదు. ఎట్లయినను తంజావూరాంధ్రనాయక రాజ్యస్థాపనము క్రీ. శ. 1542 తరువాతనే కాని

1. Ibid, No. 72 of 1925.

యంతకుఁ బూర్వము మాత్రము కాదని నిశ్చయింపవచ్చును. అచ్యుతదేవ మహారాయుల కట్టకడపటి పరిపాలన సంవత్సరము క్రీ. శ. 1542 అని పలువురు చరిత్రకారులు నిర్ణయించి యుండుటచేత తంజాపుర రాజ్యస్థాపనము ప్రాయికముగా అచ్యుతదేవ మహారాయుల యనంతరమున విజయనగరసింహాసనము నెక్కిన యతని సోదర పుత్రుండు సదాశివదేవ మహారాయుల కాలములోనే జరిగియుండునని తోఁచుచున్నది. ఈ కారణమునఁ జరిత్రకారు లిదివఱలోఁ దంజాపుర రాజ్యస్థాపన కాలమునకుఁ దెలిపిన క్రీ. శ. 1530, క్రీ. శ. 1535[1], క్రీ. శ. 1541 సంవత్సరములు సరియైనవని కాని, అచ్యుతదేవరాయలకాలముననే తంజాపురాంధ్రనాయక రాజ్యస్థాపనము జరిగినదని కాని చెప్పుటకు వీలు

---

1. తంజాపురాంధ్రనాయకరాజచరిత్రకర్తలైన శ్రీకురుగంటి సీతారామయ్యగారు తంజావూరు నాయకరాజ్యస్థాపనకాలమునకు నిచ్చిన సంవత్సర మిది. ఇందుకుపబలకముగ వారు మధ్యార్జున మనఁబడు తిరువడమరుదూరు దేవాలయములోని శాసనమును (Ep. Coll., No. 271 of 1907) పేర్కొనుచున్నారు. ఇందు "శాలివాహన శకము 1456 వెళ్లిన తరువాత...న్నాయకుని" చేత నొక గ్రామముదానమొసంగఁబడినట్లువ్రాయఁబడియున్నదట. వారిట్లు వ్రాయుచున్నారు. "ఈ స్థలము తంజావూరు మండలములోనిది. ఆస్వామికైంకర్యము చెవ్వప్ప చేసినట్లు స్పష్టము. అరవభాషలో నీయనపే రనేకవిధముల వ్రాయఁబడియున్నది. ఈ శాసనమునందలి యక్షరములు స్పష్టముగా లేవు. ఒక చరిత్రకారుఁడు "వసవన్నాయకు" డని చదివినాఁడు. నాకవి సెవ్వన్నాయకుడని కనఁబడుచున్నవి. అట్లయిన నీ శాసనము చెవ్వప్పను పేర్కొనుచున్నందున నా సంవత్సర (క్రీ. శ. 1535) మాయన రాజ్యప్రథమ సంవత్సరమని స్పష్టము" (పుట, 88). ఈ శాసనమునఁ దెలిపిన దానము బసవణ్ణాయకునికిఁ బుణ్యముగాఁ జేయఁబడినదనే గౌర్నమెంటు శాసనశాఖవారి నివేదకలోఁ గలదు. ఈ శాసనము తమిళభాషలో నున్నది. శాసనము చెడినట్లు శాసనశాఖవారు వ్రాయలేదు. అందువలన శాసనమునఁ దెలుపఁబడిన నాయకుఁడు బసవణ్ణాయకుఁడనియే గ్రహించుట యుక్తము.

లేదు. తంజాపుర రాజ్యస్థాపనము క్రీ. శ. 1542 తరువాతనే జరిగి యుండవలె ననుటకు ప్రబల హేతువు కలదు.

అచ్యుతదేవరాయల మరణానంతరమున అతని బావమఱఁదియు, ప్రధానియునైన సలకము తిరుమలయ్య అతని కుమారుఁడైన వేంకటాద్రిదేవ మహారాయలను విజయనగర సింహాసనమునఁ గూర్చుండఁబెట్టెను కాని యనతికాలముననే యాతఁడు మృతినొందెను. అటువెనుక నతఁడే విజయనగర సింహాసనము నధిష్ఠించి పరిపాలించుటకుఁ బ్రయత్నించెను కాని యారవీటి యళియ రామరాయలు మొదలైనవారు అచ్యుతదేవరాయల సోదరపుత్రుఁడైన సదాశివదేవ మహారాయల పక్షమవలంబించి యతనిపైఁ దిరుగఁబాటు చేసిరి. విజయనగర సామ్రాజ్యమునందలి సామంతమండలికు లందఱు కొందఱు సలకము తిరుమలయ్య పక్షమును, మఱికొందఱు సదాశివదేవ మహారాయల పక్షమును వహించిరి. ఇదియే యదనని విజయనగర సింహాసనమునకుఁ గప్పము కట్టుచుండిన సామంతులు కొందఱు దక్షిణదేశమున స్వతంత్రులై పరిపాలింపమొదడిరి. కొంచె మించుమించుగ క్రీ. శ. 1542 లో అచ్యుతదేవరాయలు మృతినొందిన యనతికాలముననే విజయనగరసామ్రాజ్యమున నీయంతఃకలహము రేఁగినది. చివరికి సదాశివదేవ మహారాయలపక్షమే విజయమునొంది యతఁడు విజయనగర సింహాసనము నధిష్ఠించెను. పరిస్థితులు చక్కఁబడి విజయనగర సింహాసనము సదాశివ దేవ మహారాయలకు క్రీ. శ. 1543 (శా. శ. 1465) నాఁటికిఁ గాని శాశ్వతముగఁ జేపడలేదనువిషయము అనంతపురముజిల్లా

హిందూపురము తాలూకా కొండాపురములోని శాసనము[1] వలనఁ దెలియవచ్చుచున్నది. ఈ శాసనమునఁ దెలుపఁబడిన దానము శా. శ. 1465 కు సరియైన శోభకృతు సంవత్సర వైశాఖ శుద్ధ పూర్ణిమనాఁడు దళవాయి చెన్నమనాయని కుమారుఁడు దళవాయి కృష్ణప్పనాయకుఁడు యెరమంచిబాగిలులోని చెన్నకేశవ దేవాలయమునకు సదాశివదేవమహారాయలు విజయనగరసింహాసనముమీఁదఁ జిరస్థాయిగ నుండవలెనని చేసిన తన ప్రార్థన నెఱవేరినందుకుఁ జేసినది. శాసనమునఁ దెలిపినదానికి సరియైన ఇంగ్లీషు తేది 19 వ ఏప్రిలు, 1543 వ సంవత్సరము.[2] దీని ననుసరించి యప్పటికి శత్రువిజయము లభించి సదాశివదేవ మహారాయలు విజయనగర సింహాసనముమీఁద స్థిరముగ నారూఢుఁడయ్యెనని స్పష్టమగుచున్నది. శత్రువులను జయించిన వెనుక దక్షిణదేశమున విజయనగర సింహాసనమునకుఁ గప్పము కట్టక తిరుగఁబాటుచేసి స్వతంత్రపరిపాలనము సాగించుచుండిన సామంతరాజన్యుల నందఱిని జయించి వారిని విజయనగర సింహాసన విధేయులను గావించి రావలసినదని యళియ రామరాయలు రామరాజ తిరుమలుని కుమారులైన విఠ్ఠల, చిన తిమ్మభూవరులను సైన్యము నొసంగి దక్షిణ దిగ్విజయమునకుఁ బంపెను. ఈ విఠ్ఠల, చినతిమ్మభూపతులను రామరాజ విఠ్ఠల, రామరాజ చిన తిమ్మనృపతు లనియు వ్యవహరింతురు. వీరు పెద తిరుమలరాజు కుమారులు; రామరాజుపౌత్రులు. అళియరామరాజా దేశమును ఈ సోదరులు విజయవంతముగ నిర్వహించిరనుటకు తిరుచినా

---

1. Ep. Coll., No. 800 of 1917.

2. The historical inscriptions of Southern India, by Robert Sewell, p. 249, f. n. 1.

పల్లి, తిరునెల్వేలి, తిరువాన్కూరు, మధుర, తంజావూరు జిల్లాలలోఁ గానవచ్చిన వీరి దానశాసనములే తార్కాణము. వీరు తమ బంధువర్గముతోఁ బోయి యెదిరిన శత్రువుల నందఱిం దునిమి తిరువడి మొదలైన ప్రాంతములను జయించి విజయనగర సామ్రాజ్యమును నిష్కంటకముఁ గావించి శా. శ. 1467లో రామసేతు, కన్యాకుమారికలయొద్దఁ దమ కీర్తి ప్రతిష్ఠాపనమునకుఁగాను విజయస్తంభములను పాదుకొల్పిరి.[1] శా. శ. 1468 వఱకుఁగల వీరి దానశాసనములు తిరునెల్వేలి, తిరుచినాపల్లి, తంజావూరు జిల్లాలలోఁ గానవచ్చుటచేతఁ బ్రాయికముగ నాప్రాంతములందలి సామంతులును మండలికులే విజయనగర సింహాసనమునకుఁ గప్పము కట్టుట మాని స్వతంత్రులై యుందురనునూహ కవకాశము కలదు. విట్ఠలాదుల దక్షిణాశావిజయ

---

1. Ep. Rep., 1915, para 50; Ep. Coll., 191 of 1914. ఈ శాసనమున రామరాజ విట్ఠలుని వంశవృక్షము క్రిందిరీతిని దెలుపఁబడినది.

- అరవీటి బుక్కభూపతి
  - రామరాజు
    - తిమ్మరాజు (తిరుమలరాజు)
      - నల్లతిమ్మరాజు
      - విట్ఠలరాజు
      - చినతిమ్మరాజు
      - పాపతిమ్మరాజు
    - పెదకొండరాజు
    - రంగరాజు

యాత్ర వీరి శాసనముల[1] ననుసరించి చూచినచో తంజావూరు, చెంగల్పట్టు, దక్షిణార్కాడు మొదలైన మండలముల విజయములతో ముగిసినట్లు కన్పట్టుచున్నది. మధురా విజయమును ఈ జైత్రయాత్రలోనిదే. క్రీ. శ. 1546_47, 1547 - 48 ల వఱకు రామరాజ విట్ఠలాదులు తంజావూరు, తిరుచినాపల్లి, తిరునెల్వేలి జిల్లాలలోనే యుండుటవలన నాకాలమునఁ దంజాపురాంధ్రనాయక రాజ్యస్థాపనమున కవకాశము కనిపింపదు. ఇంతలో అళియ రామరాయలు క్రీ. శ. 1551 లో బుర్హాన్ నిజాంషాతో సంధి కావించుకొని విజాపురపు నవాబులపైఁ గత్తికట్టి వారి వశముననుండిన రాచూరు ముదుగల్లు కోటలను సాధించుటకు దండెత్తివెళ్లెను. ఈ దండయాత్ర నిమిత్తము రామరాజవిట్ఠల, చినతిమ్మ భూవరులు విజయనగరమునకు రావింపఁబడిరి. ఈ దండయాత్రలోఁ గూడ

---

1. Ep. coll., 146 of 1914, Tp. Kulittalai taluk.
Ibid, No. 140 of 1895, Tj. Kumbhakonam taluk.
Ibid. No. 273 of 1901, Tj. Tanjavur taluk.
Ibid, No. 129 of 1905, Tj. Nunganeri taluk.
Ibid, No. 718 of 1916, Tn, Ambasamudram taluk.
Ibid, No. 191 of 1914, Tp. Kulittalai taluk.
Ibid, No. 573 of 1916, Tn. Ambasamudram taluk.
Ibid, Nos. 557, 558 and 559 of 1911, Madura Dt.
Ibid, No. 33 of 1905, S. A. Tindivanam taluk.
Ibid, No. 250 of 1910, Cg. Ponneri taluk.

తంజావూరిజిల్లా నుంగనేరి తాలూకాలోని రామరాజవిట్ఠలుని శాసనమున శాలివాహనశకము 1457 అనియు, దానికి సరియైన బార్హస్పత్యమానాబ్దము పరాభవ యనియుఁ దెలుపఁబడినది. ఇందలి శాలివాహన శకవర్ష సంఖ్య తప్పు. పరాభవకు సరియైన శాలివాహన శకాబ్దము 1468 కాని 4457 కాదు.

అళియరామరాయలు విజయమును బొందెననియు, పూర్వోక్త దుర్గము లాతనకి వశమయ్యె ననియు విజయనగర శాసనములవలననే తెలియవచ్చుచున్నది. మధురలోని శాసనముల వలన(ఇవి మూడు, వీనిలో నొకదానిలోమాత్రమే శా. శక వర్షము 1473 కు సరియైన విరోధికృతుసంవత్సర మున్నది). రామరాజ విట్ఠలుని విజయయాత్ర చంద్రగిరియొద్ద ప్రారంభమై దక్షిణమున అనంతశయనము (తిరువాన్కూరు)తోను, అనంత శయనమునుండి మఱల నుత్తరమున ముదుగల్లుతో నంతమైన దని తెలియుచున్నది.[1] ఈ కారణమున రామరాజ విట్ఠలుఁ డుత్తరమునకు వచ్చువఱకు, ననఁగా క్రీ. శ. 1550 వఱకు మధుర నాయకరాజ్యముకాని, తంజాపురనాయకరాజ్యము కాని యేర్పడుట కెట్టి యవకాశమును లేదు. ఈ కారణముననే విఖ్యాత చరిత్రపరిశోధకులైన రాబర్ట్ సివెల్ గారు తంజాపురాంధ్ర నాయకరాజ్యస్థాపనము క్రీ. శ. 1549 లో నయినట్లు నిర్ణయించిరి.[2] ఎట్లయినను క్రీ. శ. 1550 (శా. శ. 1472 సాధారణ) లోఁకాని అంతకుఁ బూర్వముకాని చెవ్వప్పనాయకుఁడు తంజాపుర రాజ్యమున కధిపతియై యుండును. తంజాపురాంధ్రనాయక రాజ్యస్థాపన మీరీతిని అచ్యుతదేవ మహారాయల కాలములోఁ గాక సదాశివదేవ మహారాయలకాలముననే జరిగినదని నిర్ణయింపవచ్చును.

---

1. Ep. Rep., 1912, para 57, p. 82.

2. The historical inscriptions of Southern India, p. 252.

**తంజావూర ఆంధ్రనాయకరాజకాలనిర్ణయము :**

ఇఁకఁ జెవ్వప్పనాయుని రాజ్యకాలము కడపటి సంవత్సరము విక్రమ యని తంజావూరుజిల్లా కుంభకోణము తాలూకా కుంభకోణము గ్రామములోని శాసనమువలనఁ దెలియుచున్నది. ఈశాసనమున శాలివాహన శక వర్షము తెలుపఁబడలేదు. విక్రమకు[1] సరియగు శాలివాహన శకాబ్దము 1502 (క్రీ. శ. 1580).

---

1. Ep. coll., 292 of 1927. ఉత్తరార్కాడు జిల్లా వందవాసి తాలూకా కొడుంగలూరులో విక్రమ సంవత్సరమునాఁటి కృష్ణదేవరాయ మహారాయల శాసన మొకటి కలదు. రాయల కార్యకర్తయైన తిరుమలనాయకునికిఁ బుణ్యముగా దళవాయి చెవ్వప్పనాయకుఁడు చేసిన దానము నది తెలుపును. ఈ శాసనము కృష్ణదేవరాయల కాలమునాఁటిది గనుక ఈ విక్రమకు సరియైన శాలివాహనశకాబ్దము 1442. ఈ శాసనమునఁ బేర్కొనఁబడిన చెవ్వప్ప ప్రాయికముగా విజయనగరరాజ్య ప్రతినిధియైన తంజావూరి నాయకరాజా చినచెవ్వప్ప కావచ్చునని గౌర్నమెంటు శాసన శాఖవారు వ్రాసినారు (Ep. Rep., 1923-24, para. 44, page. 112). కాని వారి యూయూహ సరియైనదిగఁ గన్పట్టదు. చెవ్వప్పయను పే రున్నంత మాత్రమున నతఁడు తంజావూరి ప్రథమనాయకభూపతియగునని చెప్పలేము. చినచెవ్వప్పనాయకుని కడపటి సంవత్సరము విక్రమ యైనప్పుడు అతఁడంత కఱువది సంవత్సరములకుఁ బూర్వము వచ్చిన విక్రమనాఁటికే దళవాయిగ నుండెనన్న నప్పటికే యతనికి ఏ ముప్పది, ముప్పదియైదు సంవత్సరములైన నుండవలెను. దీనం జేసి మరణించునాఁటి కతనికి రమారమి వంద సంవత్సరము లుండవలెను. అంతకాల మతఁడు బ్రదికిన బ్రదుకవచ్చును కానియట్టి యూహ తగినంత ప్రమాణమున్నఁగాని సరియైన దనలేము. అదియునుగాక కృష్ణదేవరాయ మహారాయలకాలమునాఁటికే దళవాయిగ నుండినచో అచ్యుతదేవమహారాయల కాలమునాఁటి శాసనములలో నతనికి దళవాయిపద మెందువలనఁ జేర్పఁబడలేదో దురూహ్యము. దీని ననుసరించి కృష్ణదేవరాయ మహారాయల కాలమునాఁటి పూర్వోక్త శాసనమున వచ్చు దళవాయి చెవ్వప్ప తంజావురాంధ్రనాయక రాజయిన చినచెవ్వప్ప కాఁడనియే తోఁచుచున్నది.

పినచెవ్వప్ప నాయకుఁడు క్రీ. శ. 1580లోఁ జనిపోవుటకుఁ జాలకాలమునకుఁ బూర్వమే తనకుమారుఁ డచ్యుతప్పనాయకునికి యౌవరాజ్యాభిషేకము కావించెను. నాఁటినుంచి తంజావూరిరాజ్యము నుభయులును గలిసి పరిపాలించిరి. యువరాజయిననాఁటినుంచి అచ్యుతప్పనాయకుఁడే రాజ్యభారమును వహించి తండ్రి చెవ్వప్పనాయకునికి విశ్రాంతి యొసంగుచు వచ్చెను. చెవ్వప్పనాయకుఁడు నామమాత్రమేకాని యువరాజయిననాఁటినుండి యచ్యుతప్పనాయకుఁడే రాజు. ఈతని శాసములు క్రీ. శ. 1563 (శా. శ. 1485)నుంచి[1] కానవచ్చుటచేత ఇంచుమించుగ నాప్రాంతముననే యతఁడు యువరాజయ్యెనని యూహింపవచ్చును. తండ్రి మరణానంతర మీతఁడు తంజాపుర సింహాసనము నధిష్ఠించెను. అచ్యుతప్పనాయకుని కడపటి శాసనము శాలివాహన శకాబ్దము 1518, దుర్ముఖి, అనఁగా క్రీ. శ. 1596 వ సంవత్సరమునాటిది[2]. ఇతఁడు క్రీ. శ. 1600ల ప్రాంతమున మృతుఁడయ్యెనని జెసూట్ పాదిరీలు వ్రాసియున్నారు; కాని శ్రీకురుగంటి సీతారామయ్యగారును, శ్రీ. వి. వృద్ధగిరీశన్ గారును 1614 వ ప్రాంతమున స్వర్గస్థుఁడయినట్లూహించుచున్నారు. ఇతఁ డెప్పుడు కాలధర్మము నొందినను

---

1. అచ్యుతప్పనాయకుని మొట్టమొదటి శాసనము తంజావూరు జిల్లా నాగపట్నము తాలూకా తిరువారూరులోనిది. ఇం దీయఁబడిన శాలివాహన శకాబ్దము 1482; బార్హస్పత్యమానాబ్దము రుధిరోద్గారి. రుధిరోద్గారికి సరియైన శకవర్షము 1485 కాని 1482 కాదు. శాసనముల అంకెలు తప్పుగఁ బడుట తఱచగుట చేత బార్హస్పత్యమానాబ్దమే సరియైనదని భావించి దానికి సరియగు శకాబ్దము 1485 నే గ్రహించితిని.

2. Ep. coll., 710 of 1904.

తాను మృతినొందుటకుఁ బూర్వమే తనతనయుఁడు రఘునాథనాయకునికి యౌవరాజ్యపట్టము కట్టి రాజ్యభారము నతనిమీఁద మోపి తాను దైవచింతనమునఁ గాలము గడపెను. ఇందుకుఁ దార్కాణముగ రఘునాథనాయకుని మొట్టమొదటి శాసనము[1] అచ్యుతప్పనాయకుని రాజ్యకాలముననే క్రీ. శ. 1584లో ఉత్తరార్కాడుజిల్లా వందవాసి తాలూకాలోఁ గానవచ్చినది. విజయనగరాధీశ్వరుఁడయిన వేంకటపతిదేవ మహారాయలకు సాయముగఁ బోయి అతని రాజధాని పెనుగొండను ముట్టడించిన మహమ్మదీయులను దఱిమివైచి తంజావూరికి మరలి వచ్చినపిదప రఘునాథనాయునికి పట్టాభిషేకము జరిగినట్లు మధురవాణి చెప్పుచున్నది. మహమ్మదీయులు వేంకటపతిదేవ మహారాయల కాలములో పెనుగొండను ముట్టడించుట క్రీ. శ. 1594-95 ప్రాంతమున జరిగినదని సయ్యదు మొహియుద్దీన్ కాదిరి జోర్ అను చరిత్రకారుఁడు తన సుల్తాను మహమ్మదు కూలి కుతుబుషా యనుగ్రంథమునఁ దెలిపియున్నాఁడు (పుట, 254). దీని ననుసరించి రఘునాథనాయకుఁడు

---

1. Ibid, 112 of 1924. గౌర్న్మెంటు శాసనశాఖవారు ఈ శాసనము రఘునాథనాయకుని కుమారుఁడు విజయరాఘవనాయకుని దనిరి. ఈ శాసనమున బార్హస్పత్యమానాబ్దము తారణయే కాని శాలివాహన శకాబ్దము లేదు. నాయకభూపతి పేరు విజయరఘునాథనాయకుఁడని కలదు. విజయరాఘవనాయకునికి విజయరఘునాథుఁడని పే రున్నట్లు తెలియరాదు. ఇతఁడు తొండమాన్ వంశజుఁడగునేమో, ఇది యింకను బరిశీలింపవలసిన విషయము. ఇటువంటి సందర్భములో నీ శాసనము విజయరాఘవునిదని శాసనశాఖవా రెందు కనిరో తెలియుటలేదు (Ep. Rep., 1924, para 64). తారణ సంవత్సరమునకు సరియైన శాలివాహన శకాబ్దము 1506 కును, 1566 కును సరిపోవును. 1566 తారణ అనఁగా క్రీ. శ. 1644 నాఁటికి రఘునాథనాయకుఁడు లేఁడు. అందువలన నిప్పటి కీశాసనము రఘునాథనాయకునిదిగనే గ్రహించితిని. నాయూహ సరియైనదగుచో ఇదే

తంజావూరి సింహాసన మెక్కుట క్రీ. శ. 1600ల ప్రాంతమున జరిగెనని నిశ్చయింపవచ్చును. ఇఁక రఘునాథుని నిధనకాలమును గుఱించి విచారింపవలసియున్నది. డచ్ (ఉలాందా) కంపెనీవారి 'డాగ్ బుక్ 'అను దైనిక వృత్తాంతసంగ్రహము అను పుస్తకమున క్రీ. శ. 1631, జనవరి 24 వ తేదిని తంజావూరి నాయకరాజు మృతినొందినట్లు కలదు.[1] ఈనాయకరాజు రఘునాథనాయకుఁడను

యాతని మొట్టమొదటి శాసనము.

1. P. 493. 1631 A. D., Jan. 24. Death of Naik of Tanjore after a reign of three years. He had put out the eyes of his elder brother from fear of his claiming the throne. A younger brother of 15 or 16 now succeeded (to the throne).

' డాగ్ బుక్ ' లోనిదాని కిది ఇంగ్లీషు తర్జుమా. పై వాక్యములు చాల సందిగ్ధములుగను, అస్పష్టముగను ఉన్నవి. అయినను వాటి నన్వయించుకొనుట అంత కష్టము కాదు. మూఁడు సంవత్సరము లన్నది ముప్పది సంవత్సరము లనుటకుఁ బొరపాటేమో. అట్లేయయిన రఘునాథనాయకుఁడు ముప్పదేండ్ల పరిపాలనమునవంతరమునఁ గాలధర్మము నొందెనని చెప్పవచ్చును. అట్లయినను నా వాక్యముల నీరీతి నన్వయించుకొనవలసియుండు నేమో ; ఎట్లన, 1631 లోఁ జనిపోయినవాఁడు రఘునాథనాయకుఁడే. అగ్రసోదరుని కనులు పీకించినట్లు చెప్పఁబడినవాఁడు సింహాసనమునకు వచ్చిన 15, 16 సంవత్సరముల వయసుగల యాతని యనుజుఁడు. ముందు తెలుపఁబోవు రీతిని ఈతఁడు విజయరాఘవనాయకుఁడే. ఇతఁడు 1633 లో సింహాసన మెక్కినట్టు ముందు మనము తెలిసికొనఁగలము. అందువలన 1631, 1632, 1633 సంవత్సరములలో రఘునాథుని యగ్రసుతుఁడైన అచ్యుతనాయకుఁడును, యతని సోదరుఁడు విజయరాఘవుఁడును సింహాసనమునకై కలహించుచుండవచ్చును. రఘునాథ మరణానంతరము సింహాసనార్థము జరిగిన కుట్రఫలితముగఁ జివరికి 1633 లో, విజయరాఘవనాయకుఁడు గెలిచి యుండును. కాని 1631-33 సంవత్సరముల నడుమ నచ్యుతనాయకుఁ డొకవేళ రాజ్యము చేయుచుండినను అది సింహాసన మెవరికిని స్థిరముగఁ జేపడని సోదర కలహ కాలము. ' డాగ్ బుక్ 'ను విశ్వసించిన యెడల 1631 నుంచి విజయరాఘవ పట్టాభిషేక కాలము 1633 వఱకు నేర్పడు నెడమును క్రమ్మఱవేయుటకు పైని చెప్పిన మార్గముకాక మఱియొకటి లేదు.

టకు సందియము లేదు. ఇందుకుఁ దార్కాణముగ రఘునాథనాయకుని కట్టకడపటిశాసనము[1] శా. శ. 1553 ప్రజోత్పత్తి సంవత్సరమునాఁటిది కుంభకోణములోని సారంగమఠమునఁ గానవచ్చినది. రఘునాథుని కుమారులు ముప్వురు. వారిలో అగ్రతనూజుఁడు[2] అచ్యుతనాయకుఁడు; మిగిలినవారు అచ్యుతరామభద్ర,

---

1. Ep. coll., 290 of 1927. ఇందు బార్హస్పత్యమానాబ్దము ప్రజోత్పత్తికి సరియైనదనియిచ్చిన శాలివాహనశకవర్షము 1551. ప్రజోత్పత్తికి శకాబ్దము 1553 సరిపోవునుగాని 1551 సరిపోదు. అందువలన నీ శకాబ్దమే పైనీయఁబడెను. తంజావూరుజిల్లా కుంభకోణము తాలూకా పట్టీశ్వరములోని (నెం. 257 రు గల 1927-వ సంవత్సరపు) భావ సంవత్సరమునాఁటి శాసనము రఘునాథ నాయకుని కడపటి శాసనమని గౌర్నమెంటు శాసనశాఖవారును (Ep. Rep. 1927, para 95), వారి ననుసరించి వృద్ధగిరీశన్ గారును (The Nayaks of Tanjore, p. 125) వ్రాసినారు కాని యీవ్రాత దోషభూయిష్ఠమయినది. ఈ శాసనమున శా. శక మీయలేదు. భావకు సరియైన శా. శకాబ్దము 1556. అప్పటికి రఘునాథుఁడు లేఁడు. పట్టునూలుకారులకు సెట్లకు వివాహకార్యములలో నెవరు ముందు తాంబూలమును దీసికొనవలయునను విషయమున వచ్చిన వివాద పరిష్కారమును దెలుపుటకు పుట్టిన శాసనమిది. ఇందు దీక్షితస్వామియు, నాయకరయ్యయుఁ బేర్కొనఁబడిరి. ఈ పరిష్కారమునకు బద్ధులమని యుభయపక్షములవారును నాయకరయ్య (నాయకరాజు) పాదములు ముట్టి చేసిన శపథముతో నీ శాసన మంతమగుచున్నది. ఇందుఁ బేర్కొనఁబడిన దీక్షితస్వామి గోవింద దీక్షితులుకాని యాతని కొడుకు యజ్ఞనారాయణ దీక్షితులుకాని కావచ్చును. రఘునాథుని కాలముననేకాని విజయరాఘవుని కాలమునఁ దీక్షితస్వామి ప్రధానిగ నుండని కారణమున శాసనమునఁ బేర్కొనఁబడిన నాయకరయ్య రఘునాథుఁడని శాసనశాఖవారు నిర్ణయించిరి. ఈ వివాదము తీర్చుటకు గోవిందదీక్షితులు ప్రధానిగ నుండ నక్కఱలేదు. గోవిందదీక్షితులు పేర్కొనఁబడినంతమాత్రమున నాయకరయ్య రఘునాథుఁడును కానక్కఱలేదు. ఈ శాసనకాలమునాఁటికి తంజావూరి సింహాసనముననున్న నాయకరయ్య విజయరాఘవుఁడే.

2. విజయరాఘవుని యగ్రసోదరుఁడు తిరుక్కాట్టుపల్లి (తంజావూరి దగ్గఱిది), పందనల్లూరు (కుత్తాలమునొద్దది) గ్రామములతో సంతృప్తి పొందినట్లు The Maratha principality of Tanjore అన్న గ్రంథమును రచియించిన హిక్కీ యనునాయన వ్రాసినారు. కాని వారు దీనికి ప్రమాణము చూపలేదు.

విజయరాఘవ నాయకులు, వీ రిరువురిలో నెవ రెవరికన్నఁ బెద్ద వారో తెలియదు. తండ్రిమరణానంతరమున న్యాయ్యముగా రాజ్యమునకు రావలసినవాఁడు రఘునాథనాయకుని యగ్రతనయుఁడు అచ్యుతనాయకుఁడు. ఇతఁడు సింహాసన మాక్రమించుకొనునను భయమున ఇతని యనుజుఁ డితని కనులు పీకించినట్లు పూర్వోక్తమయిన 'డాగ్ బుక్' లోఁ గలదు. ఈఘోరకార్యము చేసిన యనంతర మతఁడు తంజావూరి సింహాసన మధిష్ఠించెనట. ఇతఁడు రాజ్యమునకు వచ్చునాఁటికి 15, 16 సంవత్సరముల ప్రాయమువాఁడట. చివరి నాయకరాజు రఘునాథనాయకుని తనయుఁడైన విజయరాఘవ నాయకుఁడని నిశ్చయముగఁ దెలియుటచేత నితఁడే యన్నగారయిన యచ్యుతనాయకుని కనులు పీకించి సింహాసన మెక్కెనని చెప్పవచ్చును. రామభద్రనాయకుని వృత్తాంత మేమియుఁ దెలియదు.[1]

---

1. విజయరాఘవనాయకుఁ డచ్యుత, రామభద్రనాయకు లుభయుల కండ్లు పీకించి, వారిని వల్లంకోటలో బందీలుగ నుంచెనని, 1659 వ సంవత్సర ప్రాంతమున నచటికి వచ్చిన దండయాత్ర సందర్భమున వారు కారాగారమునుండి విముక్తులైరని జెసూటువృత్తాంతములవలనఁ దెలియుచున్నది. చూడుఁ డీక్రింది పంక్తులు:

"When the hour of peril was wrung, he (Vijayaraghava) had no more faith in his courage than in the fidelity of his subjects; he sacrificed his dearest and fled to the forests......The latter (thieves), informed of the condition of the fortress, hurried to it in crowds, placed one of them as guard at the gateway and possessed themselves of these fabulous treasures which till then were not counted, but in measuring them by the bushel... In the confusion of this pillage, the prisons were thrown open and a multitude of state prisoners

రఘునాథనాయకాభ్యుదయరచనాకాలము :

విజయరాఘవనాయకుఁడు క్రీ. శ. 1633 లో తంజావూరి సింహాసన మెక్కెనని చెప్పుటకుఁ దగినంత యాధారము కలదు. మన 'రఘునాథనాయకాభ్యుదయము' లోని యీక్రింది

పట్టాభిషేకవైభవముఁ గైకొన్న
యట్టి సంవత్సరమం దొకనాఁట
నవలీలగాఁ బదియాఱు దానములు
సవరించి ద్విజుల కొసంగి.........

అను ద్విపద పంక్తులను (పుట, 12), చెంగల్వ కాళకవి కృతమైన విజయవిలాస నామాంతరముసం బరగు విజయ రాఘవవంశావళిలోని యీక్రింది

శాలివాహనశకసంవత్సరములు వే
యేనూఱు నేఁబదియేను వరుసఁ
జనఁగ శ్రీముఖనామసంవత్సరంబున
శ్రావణ శుద్ధపక్షమున ద్వాద
శిని సౌమ్యవాసరంబున దక్షిణద్వార
కను గృష్ణతీర్థమందు నియమమున
స్నానంబుఁ గావించి సంకల్ప పూర్వంబు
గాను షోడశ మహాదానములను

---

were set free, the sole crime of most of whom being their fortune or social position. Among the latter were two brothers of the Nayak, whom he had shut up in these prisons, after pulling out their eyes to remove all desire on their side of succeeding him (the Nayak)—"History of the Nayaks of Madura, Appendix A. pp. 270-272 ff.

ఘనతమీఱఁ గళావతీ గర్భశుక్తి
మౌక్తికఫలంబు రఘునాథమహిపసుతుఁడు
విజయరాఘవమేదినీవిభుఁ డొసంగె
వేదవేదాంగవిదులైన విప్రులకును'

అను పద్యమును బరస్పరము నన్వయించుకొని చూచుచో విజయ రాఘవనాయకుఁడు షోడశమహాదానములను జేసినది రాజ్యమునకు వచ్చిన శా. శ. 1555 కు సరియైన శ్రీముఖ సంవత్సరమున నని తెలియుటచేత నాతని పట్టాభిషేక మాయేటనే, అనఁగా క్రీ. శ. 1633 లో జరిగినదనుట స్పష్టము. క్రీ. శ. 1673(శా. శ. 1595) విజయరాఘవనాయకుని కడపటి రాజ్య వత్సర మనియే కాక తంజావూరిరాజ్య మంతరించిన వత్సర మనుటలోఁగూడ చరిత్రకారు లందఱు నేకాభిప్రాయులై యున్నారు. ఈ కారణమున రఘునాథనాయకాభ్యుదయము క్రీ. శ. 1633 – 1673 సంవత్సరములకు నడుమ, అనఁగా నిప్పటికి రమారమి మూఁడువందల సంవత్సరముల క్రిందటఁ బుట్టిన కావ్యము. దీని రచనాకాలము నింకను సూక్ష్మముగ నిర్ణయించుటకుఁ గొంత యవకాశమున్నది. రఘునాథనాయకాభ్యుదయములోని యీ క్రింది

"వీరుఁడౌ నవరము వేంకటపతిని
బాఱఁదోలించి నీ పనుపులచేతఁ
బట్టైన సీమలోఁ బందనల్లూరు
కట్టించితివి ఘటికామాత్రమున నె
శ్రీరంగరాయలఁ జేపట్టి నిల్పి
యారాయ కార్యంబు లౌఁగాదటంచు
దుండగించిన పాండ్య తుండీరపతుల
ఖండించి వాకిలిఁ గావఁ జేసితివి

అనుపంక్తులలో విజయరాఘవుని సాహస కార్యములు తెలుపఁబడినవి. 'రాయకార్యంబు లొంగాదటంచు' పాండ్య (మధుర), తుండీర (చెంజి) పతులు దుండగించిన శ్రీరంగరాయలు విజయరాఘవ నాయకునికి సమకాలికుఁడైన విజయనగరాధీశ్వరుఁడు; ఇతఁడు మూఁడవ వేంకటపతిదేవమహారాయల మరణానంతరము క్రీ. శ. 1642 (శా శ 1564) లో రాజ్యమునకు వచ్చెను. సింహాసన మెక్కిన కొలఁది కాలములోనే శ్రీరంగరాయలు విజయనగర సింహాసనమునకుఁ దఱచుగాఁ గప్పము కట్టుట మాని విజయనగరాధికారమును ధిక్కరించి తిరుగఁబాటు చేసి స్వతంత్రులగుటకుఁ బ్రయత్నించుచు వచ్చిన దక్షిణదేశ ప్రధాన విజయనగర నాయకసామంతుల నదుపులో నుంచి వారి వలనఁ దనకుఁ జెల్లవలసిన రాజగౌరవ మర్యాదాదులను దక్కఁగొనుటకుఁ గొంత సైన్యమును దీసికొని దక్షిణదేశమున కరిగెను. ముఖ్యులైన తంజావూరు, మధుర, చెంజి నాయకరాజ సామంతులలోఁ దఱచుగా విజయనగర చక్రవర్తుల నెదిరించుచు స్వతంత్రులగుటకుఁ బ్రయత్నించుచువచ్చినవారు మధుర నాయక రాజ్యాధిపతులు; విజయనగరమునకుఁ దఱచుగా మధురయవిధేయముగా నుండఁ దంజావూరు విధేయముగా నుండి పెక్కువిధముల సాయపడుచువచ్చెను. శ్రీరంగరాయల కాలమున మధుర రాజ్యాధిపతి తిరుమలనాయకుఁడు ; చెంజిరాజ్యాధిపతి కృష్ణప్ప నాయకుఁడు. శ్రీరంగరాయలు దక్షిణదిశకెత్తివచ్చుచున్న వార్త విని తిరుమలనాయకుఁడు మిగిలిన యిరువురు నాయకులతోను మైత్రి నెఱపి, యందఱునుగలసి కర్ణాటాధీశ్వరు నెదిరించి యుద్ధము చేయుటకుఁ గట్టడిచేసెను. ఇఁక శ్రీరంగరాయలు సమీపమునకు వచ్చుచుండినతరి తంజావూరి నాయకరాజయిన విజయరాఘవ

నాయకుఁడు మిత్రమండలినుండి విడవడి శ్రీ రంగరాయల పక్షమునఁ జేరి మిగిలిన యిరువురు నాయకరాజులను ఓడించెను.[1] ఓడించి కర్ణాటాధీశుఁడైన శ్రీ రంగరాయలకు సాయపడెను. పూర్వోక్తములైన ద్విపద పంక్తులు ఈ సందర్భమున విజయరాఘవనాయకుఁ డొనరించిన శౌర్యకృత్యములను దెలుపునవే. ఈ కారణముననే కావచ్చును, విజయరాఘవ నాయకునికి 'జీర్ణ కర్ణాటక సామ్రాజ్యసింహాసన స్థాపనాచార్య' బిరుదము కలదు. ఒకవేళ నిది రఘునాథ నాయకునివలననుండి సంక్రమించిన బిరుదమైనఁ గావచ్చును. పూర్వోక్తసంఘటన క్రీ. శ. 1643-44 ప్రాంతమున జరిగినది. అందువలన నీ రఘునాథ నాయకాభ్యుదయ కావ్యము ఆ ప్రాంతముననే, యాసంవత్సరముననో యంతకుఁ గొద్ది సంవత్సరములకుఁ దరువాతనో పుట్టియుండును.

విజయరాఘవుని యితరకృతులు : ఆశ్రితులైన యితర కవులు :

విజయరాఘవ నాయకుఁ డీద్విపద కావ్యమును, రఘునాథాభ్యుదయ నాటకమునే కాక ఇతరకృతులు మఱికొన్ని రచియించినట్టు

పదములు మంజరీప్రముఖకావ్యములు
మొదల మాంకంకితంబులు చేసితీవు

అనుకృత్యాది ద్విపదచరణములవలనను
కమనీయరుక్మిణీ కల్యాణముఖ్య
సమధికనాటక సంవిధాయకుఁడు
మహనీయ పదపద్యమంజరీముఖ్య
బహుళప్రబంధ నిబంధనశాలి

1. History of the Nayaks of Madura, p. 137.
C

యను నాశ్వాసాంత్య ద్విపదపంక్తులవలనను దెలియుచున్నది. ఇతఁడు రచియించిన కృతులు సవిస్తరముగ నేతత్కవి విరచితమైన ప్రహ్లాదచరిత్రమను యక్షగాన రూపకమునఁ గల యీక్రింది సీసమాలికలోఁ బేర్కొనఁబడినవి.

" శ్రీలాంద రాజగోపాలవిలాసనా
 టకము సందర్భించు సుకవివంద్య
మధురోక్తులను జెంగమలవల్లి పరిణయం
 బానతిచ్చిన ప్రతిభానిధాన
కోవిదుల్ గొనియాడ గోవర్ధనోద్ధర
 ణము రచించిన కల్పనాధురీణ
రతిమన్మథవిలాసకృతిరాజ మొనరించి
 పరగు ప్రాబంధిక పట్టభద్ర
భువిని రాసక్రీడ నవనీతచోరంబు
 హావణించి వెలయుమహానుభావ
చాతురిచేఁ బారిజాతాపహరణంబు
 రచనచేసిన మృదువచనధుర్య
ఘనమైన రుక్మిణీకల్యాణ మనుకృతి
 నిర్వహించిన బుధసార్వభౌమ
వరుస రాధామాధవవివాదము ధనాభి
 రామం బొనర్చుసర్వజ్ఞతిలక
పాండిత్యమున సత్యభామావివాహ వ
 ర్ణన యొనర్చిన కవిరాజరాజ
ప్రాజ్ఞులౌ నన నుషాపరిణయనాటకం
 బమరఁజేసిన శారదావతార

దక్షిణద్వారకా స్థలవర్ణనాభాగ
ముద్ధరించిన సుప్రసిద్ధచరిత
మహిమచేఁ గాళియమర్దనం బొనరించు
సరిలేని రాజుల చక్రవర్తి
ధర రఘునాథాభ్యుదయము నాటకముగా
ద్విపదగా రచియించు ధీరవర్య
యల మోహినీవిలాసాఖ్యద్విపదకృతి
నాటకం బొనరించు నలసమాన
యతిపవిత్రంబు ప్రహ్లాదచరిత్రంబు
సవరించు ఘనమనీషాధురీణ
హరువునఁ బూతనాహరణంబనెడునాట
కం బొనరించు శృంగారలోల
తగు మంజరీద్విపద ప్రబంధము నాట
కంబుగా హవణించు గానచతుర
విప్రనారాయణ విద్వత్కథాసంవి
ధానం బొనర్చిన ధీనిధాన
బుధులు మెచ్చ సముద్రమథననాటకరాజ
మొనరించు భువనమోహనచరిత్ర
లలితమా కృష్ణవిలాసనాటకమణి
సల్పిన యష్టభాషాధురీణ
ఘనతరంబగు పాదుకాసహస్రం బెల్ల
ద్విపదఁజేయు కళావతీ తనూజ
రసికులు ప్రణుతింపఁ బ్రణయకలహమను
కృతియొనర్చిన చమత్కృతిధురీణ

యతులితప్రౌఢిచే నల కంసవిజయంబు
ఘటియించు భువనవిఖ్యాతశీల
ఘనమైన జానకీ కల్యాణనాటకం
బమరించు వావదూకాగ్రగణ్య
నవపుణ్యకవ్రతనాటకనై ఖరి
సేకరించిన వాగ్విశేషశేష
కేళిమై గోపికాగీతలు భ్రమరగీ
తలు తెనింగించునద్భుతనభోజ
సరిలేని ఫాల్గుణోత్సవ మొల్ల రగడ చౌ
పదము లొనర్చిన భవ్యచరిత
ధర రాజగోపాలదండకసందర్భ
వైదర్భిఁ గన్న విద్వత్కవీంద్ర
సారమౌ వీరశృంగారసాంగత్యంబు
మెఱయించు రసికులమేలుబంతి
సంపంగిమన్నారు సాంగత్యము నమర్చి
జగతి నెచ్చిన నెఱజాణరాయ
గోపాలునకు వేడుకోలు విన్నపములు
దరువు లొనర్చె నౌదార్యధుర్య
యేలలు విడిపదాల్ హెచ్చుసంకీర్తన
లధ్యాత్మ లొనరించునతులచర్య...

మహితగాంభీర్య చోళసామ్రాజ్యధుర్య
కోటిమన్మథరూప సద్గుణకలాప
విక్రమకుమార రఘునాథవిభుకుమార
ధ్రువముగా మను విజయరాఘవనృపాల !”

ఈపై సీసమాలికలోని కావ్యభేద గీతభేదాదులను గమనించినచో విజయరాఘవనృపాలుఁడు ఒక్క ద్విపద కావ్యరచనమున మాత్రమే కాక తదితర సాహిత్య రచనలలోఁగూడఁ జాల సమర్థుఁడనియు, నానాఁటి మేటి కవులలో నీతఁ డొక్కఁడనియుఁ దోఁపకపోదు. అష్టభాషాధురీణుఁడట యితఁడు ; గోపికాగీతలు, భ్రమరగీతలు తెనిఁగించెనట. ఈతఁడు రచియించిన పదములు, పాటలు, నాటకములు, ద్విపదలు, దండకములు, సంకీర్తనములు మొదలగు పైని చెప్పిన వన్నియు నిపుడు కానవచ్చుట లేదు. కాళీయమర్దనము, ప్రహ్లాదచరిత్రము, పూతనాహరణము, విప్రనారాయణచరిత్రము అనునాటకములుమాత్ర మున్నవి. ఈనాటకముల నన్నిటిని ప్రకటించుట మేలు. ఈ నాటకము లన్నిటిలోను గానవచ్చు మొట్టమొదటి పద్యము మన రఘునాథాభ్యుదయము నందలి యీక్రింది సీసపద్యమే.

భోజకన్యాముఖాంభోజరాజమరాళ
సత్యాఘనస్తనస్తబకభృంగ
జాంబవతీవిలోచనచకోరశశాంక
మిత్రవిందాతటిన్మేఘరూప
భద్రావశావశాభద్రదంతావళ
వరసుదంతామనోవనమృగేంద్ర
లక్షణారూపకలాపిపర్జన్య
భానుసుతాలతాపారిజాత
షోడశస్త్రీసహస్రచక్షుఃప్రసార
హారసారమసార మోహనశరీర
విజయరాఘవభూపాలభజనలోల
కేలు మోడ్చెద రాజగోపాల నీకు.

ప్రాయికముగా విజయరాఘవనాయకుని యితర నాటకములలో సైతము ప్రారంభమున నీపద్యమే యుండునేమో ; అట్లయిన నీతని నాటకములను గుర్తించుట కది సాధనము కాఁదగును. మిగిలిన నాటకాదులు తంజావూరి సరస్వతీభాండాగారమున నున్నవో లేవో, యున్నచో నవి గుర్తింపఁగూడదనో తెలియరాదు. ఎట్లయినను మిగిలినవి కానరానివిగనే పరిగణించుట యుక్తము. విజయరాఘవనాయకుఁడు దక్షభాషాధురీణుఁడు మాత్రమే కాదు ; చతుర్విధకవితానిర్వాహకసార్వభౌమబిరుదాంగదవిరాజమానచరణాంభోజుఁడుకూడను. అందువలననే చెంగల్వకాళకవి తన రాజగోపాలవిలాసమున విజయరాఘవ వంశావళిలో సీసమునందలి యెత్తుగీతమున

" వినతరాజన్యకోటీర వివిధరత్న
సమితి యీరీతి నుపచారసరణిఁ గూర్ప
విజయరాఘవమేదినీవిభుని యంఘ్రి
నౌర సాహిత్యరాయపెండార మమరు"

అని వర్ణించియున్నాఁడు. విజయరాఘవమేదినీశుని సాహిత్యరాయపెండారమును, అతని సభలోని శారదాధ్వజమును అభివర్ణించుచుఁ గాళకవి వ్రాసిన సీసపద్యములు పెక్కులు గలవు. వానిలో మచ్చునకుఁ గ్రింది పద్యమును జూడుఁడు.

" ఒక్కొక్కయెడఁ జీనిచక్కెరపానకం
బానిన ట్లాహ్లాద మావహిల్ల
ఒక్కొక్కయెడఁ దావి నెక్కొన విరవాది
సరము లెత్తినరీతిఁ బరిమళింప

ఒక్కొక్కయెడఁ జవు లుప్పతిల్లఁగ మంద
　　మారుతంబులు వీచుమహిమ చెలఁగ
ఒక్కొక్కయెడ మేనఁ జొక్కుసంపాదించు
　　వెలఁదివెన్నెలతేటవిధము మించఁ

　　గవిత రచియింప విజయరాఘవవిభుండె
　　నేర్పునని వాణి నర్తించు నేర్పు మెఱయఁ
　　జామరానిలకందళీచలిత మగుచుఁ
　　దనరు సభలోన నల శారదాధ్వజంబు. "

విజయరాఘవనాయకుని కాలమున తంజావూరి రాజుల కొలువు కూటము నిజముగాఁ గనులపండువు సేయు శారదానాట్యమందిరమే. సంగీత నాట్యములలో సయితము విజయరాఘవుని దండె వేసిన చేయి; 'అతఁడు నవరసికుల కెల్ల నాయకుఁడు'. అతని కొలువుకూటము ననేకులు సంగీత సాహిత్య విశారదలైన సారంగలోచన లలంకరించువారు. వారిలోఁ జంద్రరేఖ, కృష్ణాజమ్మ, రంగాజమ్మ మొదలైనవారు ప్రథమగణ్యలు.

" తీఁగమెఱుంగులతీరున నిరుగడ
　　వరుస బంగారు పావడలు మెఱయఁ
బఱపుగా వలగొన్న భానుమండలముల
　　హరువున నపరంజి హరిగ(గె) లమర
మొగులు మొత్తంబులు మోహరించిన రీతిఁ
　　బమ్మసాంబ్రాణి ధూపమ్ము లలర
విద్యావిశేషముల్ వెల్వర హవణించు
　　హవణిక బిరుదవాద్యములు మొఱయ

వీరవేంకటరాయ పృథ్వీమహేంద్ర
దత్తబహువిధబిరుదముల్ దనరుచుండ
సముఖమున నిల్చి యాముద్దుచంద్రరేఖ
వివిధవిద్యల వినిపించె వింత యనఁగ."

ఈ చంద్రరేఖ కర్ణాటాధీశుఁడును క్రీ. శ. 1642 వఱకుఁ బరిపాలనము నెఱపినవాఁడునైన మూఁడవ వేంకటపతి దేవరాయలను దన విద్యచే మెప్పించి బహువిధబిరుదములను గైకొన్న చతుర. ఈమె కొలువుకూటమునకు బిరుదవాద్యవిరాజమానయై యరుగు దెంచెడిదట. ఇఁకఁ గృష్ణాజమ్మకూడఁ జంద్రరేఖకుఁ దీసిపోయినది కాదు. ఆమె సాహితీవిద్యాధరి. చూడుఁ డామె ప్రజ్ఞ యెట్టిదో:

" ప్రస్తారసంఖ్యను బదుమూఁడు కోటులు
నలువది రెండులక్షల పదేడు
వేలు నేన్నూరును వింశతియును నాఱు
వృత్తంబులందు నీ వృత్తమునకు
నీవర్ణనసమస్య నీవు గూర్పు మటన్న
నావృత్తమున సమస్యను రచించి
యందుకు శ్లోకంబు లాశువుగాఁ జెప్పి
యవి తెనుంగునను బద్యములు సేసి
యిరువదాఱును ఛందంబు లెఱిఁగి యట్లు
కవిత చెప్పినవారు లోకమునఁ గలరె
యనుచు వినుతింప వినిపించి ఘనతఁ గాంచెఁ
గీర్తనీయగుణాలంబ కృష్ణమాంబ."

విజయరాఘవ నాయనయ్యవారు తన్ను సంబోధించి యాక్రిందిరీతిని బల్కినట్లు వెంగల్వ కాళకవి తన రాజగోపాలవిలాసమున నిట్లు తెలిపినాఁడు :

అయ్యదినముల రామభద్రమ్మవారు
నేఁడు కృష్ణాజి కవితల నేర్పు మెఱయ
వినికిసేయుట లెల్ల బూఘనత గాదె
కవివినుతచర్య! చెంగల్వ కాళనార్య!

రఘునాథ నాయనయ్యవారి కాలమున రామభద్రాంబ వలెనే విజయరాఘవ నాయనయ్యవారి కాలమునఁ గృష్ణమాంబ కవితల నేర్పు మెఱసినదట. ఈమె చెంగల్వ కాళకవియొద్దనే విద్య నేర్చియుండును. పైనుడివిన యిరువురివలెనే రంగాజమ్మయు సరసకవితారచన నసమాన ప్రజ్ఞాధురీణ. ఈమె మన్నారుదాస విలాస మనుపేరఁ బ్రబంధమును యక్షగాన రూపకమును, ఉషా పరిణయమను ప్రబంధము నేకాక భారత, భాగవత, రామాయణ ములనుగూడ రచియించినట్లు ఉషా పరిణయములోని కృత్యాది యందలి యీ క్రింది పద్యమువలనఁ దెలియవచ్చుచున్నది :

" వేంకటేంద్రుని పుత్రి వినుత సద్గుణధాత్రి
ఘనయశోరాజి రంగాజి వినుము
మాధుర్యమున మించు మన్నారుదాసవి
లాసప్రబంధంబు లలిత ఫణితిఁ
గావించి మిగుల శృంగారంబు గన్పట్టఁ
బదములు మృదురసాస్పదము లగుచు
రాణింప రచియించి రామాయణంబును
భాగవతంబును భారతంబు

సంగ్రహమ్మున రచియించి సరసరీతి
మమ్ము మెప్పించితివి చాల నెమ్మిఁ దనరఁ

బరఁగ హరివంశమున నుషా పరిణయకథ
తెనుఁగుఁగావింపు మిఁక నీవు తేటగాఁగ.”

ఇట్లు కోరిన విజయరాఘవుని కోరిక మీఁద నే యీమె యుషా పరిణయ ప్రబంధమును నిబంధించెను. విజయరాఘవ నాయకునికి రంగాజమ్మ యనినఁ బ్రత్యేకాభిమానమో లేక యాతని కొలువు కూటమునందలి సాహిత్య సరస్వతు లందఱిలో నీమె మిన్నయో, విజయరాఘవ వసుమతీంద్రుఁ డీమెకుఁ గనకాభిషేకము కావించెనట. చూడుఁ డీమె రచియించిన యుషాపరిణయమునందలి యాశ్వాసాంత గద్యము :

“ఇది శ్రీమద్రాజగోపాల కరుణాకటాక్ష వీక్షణానుక్షణ ప్రవర్ధమాన సారస్వతధురీణయు, విచిత్రతర పత్రికా శతలిఖిత వాచికార్థావగాహన ప్రవీణయు, తత్ప్రతిపత్రికా శతస్వహస్త లేఖన ప్రశస్తకీర్తియు, శృంగారరస తరంగిత పదకవిత్వ మహనీయ మతిస్ఫూర్తియు, అతులితాష్టభాషాకవితాసర్వంకషమనీషా విశేషవిశారదయు, రాజనీతివిద్యావిశారదయు, విజయరాఘవ మహీపాల విరచిత కనకాభిషేకయు, విద్వత్కవి జన స్తవనీయ వివేకయు, మన్నారుదాస విలాసనామ మహాప్రబంధ నిబంధన కృతిలక్షణయు, మహనీయ రామాయణ భాగవత భారతకథా సంగ్రహవిచక్షణయు, పసుపులేటి వేంకటాద్రి బహుజన్మతపః ఫలంబును, మంగమాంబా గర్భశుక్తిముక్తాఫలంబును, రంగద్గుణ కదంబయునగు రంగాజమ్మ......”

ఎల్లప్పుడు నీగణికలతో నానందించు విజయరాఘవ నృపాలుని మహిషి తనకోపము నాపుకొనఁజాలక యావారాంగనకు

దూమణోక్తులతోఁ నొకదూతిక మూలమునఁ గబురంపె ననియు, విదుషీమణియగు నావారాంగన యాదూతి కీ పద్యమును జెప్పి పంపె ననియుఁ జెప్పుదురు.

"ఏవనితల్ మముం దలఁప నేమిపనో? తమ రాడువారు గా
రో? వలపించు నేర్పెఱుఁగరో? తమకౌఁగిటిలోన నుండగా
రా వదిగేమిరా విజయరాఘవ యం చిలుదూఱి బల్మిచేఁ
దీవరకత్తెనై పెనఁగి తీసుకవచ్చితినా తలోదరీ?"

ఈవారాంగన రంగాజీయే యని నానుడి. ఈపై పద్యము నేకాక కీర్తిశేషులైన శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు విజయ రాఘవునిమీఁది యీక్రింది చాటువులనుగూడ సేకరించి తమ చాటుపద్యమణిమంజరిలోఁ బ్రకటించియున్నారు.

రాజనిభాననా! సరసురాలవు జబ్బుగ నల్లినా వదే
మే జడ? యింతకంటె వలెనే? నల నొప్ప బిగించి యల్లవే
యోజవరాల! వేఱె పని యున్నది; దోసమె దోసమే మహా
రాజగునట్టి యవ్విజయరాఘవు మైచిగురాకె కోమలీ!"

"కులికెద వేటికే చెలియ? కుంచెఁడు మానెఁడుగాను నెల్లవా
రలు వినినారులే; విజయరాఘవ రాయఁడు నిన్నుఁగూడుటల్
వలపులె చాటుచున్నవి జవాదియు నల్లవు విట్టువీఁగఁగా
వలెనటె, చూచి యోర్తురటె వంతులుజంతుల వేటిమెమ్మొలే?"

"ఇంతీ! పానుపుపై నిదె
కంతుఁడు గూర్చున్నవాఁడు కనుఁగొను మహహా!
కంతుఁ డనంగుఁడు నీ తెలి
వింతేనా, విజయరాఘవేంద్రుఁడె చెలియా!"

ఈ పద్యములును వారాంగనా విరచితములే కాఁదగును.

విజయరాఘవ నాయనయ్యవారి సభలో నాట్యవిద్యా వైదుష్యమును ప్రదర్శించిన నట్టువరాండ్రు కొందఱు కాళకవి విరచిత రాజగోపాల విలాసమువలనఁ దెలియవచ్చుచున్నారు. వీ రందఱును నాట్యాభినయములఁ జతురలే. ఈక్రింది పద్యము నరయుఁడు :

"చాపదకేళిక రూపవతీకాంత
......చూడామణి చంద్రరేఖ
చెలువగు జక్కిణిఁ జెలువ మూర్తివధూటి
(?)కొరముఁ గోమలవల్లి గురునితంబ
నవపదంబులు లోకనాయికా లోలాక్షి
యల దేశి శశిరేఖకాబ్జవదన
దురుపదంబులు రత్నగిరినితంబినియును
బేరణివిధము భాగీరథియును

మదనబలిదూత్య నవరత్న మాలికాది
బహువిధాలక్ష్యనాట్యప్రపంచమెల్ల
ఘనత విలసిల్లఁ దక్కిన కాంతలెల్ల
నభినయించిరి తమ నేర్పు లతిశయిల్ల."

పై పద్యమునఁ దెల్పిన పేరులు కల్పితములు కావనియే నాయూహ. వీ రందఱు నాఁనాడు విజయరాఘవుని యాస్థానము నలంకరించిన వారలే. వీరిలోఁ గొందఱు రఘునాథనాయకాభ్యుదయమునందలి యీక్రింది పంక్తులలోఁ బేర్కొనఁబడినారు.

బిరుదుపాత్రలు విజృంభించి యారాజ
వరునిముందఱ నిల్వ వారిలోపలను

బదచాళిఁగొనియె రూపవతీవధూటి
కొదలేక పేరణిఁగొని చంద్రరేఖ
మిక్కిలికోపుల మెఱవడిఁ జూపి
జక్కిణి వినిపించె శశిరేఖ యపుడు
ననఁబోఁడి యగులోకనాయికాకాంత
వనజలోచన కీరవాణి లతాంగి
దురపదకేళిక దురుస్సైనకోపు
వరుస నటించిరి వన్నెమీఱఁగను
కొరవంజి శివలీల గుజరాతి దేశి
విరిబోంట్లు కొందఱు వినిపించి రపుడు (పుట21)

చౌపదకేళిక, జక్కిణి, కొరము (కొరవంజి ?), నవపదంబులు, దేశి, దురుపదంబులు, పేరణి, మదనబలదూత్యము మొదలైనవి నాట్యబంధములు. విజయరాఘవ మహీజాని

"వాల్వచి (?) గుజ్జరి విల్వేదు (?) దండలా
స్యము కందుకక్రీడ యల్లికయును
గొరవంజి శుభలీల గుజరాతి దేశి చౌ
పదము జక్కిణి దురుపదము మదన
పద (? బల)దౌత్యమును జోగి(?గు) పదచాళి శారదా
సామ్రాజ్యమును జిందు నవతిమచ్చ
రంబులు నాట్యకదంబంబు మొదలైన
నాట్యముల్ హావణిం"చిన

నాట్యకలా విశారదుఁడు. ఈ నాట్యబేదములలోఁ బేరణి గుజరాతి దేశి జక్కిణి దండలాస్యము (దండలాసకము) కందుకక్రీడ

చిందు మొదలైనవి చాలఁ బూర్వకాలమునుంచియు వచ్చు చున్నవే.

“ మహోత్సవ మండపమునందుఁ బేరోలగం బుండి
కుండలీ దండలాసక ప్రేరణీ ప్రేంకణ సింధు
కందుక ధమాళి చేల మత్తల్లీ హల్లీసకాదినృ
త్యంబు లవలోకించుచు ” అని భీమఖండము.

చౌపదంబులు, నవపదంబులు, మురుపదంబులు అనునవి చారికా కరణాంగహార రేచకముల భ్రమరికావళుల నర్తనగతులు. వాల్వొచి, విత్వేడు, కొరము అనునవి సరియైన పదము లగునో కాదో, యవి యెట్టి నాట్యవిశేషములో మనకుఁ దెలియరాదు. పూర్వోక్తసీసపాదములలోఁ జెప్పిన నాట్యబంధములలోఁ గొన్ని విజయరాఘవనాయకోపజ్ఞములు నుండవచ్చును.

విజయరాఘవ నాయకుఁడు ‘ కవిసమాజభోజభూజాని ’ సరసకవితాచాతురీ ధురీణలయిన గణికావతంసలే కాదు, విజయ రాఘవుని యాస్థానమున సంగీత సాహిత్య విశారదులైన కవి శ్రేష్ఠులు నుండిరి. ఇందఱు కవులకును గవయిత్రులకును గాయన గాయనీ మణులకును ఆశ్రయమిచ్చి వారిని బోషించి వారితో సంగీత సాహిత్య నాట్య విద్యావినోదముల నానందించుచు వచ్చిన విజయరాఘవ భూవరుఁడు ఇతర విషయముల నెట్టివాఁడైన నీ విషయమునఁ బ్రస్తుతిపాత్రుఁడు కదా ! రఘునాథ నాయకుని కాలములోకంటెను అతని తనయుఁడు విజయరాఘవుని కాల ముననే సంగీత నాట్యకళ లభివృద్ధిచెంది ఆంధ్రసాహిత్యమునకు సరిక్రొత్త మాధుర్యమును, సౌరభమును జేకూర్చినవి. తంజా

పురాంధ్ర నగరమున విజయరాఘవ భూపాల లాలితమైన యాంధ్రసాహితీకన్య వీణాగాన విలోలయై గొంతు విప్పి మధుర గానము సేయుచుఁ జిందులు త్రొక్కి నృత్యము చేసినది. ఆకాలమున నందఱును గానకళాలోలురే, వీణాగానప్రియులే, నాట్యకళా చతురులే, యక్షగానరూపక కవితా సంపన్నులే.

విజయరాఘవుని యాస్థానమున యక్షగానరచనలను సంతరించిన కవిప్రకాండు లింకను ననేకు లుండిరి. అట్టివారిలోఁ గామరుసు వేంకటపతి సోమయాజి 'విజయరాఘవ పట్టభద్రుని పట్టం పుఁగవి' యట. కోనేటిదీక్షితనామధేయుఁడుకూడ సామాన్యుఁడు కాఁడు. ఇతఁడు "విజయరాఘవభూపాల కృపాపాంగ వీక్షణానుక్షణ ప్రాప్త సామ్రాగ్రహారుఁడు"; "తారహారరుచిరత్న రత్నకంకణోదార తారానురూపముక్తాకలాపహృద్యతర బిరుదవాద్య నానావాహనాది సన్మానమాననీయ శాశ్వతైశ్వర్యధుర్యుం" డట; "బహువార రచిత యాగభాగ సంతర్పితాఖిల దేవతావర్యుం"డట; "సంగీతసాహిత్య విద్యాధురీణ వరేణ్యుం"డట; అంతియ కాదు "గురురాజ శతక్రతు శ్రీనివాసదేశిక ప్రతిష్ఠాపితోపాధ్యాయ వైభవధుర్యుం" డట. సంగీత సాహిత్యములు కలసి నర్తించిన కాంచనకాల మది, శారదా సామ్రాజ్యోత్సవమే నాఁటిది. ఆ యుత్సవమున యక్షగాన రూపకమునకే ప్రథమ గౌరవము. అందువలన సంగీత సాహిత్యములు నేర్చిన యెల్లరు నట్టి రూపకములు రచియించిన జాణలే. పై నుడివిన వా రందఱును యక్షగాన రూపకములు రచియించినవారలే. విజయరాఘవ నాయకుఁడు రఘునాథ నాయకాభ్యుదయమును రచియించినట్లే కోనేటి దీక్షితులు విజయరాఘవ కల్యాణమును విరచించెను. కామరుసు వేంకటపతి సోమయాజి విజయరాఘవ

నాయక చంద్రుని చంద్రికావిహార శృంగార లీలావిలాసమును 'విజయరాఘవ చంద్రికా విలాస' మనుపేర హావణించెను. పురుషోత్తమ దీక్షితుఁడు 'తంజాపురాన్నదాన మహానాటకము'ను రచించెను. విజయరాఘవనాయుని కాలములోఁ దంజాపురమున మహారాజ సత్రములోఁ బ్రతిదినమును వేలకొలఁది బ్రాహ్మణులకు మృష్టాన్నప్రదానము సేయువారట. విజయరాఘవ నాయకునికి "ప్రతిదిన బ్రాహ్మణ సహస్రాభీష్ట మృష్టాన్నదాన దీక్షాధురీణుఁ" డను బిరుద ముండెను. పురుషోత్తమదీక్షితుఁడు "విశిష్ట దేశికాభీష్ట దేవతాయాపుంజైన శ్రీనివాసస్వామిని నిజమానస నివాసునిం జేసి శృంగార హాస్యాద్భుతరసప్రధానంబుగా" నీ "తంజాపురాన్నదాన నామక మహానాటకమును" హావణించెను విజయరాఘవ నాయకుని తనూజుఁడు మన్నారుదేవుఁడు కూడ సంగీత సాహిత్యములఁ జతురుఁడే. ఈతఁడు 'హేమాబ్జ నాయికా స్వయంవర' మని యొక రూపకమును రచించెను. ఈ యక్షగాన రూపకమునందలి కట్టకడపటిగద్య మిట్లున్నది.

"ఇవ్విధంబునఁ బినచెవ్వయాచ్యుతాధిపప్రపౌత్రుండును, రఘునాథ జననాథ పౌత్రుండును, విజయరాఘవ భూపాలక ప్రియ పుత్రుండును, రాజగోపాలాంబికా గర్భ కలశజలధి కువలయ మిత్రుండును, అతుల కనకతులా ప్రముఖ నిఖిలమహాదాన దీక్షాధురీణుండును, అనేకాగ్రహార ప్రతిష్ఠాపన ప్రవీణుండును, విజయరాఘవాభ్యుదయాది ప్రబంధ నిబంధన చాతురీ ధౌరేయుండును, అతులిత పితృభక్తిభాగధేయుండును మహితానుభావుండునగు మన్నారుదేవుండు..."

ఈ పైగద్యము ననుసరించి యీ మన్నారుదేవుఁడు 'హేమాబ్జ

నాయికాస్వయంవరము ' నేకాక విజయరాఘవాభ్యుదయాది ప్రబంధములను మఱికొన్నిటిని నిబంధించినట్లును దెలియనగు చున్నది. కాని యీ ప్రబంధము లీవఱకుఁ గానరాలేదు. ఇఁక రఘునాథనాయకాభ్యుదయ కావ్యవి శేషములనుగుఱించి విచారింతము.

కావ్యగౌరవ విశేషములు :

రాజ్యము పాలించుచుండిన కాలమున నుదయమున నిద్ర లేచినదిమొదలు రాత్రి పరుండఁబోవువఱకు రఘునాథనాయకుని యొకనాఁటి వృత్తమీ కావ్యమునందలి యితివృత్తము. ఆంధ్ర నాయకరాజుల కాలమున రాజజీవిత మెట్లుండెనో తెలిసికొనుట కీకావ్యము దర్పణమువంటిది. ఆనాఁటి నాయకరాజులు ధరించు వేషభూషలు, చేయు నాహార విహారములు, గడపు విద్యావినోదములు, పరిశీలించు రాజకార్య కలాపములు – ఇది యది యననేల అన్నియు నిందు సవిస్తరముగ వర్ణితములైనవి. ఆంధ్రనాయకరాజ రాజకీయ జీవితము కర్ణాటాధీశ్వర రాయజీవితమునకుఁ బ్రతిబింబమే. దానినిమనకుఁ జక్కఁగాఁ జిత్రించి చూపునదగుటచేత నీకావ్యమమూల్యమైయినది. రాయవాచకము తప్ప ఆనాఁటి యాంధ్ర రాజదైనిక జీవితము నింత ప్రస్ఫుటముగఁ గన్నులకుఁ గట్టినట్లు చూపున దీరఘునాథనాయకాభ్యుదయమే కాని మఱియొకటి కానరాదు. ఇందే దీనిగౌరవము కలదు. రఘునాథనాయకుని దేవ భూదేవ పూజనము, దానాదికములు, మజ్జనభోజనాదులు, కొలువుకూటము విశేషములు, విద్యావినోదములు, పురవీథుల విహార యాత్ర, యారామ విహారము మొదలైనవాని వర్ణనములను జదువునప్పుడు మన మాకాలమున నున్నట్లే యా విశేషములను

D

మనము సందర్శించుచున్నట్లు తోఁచును. కవి కావ్యము నంత వాస్తవికముగఁ దీర్చి దిద్దియున్నాఁడు. ఈ కావ్యమున రఘునాథుఁడే నాయకుఁడు. పురవీథుల స్వారి వెడలుచుండినతఱి జాలమార్గమున నొకపౌర సుందరి చిత్రరేఖ రఘునాథ నాయకుని జూచి యాతనిని వలచి మరుబారికి లోనయి విరహానల సంతప్తయగును. ఈ సుందరియే నాయిక. ఆమెచెలికత్తె లామె మన్మథసంతాపభరమును వాపుట కామె నుద్యాన వనమునకుఁ గొనిపోయి శైత్యోపచారములు చేసి, దానివలనఁ గార్యముఁ గానక మన్మథపూజ చేయింతురు. దానివలనఁగూడ నామె కంతుసంతాపము శాంతింపదు. అప్పు డా సుందరియొద్ద కామె పెంచుచుండిన యొకకీరము రాఁగాఁ నామె దానికిఁ దనవృత్తాంత మంతయుఁ దెలియఁజెప్పి రఘునాథునిఁ దోడితెమ్మని దాని నాతనికడకు రాయబార మంపును. రఘునాథుఁ డారామసీమను విహారించుచుండిన సమయమున నాతనిం జేరనరిగి శుకము తన సందేశమును వినిపించి తన దూతకృత్యమును నెఱవేర్చి నాయికా నాయకులకుఁ బొత్తు కుదుర్చును. వా రుభయుల సమాగమ సౌఖ్యముతోఁ గావ్య మంతమగును. ఈ విధమైన కథావిధానమును దీసికొని కవి సందర్భోచితముగ పురవర్ణనము, మన్మథోపాలంభము మొదలైన గావ్యలక్షణముల సమరించెను. మూఁడాశ్వాసముల కావ్య మిది. రఘునాథుఁడు పురవీథుల స్వారి వెడలినప్పటివఱకుఁ గలవృత్తము ప్రథమాశ్వాసమునను. స్వారి వెడలుట మొదలు శుకదూత్యము వఱకుఁగల కథ ద్వితీయాశ్వాసమునను, రఘునాథనాయకుని మధ్యాహ్న భోజనాదిక వృత్తవిశేషములు, శుకదౌత్యము, నాయకీనాయక సమాగమము మొదలైనవి తృతీయాశ్వాసమునను నభివర్ణితములైనవి. రఘునాథనాయకాభ్యుదయమునఁ

ద్వితీయాశ్వాస మాశ్వాసాంత్య ద్విపదచరణములు లేమి నసం పూర్ణముగఁ గనిపించును గాని కావ్యము పూర్తియైనట్లు రఘు నాథాభ్యుదయమువలనఁ దెలియుచున్నది.

రఘునాథాభ్యుదయము కూడ నిదివఱలోఁ జెప్పినట్లు విజ యరాఘవ నాయకకృతమే, యక్షగానము. రఘునాథనాయ కాభ్యుదయ కథనే తీసికొని కవి కొన్ని వచనములతోఁ గలిపి యందలి ద్విపదపంక్తులనే నడుమ నడుమఁ గథాసంవిధానమును గలుపుట కతుకులుగఁ బొందించి నాటకరూపమున యక్షగానముగ రచియించెను. యక్షగాన కథకూడ నాయకీనాయక సమా సమాగమముతో సంపూర్ణమగుటచేత రఘునాథనాయకాభ్యు దయకావ్యము నంతటితో సంపూర్ణమైనట్లే తలఁపవలసి యుండును.

రఘునాథనాయకాభ్యుదయమునందలి కవిత్వము పాల్కు రికి సోమనాథ, రంగనాథాదుల కవిత్వమంత ప్రౌఢమైనది కాక పోయినను మృదుమధురమై, సరళమై, ధారాశుద్ధిఁ గలిగి యొ ప్పారుచున్నది. విజయరాఘవుఁడు గణనీయులైన ద్విపదకవులలో నొకఁ డనుటకు సందియము లేదు. నన్నయాది కవివతంసుల కాల మునాఁటి సంస్కృతపద బంధురమైన తెనుఁగుకవిత తంజావూరి యాంధ్ర నాయకరాజుల కాలమునాఁటికిఁ గడుంగడు తెలుఁగుఁ దనమును సేకరించుకొని సౌకుమార్యమును, లాలిత్యమును నల వరించుకొని యన్నివిధముల దేశియైనది. ప్రయుక్తములయిన పద ములు బహుళముగ నచ్చ తెనుఁగులే, యతి కోచులములే. ఒక్క యీరఘునాథనాయకాభ్యుదయముననే కాక తెనుఁగు కవితలో వచ్చిన యీమార్పు నాకాలమునాఁటి పద్యప్రబంధములలో

సయితము చూడఁగలము. ఈ రఘునాథనాయకాభ్యుదయము నందలి యితివృత్తముకూడ ప్రాచీన ప్రబంధకథావిధానమువలె దీర్ఘముగను, అనేక సంఘట నాత్మకముగను నుండక సామాన్యమయి తమిళదేశపు 'ఉలా' ప్రబంధపద్ధతి ననుకరించినది. ఒక విధముగ నిది తమిళసాహిత్య ప్రభావ మనఁదగునేమో ; ఏలన, నులాప్రబంధము తమిళమున నతిపురాతనమైనది. తమిళభాషకుఁ గల మొట్టమొదటి సంపూర్ణ వ్యాకరణము "తొల్కాప్పియము". ఈ వ్యాకరణములోఁ 'బుఱత్తిణై ఇయల్' అను సూత్రమునఁ బ్రత్యేక ములా ప్రబంధములను గుఱించి చెప్పఁబడినది. ఇవి దేవతల రథోత్సవములకు ప్రసిద్ధపురుషుల గజోత్సవములకు సంబంధించిన వర్ణనలతోఁ గూడినవి. ఇందలి యితివృత్తము ఇటువంటి యుత్సవము తమ వీథిని సాగుచున్నప్పుడు దానిని జూచుట తటస్థించు సప్తవిధగణికలలో నొకవిధమునకుఁ జెందిన కన్యక ప్రేమప్రకటనగాథకు సంబంధించినది. దీనిననుసరించి చూడఁగా మనకథలోని నాయికకూడ గణికయై యుండవచ్చునని తోఁచుచున్నది.

ఈ కావ్యమునందలి వర్ణనము లన్నిటిలో నిచట ముఖ్యముగాఁ బేర్కొనవలసినది తంజాపుర వర్ణనము. తెలుఁగుకావ్యములలో నొరుగంటి నగరమును సవిశేషముగ వర్ణించిన క్రీడాభిరామములోఁ దక్క మఱి యేనియందును మన కావ్యములోవలెఁ బురవిశేషము లభివర్ణితము కాలేదు. పరిఘగోపురప్రాకారాదులు వర్ణించినవెనుక కవి రాచనగరు నభివర్ణించెను. నగరికిఁ జుట్టును సానికూఁతుల యిండ్లున్న వీథులు. ఈ వీథులనడుమ ప్రహరితోఁ గూడినకోట. దానిలో బంగారు కలశములతోఁ గూడినహజారము. తరువాత గజఘటలుండు 'పెనులాగడపుఁబని పెద్దబవంతి',

చేరువనే గుజ్జినము లుండు 'పటానిబవంతి' మేడ. తరువాత సంప్రతికరణముల విశాలశాల. సంప్రతికరణములు గ్రామకరణముల కంటెఁ బదవిలోఁ బెద్దవారు; కొన్నిగ్రామములను గలియఁజేర్చి యేర్పాటుచేసిన ఖండమునకుఁ గాని, పెద్దరాజ్య విభాగమునకుఁ గాని యాయవ్యయములకుఁ సంబంధించిన లెక్కలను వ్రాయు పెద్దకరణములకు సంప్రతులని పేరు. వీరికిఁ గనిలె సంప్రతుల నియు వ్యవహారము గలదు. సంప్రతికరణముల విశాలశాలకుఁ దరువాఁత నున్నది శ్రీరామభద్రశాల. దీనిలో శ్రీరామచంద్రుని భావచిత్ర ముండెను. ఇది రంగులతో రచియించిన చిత్రము కాఁద గును. శ్రీరాముని చిత్రమున్న కారణముననే దానికి రామభద్ర శాల యనిపేరు కలిగినది. ఈ శాలకుఁ బిదప కోణెవాకిలి. కోణె యన నంతఃపురము. కోణెవాకిలికడ గుఱిగొల్ల లెల్లప్పుడును వెదురుకఱ్ఱలు పుచ్చుకొని కావలి కాయుచుందురు. కోణెవాకిలి దాఁటగనే సామంతరాజులు దొరలు శ్రేణులు గట్టి వేచియుండు లక్ష్మివిలాసభవనము. దీనిచెంతనే 'చల్వారాతిచేఁ జెలఁగి సింగంపుఁ బని వైఖరులఁ గనుపట్టువాకిలి'. దీని చెంగటఁ బున్నాగవృక్ష శీతలచ్ఛాయను అచ్యుత రంగకూటము, నాకపురీవిలాసగేహము, కులగిరిని బోలిన 'లాఁగులచప్పరము" గరడికూటము, నవరత్న మయమైన నాటకశాల, మదనావతారుఁడైన మన్నారుఁడున్న మదనగోపవిలాస మందిరాంగణము[1]. ఇది మన్నారుదేవుని దేవా యతనము కాఁదగును. దీనితోఁబాటు పేర్కొనఁదగినది 'బంగారు చెక్కడపుఁ జప్పరము'ను చాలవిప్పై యొప్పు చల్వారాజగతి గలిగి

---

1. ఇదియే కావ్యము నాఱవ పుటలోఁ దలిపిన మాన్నారు కోవెల యగునేమో.

పుష్పక విమానమువలెనున్న శ్రీరామసౌధరాజము[1]. పట్టాభి రాముని భావచిత్ర మున్నందువలననే యీ సౌధమునకు శ్రీరామ సౌధరాజమని పేరు వచ్చినట్లు కాన్పించును. తంజాపురాంధ్ర నాయక రాజచరిత్రకారులగు శ్రీ కురుగంటి సీతారామయ్యగారు శ్రీరామసౌధరాజమునుగూర్చి యిట్లు వ్రాయుచున్నారు.

"వీనిలో (పూర్వోక్త భవనములలో) నిప్పుడు నాయక రాజుల దర్బారుహాలని చూపునట్టి భవనము... శ్రీరామసౌధ మని నా యభిప్రాయము. అందు రామ పట్టాభిషేక పటము చిత్రింపఁబడినది. అందువలన దీనికి శ్రీరామసౌధమని నామ మిడియుండవచ్చును. ఇం దిప్పుడు తరువాతి మహారాష్ట్ర రాజగు 'శరభోజి' యొక్క శిలావిగ్రహము కలదు. తచ్ఛిలావిగ్రహము క్రింద పూర్వము నాయకుల కాలమున సింహాసనముక్రిందనుండు నొక మిక్కిలి విశాలమగు చలువరాయి యొకటి కలదు. అది

1. చల్వరాజగతి- "16 మూళ్ల పొడుగు 13 మూళ్ల వెడల్పు, 1½ మూర యెత్తు గలిగి నిగనిగలు దేరుతూ శ్రీరామసౌధమున నల్లచల్వరాయి యిప్పటికిన్నీ కలదు. ఇంతకంటె తక్కువడ చేరొక మంటపమున గలదు. బృహదీశ్వరుని కోవెల మీద యింకొకటి కలదు"—తంజావూరి ఆంధ్రరాజుల చరిత్ర, పుట. 31.

గోవిందదీక్షితులవారు రచియించిన సంగీతసుధలో నీ భవనరాజము లలోఁ గొన్ని వర్ణితములైనవి, చూడుఁడు :

లక్ష్మీవిలాసోఽపిచ భద్రశాలా
శ్రీరామసౌధోఽపిచ హేమకూటః
అన్యాశ్చ యత్రాద్భుతరంగముఖ్యాః
స్సభా స్సుధర్మోపమితా జయంతి.

పైని చెప్పిన నాటకశాలలోనే ఆంధ్రనాయకరాజుల కాలములో విజయరాఘవ నాయకుఁడు మొదలైనవారు రచియించిన రూపకములను ప్రదర్శించువారు.

పట్టికి సాటియై పరమకల్యాణి
గుణరత్నఖని యని కోవిదు ల్పొగడఁ
బ్రణుతిఁ గైకొని వెంపరాజచంద్రునకుఁ
బరగ లక్ష్మాంబకుఁ బట్టియై పుట్టి
పరమపతివ్రతా[భరణమై *] ఘనను
లావణ్యవతికిఁ గళావతీసతికి
నావిర్భవించి నీ వభివృద్ధి నొంది
విజయరాఘవనామవిఖ్యాతిఁ గాంచి
నిజభుజంబున నుర్వి నిర్వహించితివి
కురులు కూడనినాఁడె గుణిదొర ల్పొగడ

సమరములోఁ బడుమటి దొరను గెల్చితివి
పట్టాభిషేక వైభవముఁ గైకొన్న
యట్టిసంవత్సరమం దొకనాఁడు
సవలీలఁగాఁ బదిమూఁడు దానములు
సవరించి ద్విజుల కొసంగితి వీవు
వీరుఁడౌ సవరము వేంకటపతిని
పాఱఁదోలించి నీపనుపులచేతఁ[1]
బట్టైన సీమలోఁ బందనెల్లూరు
కట్టించితివి ఘటికామాత్రమున నె
శ్రీరంగరాయలఁ జేపట్టి నిల్పి
యా రాయకార్యంబు లాఁ గా దటంచు
మొండగించిన పాండ్య తుండీరపతుల
ఖండించి వాకిలిఁ గాపుఁ జేసితివి
తడ లేని మృష్టాన్నదానసత్రములు
నడపుచున్నాఁడవు నానాఁట హెచ్చు
రత్నాంగియుఁ గిరీటరాజంబు దివ్య
రత్నభూషణములు రథగజాశ్వములు
ప్రాకారగోపురప్రాసాదములును
వైకుంఠసభ పుష్పవనతటాకములు
ప్రకటించి రాజగోపాలదేవునకు
సకలకైంకర్యముల్ సంఘటించితివి
నవనవంబుగ రఘునాథపురాది
వివిధాగ్రహారముల్ వెలయఁ జేసితివి

1. **పంపులచేతఁ**

ఏకాలమును దండ్రియో దైవ మనుచుఁ
జేకొని పూజలు చేసెద వీవు
కావున నీ నడకకు మెచ్చి యిష్ట
దైవమౌ దక్షిణద్వారకావిభుఁడు
నీకుఁ బ్రసన్నుఁడై నీవు గావించు
నాకావ్య మందుదు నని యానతిచ్చె
మన్ననారనుమతి మా యనుమతియుఁ
గన్నావు గనుక నాకనకాంబరునకుఁ
దారిహారముగ మీతండ్రిచారిత్ర
ము గూర్చి ద్విపదకావ్యము సేయవయ్య.

వా. ఇవ్విధంబునఁ బ్రబంధనిబంధంబున కనుగ్రహించి యతని యనుజ్ఞ గాంచి ఆచార్యులు నిజమందిరంబు ప్రవేశించిరంట యేటువ లెను.

ద్వి. సాక్షాత్కరించి ప్రసన్నుఁడై యున్న
దక్షిణద్వారకాధ్యక్షుఁడై మించు
తిరుమల శ్రీతాత దేశికోత్తముఁడు
కరుణను ననుమతిఁ గావించెఁ గనుక
వరవైఖరుల నేను వర్ణింపఁబూను
చరితంబు మద్గురుచరితంబె గనుకఁ
దండ్రికన్నను వేఱ దైవంబు లేద
టండ్రు భూసురులు నే నది మది నెంచి
ఘనవచోరచన సత్కవిరాజు లెల్లఁ
గొనియాడ నేఁడు మత్కులదైవమైన
జలధరసచ్ఛాత్ర (?)చారుగాత్రునకు

జలజాతపత్త్ర[1]విశాలనేత్రునకు
దక్షిణద్వారకాస్థలమందిరునకు
వక్షస్థలావాసవలదిందిరునకుఁ
బరమవైష్ణవతపోభాగధేయునకు
నరకిన్నరస్తుతనామధేయునకు
నవనార్వా(?)శకటదానవవిజయునకు
సవిధసేవావిచక్షణవిజయునకు
[ఫణిరాజ ]శాయికిఁ బరమకల్యాణ
గుణశీలునకు రాజగోపాలునకును
అంకితంబుగ మనోహరవచోరచన
లంకరింపఁగ నేను హావణింపఁబూను
నవ్యమౌ రఘునాథనాయకాభ్యుదయ
కావ్యంబునకుఁ గథాక్రమ మెట్టి దనిన.

వ. ఇవ్విధంబున నిజదేశికనిదేశంబు ప్రకాశింప విజయరాఘవ కుంభినీజంభారి తా నారంభించిన కథాసంవిధానంబు నటింప నటనటీజనుల నియోగించి, తదాలోకనాయత్తచిత్తుండై, నిండు గొల్వై యుండెనఁట యెటువలెను.

ఇత్తెఱంగున నుత్తరంగితచిత్తుండై విజయరాఘవస్వామి యమోఘవచోవైఖరి సేకరింప హావణించిన కథాసంవిధానంబునకుఁ బ్రథమకథనీయంబగు పురం బెట్టి దనిన.

పదము - సౌరాష్ట్ర రాగము - త్రిపుట.

శ్రీకరంబై సకలభువనవశీకరంబై రిపునృపాలక
భీకరంబై సంపదకు రత్నాకరంబై.

---

1. జలజాతమిత్ర

తీరుగా నమరావతీపురి మీఱుగా యని జనులుఁ బొగడఁగఁ
జారుగాథల తంజకాపురి పేరు గాంచుఁ.

త్రిపురంబు రమావధూటికి కాపురంబై పలుకుఁజెలువకు
దాపురంబై తనరు భూసతినూపురంబై.

హాటకంబుల సుభటరథగజఘోటకంబుల విటవిటీనట
నాటకంబుల నొప్పు పురిశృంగాటకంబుల్.

వా. అన్నగరంబున కధీశ్వరుండైన రఘునాథభూమండలాఖండ లుండు నిండువేడుకఁ బొంగారఁ గొలువు సింగారింపఁబై యుండి ...మందిరంబునకు వచ్చినట యెఱుపవలెను.

ద్వి. నిలువుటద్దం బొక్క నెలఁతుక దాల్ప
తలఁ బెఱింగి కడాని తట్టల ముగ్గ
కందళించిన వేడ్కఁ గరములఁ బూని
ముందఱ బొక్కసంబులవారు నిల్వ
సంపంగిపూవుల సరములు చుట్టి
సొంపు రాణింపఁగా సుప్పాణి గొప్ప
ముత్యాల కుళ్లాయి మోహనలీల
ముత్యపుమురువులు మురువుగాఁ బూని
నిద్దంపుఁ జెక్కుల నీడలు తేఱ
పెద్దచౌకట్టులు ప్రియముతోఁ బూని
యవిరళనవకుంకుమాంగరాగంబు
సవరించి వీనుల జవ్వాది నించి
సరిగముత్యపుకుట్టు చంటిపై నొరయ
హారువైన పైఠణీ యంచట్టఁ దొడిగి

బంగారు చుంగులు పైమిటారింప
రంగైన పీతాంబరము కటిఁ గట్టి
కంటి కింపై మించు కంఠమాలికలు
కంటసరంబును గడువేడ్కఁ బూని
చెలువైన వజ్రాల చేసరుల్ కెంపు
కళుకుల మేరువు కడియముల్ దాల్చి
సరిలేని నవరత్నసంఘసంఘటనఁ
బురుణింపఁగా బాహుపురులు ధరించి
అకలంక(నూత్న)రత్నాంగుళీయములు
చికిలి వైడూర్యంపుఁ జేయంబుఁ బూని
పరగ పాండ్యనృపాలఫాలపట్టమున
మురువైన నవరత్నములఁ దీరినట్టి
బిరుదుపెండేరంపు పెరిమె దీపింపఁ
జరణాంబుజంబున సవరించి యిట్లు
కొలువు సింగారమై కోటికందర్ప
లలితలావణ్యవిలాసుఁడై వచ్చె.

ఎఱుకల కాంబోది – ఆదితాళము.

పల్లవి. రామావతారుండు రఘునాథధీరుం డభి
రామమహా యిందిరామందిరముఁ జేరవచ్చె.

ఎలమితో విజయరాఘవేంద్రునిఁ గాంచిన
లలన కళావతమ్మ లక్ష్మమ్మ కొల్వ.
ఎలవంక బాలవంక నలరు రుక్మిణీసత్యలు
గొలువంగ వచ్చు రాజగోపాలుఁ డనఁగ.

వా. ఈరీతిఁ జేరిన రఘునాథశౌరి మెఱుపుమంచంబు[1]మీఁదఁ గూర్చున్న క్రమ మెటువలెను.

ఈరీతి మెఱుపుమంచంబుమీఁదఁ గూర్చున్న తండ్రిపాలికి వచ్చి విజయరాఘవభూపాలుం డతని చరణారవిందంబులకు వందనంబుఁ గావించెనట యెటువలెను.

ఇవ్విధంబున వందనంబుఁ జేసిన నందనుఁ జూచి రఘునాథ భూపాలుం డేమనుచున్నాఁడు.

రఘునాథనాయనివారిమాట :—రావోయి ! కుమారకంఠీరవ ! మదీయవంశమేరువ ! ఈ చేరువఁ గూర్చుండవోయి.

వా. అనుసమయంబున, అంతఃపురకాంతలు అస్మన్మహీకాంతుని సమ్ముఖమ్మునకు వచ్చేక్రమ మెటువలెను.

కల్యాణిరాగము - అటతాళము.

మదవతు లిందిరామందిరంబున నున్న
హృదయేశ్వరుని కొల్వ కేతెంచి రఘుఁడు.

వా. ఇవ్విధంబునఁ జేరిన జవ్వను లవ్విభునకుఁ దమతమ విద్యలు వినిపించిన వరుస ద్విపదమార్గంబున వక్కాణించిన క్రమ మెటువలెను.

ద్వి. బిరుదుపాత్రలు విజృంభించి యారాజ
వరునిముందఱ నిల్వ[2] వారిలోపలను
బదచాళిఁ గొనియె రూపవతీవధూటి
కొదలేక పేరణిఁ గొనె చంద్రరేఖ
మిక్కిలికోపుల మెఱవడిఁ జూపి[3]

1. మెఱుపుమంచంబు 2. నిల్వ 3. జూపె

జక్కిణి వినుపించె శశిరేఖ యప్పుడు
ననఁబోఁడియగు లోకనాయికాకాంత
వనజలోచన కీరవాణి లతాంగి
దురపదకేళిక దురుసైన కోపు
వరుస నటించిరి వన్నెమీఱఁగను
కొరవంజి శివలీల గుజరాతిదేశి
విరిబోండ్లు కొందఱు వినిపించి రపుడు
భువి మెచ్చ నచ్యుతాభ్యుదయకావ్యంబు
నవరసచిత్రంబు నలచరిత్రంబు
హరువైన పారిజాతాహరణంబు
మొఱవడిఁ జూపు వాల్మీకి చరిత్ర
జానకీకల్యాణచారుకావ్యంబు
తా నిర్వహించిన తక్కిన కృతులు
కొందఱు వినిపింపఁ గొందఱు తగిన
సందర్భమున సమస్యలు పూరింప
నెదుట సంగీత సాహిత్య నాట్యములు
మొదలైన విద్యలు మూర్తిభవించె
నన మించు నల చంచలాక్షు లందఱును
వినిపింపఁదొణఁగిరి విద్య లన్నియును.

వా. వారిలో నొక్కవారిజలోచన నవరసాస్పదంబుగాఁ బదకేళిక వినుపించెనట యెటువలెను. (సరిపోయినపదం వినిపించేది). అప్పు డొక్కజక్కవగుబ్బెత జానకీకల్యాణంబు వినిపించెనట యెటువలెను.

వేఱొకకొరకస్తని వాల్మీకిచరిత్ర విచిత్రంబుగా వినిపించెనట యెటువలెను.

ఇవ్విధంబున విద్యలు వినిపించిన జవ్వనుల కవ్వసుంధరాధీశ్వరుండు తాంబూలజాంబూనదాంబరంబులు పాలించి లాలించి పంపిన అయ్యంతు లంతఃపురంబుఁ బ్రవేశించిరఁట యెటువలెను.

అయ్యవసరంబున నవసరంబులవా రావారాశిగభీరుని సమ్ముఖంబునకు వచ్చిరఁట యెటువలెను.

దరువు – ముఖారిరాగం – అటతాళం.

తళుకుబంగరుజీని తట్టు చేపట్టి
చలువదుస్తులు సవరణచేసి
అలుకుతో వచ్చిరి అవసరమ్ములవారు
వెలినుండి రఘునాథవిభుని చెంగటికి.

వా. ఇవ్విధంబున వచ్చి అచ్యుతరఘునాథస్వామికి నేమని విన్నవించేరు.

ద్వి. శకసింధు గాంధార సౌవీర చేర
కుకురు కాశ కరూశ కోస లావంతి
నేపాళ పాండ్య తుండీరాదిసకల
భూపాలకులు కవిపుంగవుల్ బుధులు
దొరలు మన్నీలు మంత్రులు పురోహితులు
కరణికుల్ వాకిటఁ గాచియున్నారు
సమ్మదంబున స్వామి సమ్ముఖమ్మునకు
రమ్మని పిలుతుమా రాజదేవేంద్ర!

వా. అని విన్నవించి యన్నరేంద్రచంద్రుని కనుసన్న లెఱింగి అనఁ సరంబులవారు పిలువఁ గొలువుబడివారు కొలువుకు వచ్చేక్రమ మెటువలెను.

దరువు - కన్నడరాగం - ఆదితాళం

వలువపంచెమీఁద చాఁకి కట్టిన సరిగ
జిలుగుదుప్పటిచుంగు జీరాడఁగాఁ
జెలువంబు మీఱంగ శ్రీరఘునాథుని
కొలువుకు వచ్చిరి గుఱిదొర లెల్ల.

వా అవురా! ఈరీతిఁ జేరవచ్చిన దొరలు ఆరాజన్యమూర్ధన్యునిం బొడగనిరఁట యెటువలెను.

ఇవ్విధంబునఁ బొడగని వారిలోఁ దగినవా రతనియనుమతి నంచి తాసనాసీనులై రఁట యెటువలెను.

ఆసమయంబున నావిద్వత్ప్రభుశిఖామణిసముఖంబునకు విద్వత్కవీంద్రులు వచ్చిరఁట యెటువలెను.

దరువు - పంతువరాళిరాగం - ఏకతాళి.

పరకాళియంగీలు పట్టుపచ్చడములు
.........రెపుటంపు క (కు?) ల్లాయిలు
కరమున దర్భముళ్లు కనకపొంగళ్లు (?) బూని
గరిమతో వచ్చిరి కవిబుధోత్తములు.

వా. ఇవ్విధంబున వచ్చిన విశిష్టవిద్యాద్వైగ్ర్య లష్టభాషాకవిసార్వభౌము లాసభానాయకుని నాశీర్వదించిరఁట యెటువలెను.

“ఆయురారోగ్యపుత్రార్థః మంగళాని[చ*] భవంతు.”

ఇటువలె నాశీర్వదించి యాసార్వభౌముని యనుజ్ఞఁ గాంచి తమ తమ మొఱ లెఱింగించి కుఱంగటఁ[1] గూర్చుండి శాస్త్ర చర్చ నడిపించిరఁట యెటువలెను.

ఆరఘునాథ భూపాలచంద్రుండు విద్వత్కవీంద్రులం జూచి యేమనుచున్నాఁడు.

రఘునాథనాయనివారిమాట :— వింటిరా! కవులార! ఈపడుచు లాంధ్ర గీర్వాణ ప్రాకృత సమస్యలు పూరింపఁగోరు చున్నారు. వీరినిఁ బరీక్షింపరయ్యా.

వా. అన విని యమ్మహారాజుతోఁ గవిరాజు లేమనుచున్నారు.

“అయ్యయ్య స్వామి నగర లక్ష్మీసరస్వతులు సాక్షాత్కరించియుండఁగఁ బరీక్షయేలయ్యా? అయినను మీరానతిచ్చిన మీఱరాదు గద. ఈకమలాస్యలను సమస్యలు ఇచ్చే మయ్యా.”

అని సమస్యలు ఇచ్చిరఁట యెటువలెను.

సమస్య : “రారాజని యచ్యుతేంద్రు రఘునాథనృపా.”

వా. ఔరా! రామభద్రమ్మగారు ఆసమస్య పూరించి చదివి రఁట యెటువలెను.

కం ఎరీ నీ సరిరాజులు
భూరమణులు నిన్నుఁ జాలఁ బొగడుదురు భళీ!
స్వారాజని కేరాజని
రారాజని యచ్యుతేంద్ర రఘునాథనృపా.

---

1. యుఱంగట.

వా. ఔరా ! ఈపద్యంబు విని యాంధ్రకవితా నిర్వాహణంబునకు మెచ్చి గీర్వాణభాషను సమస్య నిచ్చిరంట యెటువలెను.

సమస్య : " కిం తే సంతానపాదపాయంతే. "

వా. అవురా ! యాశుకవితావాణియగు నాశుకవాణి యీ సమస్య పూరించి చదివెనంట యెటువలెను

శ్లో. కతికతినక్షితిపతయః
కిం తే రఘునాథనాయకాయంతే
భువి బహవః కిల తరవః
కిం తే సంతానపాదపాయంతే.

వా. అవురా ! ఈరీతి సంస్కృతసమస్య పూరించి చదివిన విని మెచ్చి ఆరామభద్రమ్మకు మధురవాణమ్మకు వేర్వేఱ ప్రాకృత సమస్య లిచ్చిరంట యెటువలెను.

౧. సమస్య : "రహుణాహక్ఖితిచందిరో విహాఇ."

౨. సమస్య : "వడ్ఢఇ రహుణాహరాయ పాసాహో."

వా. అవురా ! ఆరెండుసమస్యలు వారు పూరించి చదివిరంట యెటువలెను.

శ్లో. పరిపుణ్ణకళాహి సోహమాణో
అహిఅంసక్కులణిచ్చసెవ్వమాణో
సహిఏ (స?) . చందిఆఒ
రహుణాహక్ఖితిచందిరో విహాఇ.[1]

1. పరిపూర్ణకలాభి శ్శోభమానః
అభితః (?) సత్కులనిత్యసేవ్యమానః
సఖి! య (శః?) . చంద్రికాఢ్యో
రఘునాథక్షితిచంద్రో విభాతి ॥

వా. అప్పురా ఆ(రెండవ*) సమస్య పూరించిచదివెనంట యెటు వలెను.

సమస్య: తెల్లొక్కెక్క సుహావహాసుహయర
వియయరాహవం సఇణం
దెట్ఠూణ ణిఅతణఆయం
వడ్ఢయి రహుణాహరాయ పాహోహి[1].

వా. భళి! భళి! మేలు! మేలు! సారస్వతసామ్రాజ్యపట్టభద్ర! ఈమహామహిమంబు స్వామినగరిం గాక తక్కినరాణువల (?) నెక్కడిదయ్యా?

ఆసమయంబున ఆయసమాన తేజో నిధిసమ్ముఖంబునకు రాయసములవారు వచ్చిరంట యెటువలెను.

దరువు - బిలహరిరాగం - ఆదితాళము.

వెరవు మీఱ దినసరు లోడినుంచి గంటంపు
దుర(టొటి ?) చల్వదుప్పటి పొరలోనం జెక్కి
గరిమతో వచ్చిరి కైకానుకలు గొంచు
సరసులైన రాయసమ్ములవారు.

వా. ఇవ్విధంబున వచ్చిన రాయసమ్ములవారినిం జూచి రఘునాథభూపాలుం డేమనుచున్నాఁడు.

1. త్రైలోక్యైక సుఖావహ
శుభకర విజయరాఘవం శశినం
దృష్ట్వా నిజతనూజం
వరతే రఘునాథరాజపాథోధిః ॥

పైశ్లోకమున శుభకర యనుటకు మాఱుగా సుఖకర యనికాని, సుఖప్రద యనికాని యుండవచ్చును.

పైప్రాకృత శ్లోకములకు సంస్కృతచ్ఛాయ నిచ్చియు, వానిని సంస్కృత శ్లోకములను సవరించి పెట్టియు సాయపడిన డాక్టరు వి. రాఘవన్ గారికి నా కృతజ్ఞతాపూర్వక వందనములు.

ద్వి. తెలుపఁ జేసైనను దిక్కుల కార్య
ములు వ్రాసివచ్చినా మొన్న నిన్నటను.

వా. అని పలుకు రఘునాథజననాథునకుఁ బ్రధానులు సమయకథానుగుణ సుధామధుర సూక్తుల కార్యాంశంబులు వినిపించి దినసరులు చదివిరంట యెట్లు వలెను.

కమ్మవక్కణ :—

ద్వి. శ్రీమన్మహాచోళసింహాసనంది
రామనోహరుఁడైన రఘునాథనాయ
నయ్యవారికి నుత్తరాది గుంటూరి
యయ్యపరసుని నారప్ప విన్నపము
లంచిత నళవత్స రాషాఢ శుద్ధ
పంచమీపుష్యార్క పరిఘయోగమున
స్వామివారా పళవానేరినగర
నామతీర్థము పురాణశ్రవణంబు
రామవిగ్రహపూజ రామజపంబు
శ్రీమూర్తిదానాద్యశేషదానములుఁ
గావించి విజయంబుఁ గలుగ నక్షతలు
శ్రీవైష్ణవు లొసంగ శిరమునం దాల్చి
"ఆదిత్యహృదయ" జపానంతరమున
నైదారు గడియలయపు డారగించి
భేరులు మ్రోయించి పెండ్లికిఁ బోవు
తీరునఁ దగిన ముస్తీదుఁ గావించి
యెదుటిపాళెంబున కెలుకసేయించి
కదలి వచ్చి విజయగరుడాద్రి నెక్కి

రామభద్రిగజాధిరాజంబు నెక్కి
రామభద్రకుమారరత్నంబు కొలువ
మతిశాలి పురుషోత్తమయ నరసప్ప
జతఁ గూడిన గరిమజాలశీల్[1] గనుక
నెదు రెచ్చరింపుచు నేకపార్శ్వమున
మదగజం బెక్కి సమ్మదమున నడవ
అస్తెప్ప యళగప్ప యాప్తులై యొక్క
మత్తేన్నపై నెక్కి మక్కువ నడవ
రాజులు మన్నీలు రౌతులు దొరలు
తేజీలపై నెక్కి ధీరులై కొలువఁ
జేరువ నొకగంధసింధురం బెక్కి
ఆరామదేవరాయలు చను దేరఁ
దరతరమ్ములకును దగులైన కతన
నెర నమ్మఁదగిన కోనేటి కొండ్రాజు
కట్ట రంగపురాజు కస్తూరిరాజు
మిట్టపాళెంపు సంపెట నాగరాజు
రామరాజుల యాకు రఘునాథరాజు
మామ యోబళరాజు మనుబోలురాజు
శ్రీరంగపతిరాజు శ్రీగిరిరాజు
వీరరాఘవరాజు విఠ్ఠలరాజు
నందేల చిట్రాజు నారపరాజు
కందనవోల్ రాజు గడితిమ్మరాజు
కాలువరాజులు కడపరాజులును
బాళెలరాజులు పంటరాజులును

1. మదాలశీల్.

శ్రీపతివారు[1] కై జీతంపు దొరలు
జూపల్లివారు దేసురిరెడ్ల తెగలు
మామ మూర్తెప్ప కుమారరంగయ్య
పామినాయనివారు బలుమూరివారు
మండువవారు కంబము కొండవీటి
కొండపల్లెరెడ్లు నంకుశరావువారు
నాదల పచ్చి మల్లప......టి గంటి
మాదన సేపెరుమా మొదలారి(?)
మొదలైన గుత్తిదొరల్ ముందఱ నడవఁ
గదనరంగమునకుఁ గదలిపోవుటకు
నేడెనిమిదివేల యొలగోలు ప్రజల
కాడియపాదము నధిపతిం జేసి
చివగడల్ కైదువుల్ సెలవు సేయించి
సవరణతో నేఱుఁ జాలఁ గప్పించి
ప్రభమసిన పడుమటి పాళెంబుమీఁద
దుమికి హుటాహుటి దొక్కొని నడవ
అమ్ములచేతఁ జేయమ్ములచేత
దుమ్ములచేత దోదుమ్ములచేత
బల్లేలచేతఁ దుపాకులచేత
నల్లమూఁకలచేత నడగొండలైన
మత్తేభములచేత మావులచేత
కత్తులచేతఁ జీకాకు సేయింపఁ
బోరిలో సమసె గొబ్బురి జగ్గరాజు

1. శ్రీపతిరాజు అని పాఠాంతరము.

పారె మూఁకల వెంటఁబడి మూఁకరాజు
దగఁదొట్టి నగఁబుట్టి దళవాయి చెంచు
సిగ విడి తెగ జాఱఁ జింతింప కేగ
నుడివోయి యొంటుకాఁ డుండనిఁబాడె
విడి వడి పాఱె రావిళ్ళ మాదన్న
మధురవారినిఁగూర్చి యమ్మింత చేసె
విధి యంచుఁ దనపాలి విధి దూఱుకొనుచు
దొరలెల్ల నవ్వంగఁ దుండీరవిభుఁడు
పరువెత్తెఁ దన చెంజి పట్టణంబునకు
తిరువందినాపిళ్ల తిత్తెసెపట్టి
పురము తిమ్మానేఁడు భుజబలరావు
చినరాతు యెట్టుమసెట్టిలోనైన
తనయొద్ది దొరలెల్లఁ దను డించి పాఱ
నింతుల నెడఁబాసి యిలు చూఱ యిచ్చి
సంతరించిన బొక్కసము వీటిఁబుచ్చి
తురగంబు డిగ్గి కైదువఁ బాఱవైచి
విఱిగి పాఱఁదొడంగె వీరపనేఁడు
జయలక్ష్మి చేపట్టి స్వామివా రపుడు
దయ మీఱఁగా ధర్మదార పట్టించి
బంగారు బొమ్మను పాండ్యభూపాలుఁ
డింగితవేదియై యిచ్చిన మెచ్చి
తంజాపురము చేరి తనవంశవజ్ర
పంజరంబై సార్వభౌమసామ్రాజ్య
లక్షణంబులతో కళావతీసతియుఁ
గుక్షిసంభవ రాజగోపాలుఁ డనగ

విజయసంధాయియై వెలయుచునున్న
విజయరాఘవనామవిఖ్యాతిఁ గాంచి
యాముపహార్తమునఁ బట్టాభిరామాభి
రామమై మించు శ్రీరామసౌధమునఁ
జలువరాజగతిపై జాళువా పసిఁడి
పలకల గొప్ప చప్పరములోఁ జేరి
పేరోలగంబున్నఁ బెద్దమ్మవార
గారతు లెత్తినా రని వ్రాసి రాఁగఁ
గొలువులోఁ జదివించుకొని స్వామివారి
బలపౌరుషము లెంచి పాచ్ఛావువారు
సమయోచితోక్తులఁ జాల లాలించి
తమముద్రచేఁ గాగితము శిఖాచేసి
ఘనముగా మీఁ కుడుగరలు గట్టించి
హనుమోజిపంతుల నంపించినారు
ఎటువలె నడచిన దిక్కడి కార్య
మటుగాన నెఱిగుండ నవధరించేది.

వా. ఆ సమయంబునఁ గరణికు లాభరణచరణపరిచరణ
శాలి (?)[1] పాలికి వచ్చిరఁట యెటువలెను.

దరువు - సావేరిరాగము - అటతాళం.

పటికముల కర్ణికల్ బలపముల్ కడితముల్
బటువైన కుళ్లాయిపై పాగలు
కుటిలవార్తలు మించఁ గొందఱు కరణికుల్
నటనంతో వచ్చిరి నరనాథుకడకు.

1. గరణికు లా రఘుపలాభరణచరణపరిచరణశాలి అని యుండదగును.

వా. వచ్చి అచ్యుత రఘునాథభూపాలుని సముఖంబున ఆయ వ్యయసంఖ్యాకథనపురస్సరంబుగాఁ బరస్పరవివాదంబులు సలి పిరఁట యెటువలెను.

అట్టవణ రంగయ లెక్క వినిపించేది :— చిదంబరనాథ మొదలారిమీఁద ధర్మాసనం మూడులక్షల మాళ్ళకు చెల్లు రెండు లక్షలున్ను ముప్ఫై అయిదువేలు కాక పారవ(ర్శవ?) నిల్వ పదిహేనువేలున్ను శుద్ధ నిల్వ యాభై వేలున్ను అంతు నిల్వ అఱవై అయిదువేలు. కుంబుసం లక్ష్మయమీఁద మణియం మనోవర్తి రెండు లక్షలున్ను యాభై వేలకు రొఖ్ఖం చెల్లు లక్షా యాభై వేలు, ధాన్యాన చెల్లు యాభై వేలు, అంతు రెండు లక్షలు కాక నిల్వ యాభై వేలు. వాచమాటిమీఁద కరతోరలు లక్షవరహాలకు రొఖ్ఖం చెల్లు యెనభై వేలు కాక నిల్వ యిరవై వేలు. కోనేరిపిళ్ళమీఁద సుంకం పద్దెనిమిది వేలకు చెల్లు పంద్రెండువేలు కాక నిల్వ ఆఱువేలమాళ్లు; అంతు నిల్వ లక్షా నలభై యొకవేల మాళ్లు.

అని యీతీరున లెక్క వినిపించిన అట్టవరణ రంగయతోను కస్తూరి ప్రత్యుత్తర మిచ్చిన క్రమ మెటువలెను.

కస్తూరిమాట :— ఏమయ్యా రంగయ్యా ధర్మాసన మొద లారి లెక్క సముఖదల్లి హేళిదెల్ల తాను వెలి. అవరవరు హేడి దంచ, పరధానవ హేళ బేడాయందు నినగె అవరవరు ప్రియ హేళిద్దు, నా నరియునే.

అని యీతీరున కస్తూరి అన్నందుకు అట్టవణ రంగయ ప్రత్యుత్తర మిచ్చేక్రమ మెటువలెను.

అట్టువణ రంగయ :— నీనేనుబల్లెయయ్యా, అంథాద్దు ఉంటాదరె రూపిసు. యేను బగుళుతిద్దియ.

ఏ రిద్దతి పరస్పరవివాదమున్ను విని చిదంబరనాథ మొదలారి మందలించే క్రమ మెటువలెను.

చిదంబరనాథ మొదలారి :— సముఖ త్తిలె నీంగ ళే అడిచ్చిపడ్డీర్, ఎల్లాం కర్త్తాక్కళ్ చిత్త మరియుం. సుమ్మాయిరుంగో.

వా. ఓరా! వారి వివాదంబు విని రఘునాథభూపాలుం డేమను చున్నాఁడు. రావోయి అస్తైప్పదీక్షితులవారితోఁ జెప్పి లేఖలు పరామర్శించుమనవోయి.

వా. ఈరీతిఁ బేరోలగం బుండి, కొంత సేపు రాణువ కార్యంబులు మణాయించి హసమువారినిం బంచి, స్వారిఁబోవ నుత్సహించి, యంత నంతఃపురముఁ బ్రవేశించిరఁట యెటువలెను.

ఇవ్విధంబున నమ్మహీకాంతుం డంతఃపురముఁ బ్రవేశించి యారగించి, శతపదంబులు ద్రొక్కి, బాలరామాయణముఁ బఠించి, తాంబూలచర్వణముఁ గావించి, ఘటికాచతుష్టయ మాత్రంబు మృదుశయ్యపై నిదురించి, మేలుకాంచి, స్వారిఁ బోవ నుత్సహించి రాణువవారి కెచ్చరింప నన్నగారినిం బంప నతండు వచ్చేక్రమ మెటువలెను.

దరువు – శంకరాభరణం రాగం – ఆదితాళం.

నేమముతోడను మోముపఁ దీర్చిన  
నామము తిరుచూర్ణము మించంగా

ఆమాపటివేళ నన్నగారు వచ్చె
వేమాఱు బెత్తంబు విసరుచు నపుడు.

వా. వచ్చి రావణువారి నెచ్చరించే క్రమ మెట్టులనెను.

ఓహో, దొరలారా అయ్యా స్వారి వస్తున్నాడు. గొబ్బున ఆయిత్తపడి గుఱ్ఱా లెక్కి రారోయి!

వా. అని రాణువదొరల నాకర్షించి హర్షంబుతో వర్షధరుండు మరలెనట యెట్టులనెను.

అంత రఘునాథమేదినీకాంతుండు వింత సంతనపనుల మించు కక్ష్యాంతరంబులు గడచి చింతగా కై సేసినభద్రదంతావళం బెక్కి, అంతఃపురము వెడలి రాణువదొరలతో కుమారవర్గంబుతో రాజమార్గంబున స్వారివచ్చెనట యెట్టులనెను.

దరువు.........

శ్రీరఘునాథుండు శృంగారశాలియై
స్వారి వెడలివచ్చె చౌదంతి నెక్కి.

తేజీలపై నెక్కి నేజలు చేబూని
రాజాధిరాజులు రౌతులు కొల్వ
రాజవదనలు నీరాజనము లెత్తఁగా
రాజవీథివెంట వచ్చె రాజస మమర.

బలవంతులైనట్టి ప్రద్యుమ్న సాంబులు
గొలువంగ వచ్చు రాజగోపాలుం డనఁగ
విలసిల్లు రామభద్ర విజయరాఘవేంద్రులు
ఎలవంక బలవంక నెనసి కొల్వంగను.

సరిలేని మకర శంఖ చక్ర కేతనములు
సురుమాయి జల్లులు సూర్యచంద్రులును
గరుడధ్వజాదులైన బిరుదులు పట్టంగా
సురలు గొల్వంగ వచ్చు సురరాజుకరణి.

వా. ఈరీతి స్వారి వచ్చిన యీరాజచూడామణిని జూడఁగోరి పౌరనారీమణులు మణిసౌధంబు లెక్కి చేతు లెత్తి మ్రొక్కి యతని రూపరేఖలకు సొక్కి చేసలు చల్లిరంట యెటువలెను.

వారిలో నొక్క వారిజలోచన ఆరాజకందర్పుని సౌందర్య విలాసంబులు సందర్శించి పరమానందంబుఁ జెంది కందర్పుని కెందలిరాకు తూఁపునఁ గసికందిన డెందంబుతోఁ గంది, ఆరూపపాంచాలుని వెడందకన్నులును,తళుకులు దేఱు నిద్దంపుఁజెక్కులును, సురశాఖిశాఖలకు జోడైన భుజము, అరుణాబ్జముల మించు హస్తయుగ్మంబు, పాంచజన్యమురీతిం బరగు కంఠంబు, కాంచనోదరకవాటగతి మించు నురము, సైకతస్థలికన్నఁ జదురైన జఘన, మాకరికరముల నదలించు తొడలు, లలిత సుహరాజలక్షణంబులను జెలువారు పాదరాజీవయుగ్మంబు మొదలైన యవయవమ్ములచేతఁ దనకు ముద మొదవించు నమ్మోహనాకారు మదనావతారు మన్మోహంవీరుఁ గదలక జాలమార్గమ్మునం జూచి, సంతసంబున మహాశ్చర్యంబు నొంది యంతరంగమున నిట్లు వితర్కించె.

ద్వి. ఇంతటి వాని నే నెందునుం గాన
కంతుఁ డీమేదినీకాంతుని కెనయె
చక్కనివారిలోఁ జక్కనివాఁడు
సొక్కరె యీతనిం జూచిన చెలులు,

వా. అని చెప్పవేయక యందందుఁ జూచి మనమున హర్షించి మఱియు నిట్లనియె.

అనికి తురంగసాది నానాచతరంగంబుల సురంగంబుఁ ద్రవ్వి యంతరంగపుకోట నూటాడింప నాపాటలగంధి ధైర్యపాటవంబుఁ బోమీఁటి యీరాజకిరీటిపై నాటిన తలంపు చలింప నీక యేమని వితర్కింపుచున్నది.

ద్వి. ప్రేమతో నీరాజు బిగువుకౌఁగిటను
వేమఱు మరుకేళి విహరించు చెలులు
ఏనోము నోచిరో యేదైవములను
బూని పూజించిరో పూర్వజన్మమున
నీరాజకందర్పుఁ డింపు సొంపారఁ
జేర రమ్మని పిల్చి చేపట్టి నన్ను
మోము మోమునఁ జేర్చి మోవి యానుచును
ప్రేమతోఁ గౌఁగిటఁ బెనఁగు టెన్నటికిఁ
బలుకుఁ జెక్కిలి నొక్కి తమిమీఱ నొక్కి
యెలమి పుక్కిటి విడె మిచ్చు టెన్నటికిఁ
గురులు నున్నగ దువ్వి కొప్పమరించి
విరులు దిండుగఁ జుట్టి వేడుక మీఱఁ
గలపంబు నెమ్మేనఁ గలయంగ నలఁది
తిలకంబు కొనగోరఁ దీరుగా దిద్ది
కళ లంటి సొక్కించి కరఁగించి కరఁగి
కులుకుగుబ్బలఁ జేర్చి కూడు టెన్నటికి.

వా. అని వితర్కించు సమయమున కొమ్మపై కమ్మవిల్కాఁడు దాడివచ్చెనఁట యెటువలెను.

ద్వి. కొక్కోకమునఁ జాల గుఱిపడ్డరాజు
చక్కెరఖాణంపు సామ్రాణి నెక్కి
యంచలనున్న రాయంచబోదలను
జంచరీకమ్ములఁ జలువతెమ్మెరల
గొరవంకలను గండుఁగోయిలగముల
నిరువంకఁ బురికొల్పి యింతిపై నపుడు
కండచక్కెరవిల్లు కరమునం బట్టి
గండుతుమ్మెదనారి గట్టి మోపెట్టి
అలరులగన్నెరాకమ్ము సంధించి
కులుకుగుబ్బెత నేసి కోయని యార్చె.

వా. ఈరీతి నారీతిలకంబు మన్మథపారవశ్యంబుఁ జెందిన తెఱంగెఱింగి మెఱుంగుఁబోఁడు లాకురంగలోచనం దోడ్కొని కుఱంగట శృంగారవనంబునకు వచ్చి యచ్చట నామచ్చెకంటికిఁ బ్రొద్దుపోకగా సుద్దులాడుచు వనవిహారంబు సలిపిరఁట యొఱువలెను.

పదం : ఘంటారవం – ఆదితాళం.

కన్నెలఁ బాయకు సన్నలు సేయకు పొన్నల చాయకుఁ
బోదము రావె
క్రేవలఁ బెంచిన మావులు వంచిన పూవులు త్రుంచినఁ
బ్రొద్దుపోదఁటవె
ఈగము లన్నఁ గాసారము లన్నఁ గీరము లన్నను గినిసెద
వదేమె
పారిజాతము లన్న వారిజాతము లన్న వారిగీతము లన్న
వలసి చల్లములె (?)

ఆటలఁ జూడవు బోటులఁ గూడవు పాటలు పాడవు భామ
యిదేమె
ఇంతుల రమ్మ వంతుల కమ్మని బంతులు తెమ్మని పలుక
వదేమె.

వా. అని పలుకు చెలుల పలుకులు విననొల్లక యాయుల్లకభరంబున భూవల్లభచిత్తజుని హత్తించిన చిత్తంబు మరలింపనేరక వనితల పేరఁ జేరక వనవిహారంబుఁ గోరక లతాగృహంబులు దూరక లవంగకుడుంగంబులఁ జేరక యూరక యారోరక స్తనిసితకపోలయై నృపాలుపై మేలు జాలువారఁ జాల పారవశ్యంబు మీఱి నేమని తక్కింపుచున్నది.

మధ్యమాది రాగం - అటతాళం.

ఏల స్వారి వచ్చె రఘునాథభూ
పాలుండు రూపపాంచాలుండు నేఁడు.

మదగజంబు నెక్కి మన్నెహంవీరుండు
మదిరాక్షి యీప్రొద్దు కదలిరానేల.

కదలి వచ్చిననేమి కడమవీథులఁ బోక
మదనావతారుండు మావీథివెంట.

ఈరాజవీథిలో స్వారి వచ్చిననేమి
మేర మీఱి నేను మేడపైఁ జేరి

ఆరఘునాథుని యందచందములు
సోరణగండ్లను జూడ నేమిటికి.

చూచిన నేమాయెఁ జూచి చూడకమున్నె
నాచిత్త మతనిపై నాట నేమిటికి;

ఆచందమామయ్య యల్లుఁ డింతలో నె
ఈచందమున న న్నేఁచ నేమిటికి.

సురలుకొంటెనంట మరుఁ డేఁచెనంట
నరనాయకున కెవ్వ రెఱుకసేసేరు

ఎఱుకసేసిన నేయింతుల మెచ్చని
దొర నేఁడు న న్నేల సరకుసేసీని.

వా. అని పలికి యాకలికిచిలుకలకొలికి యొకచెలినిం జూచి యేమనుచున్నది.

పదం ......

రమణి నాభాగ్యమునకు రాజగోపాలు దూలనేల
రమణుం డెన్నఁడైన నన్ను రాపు సేసీనా.

వేగమున వలరాజు విరిదూపులకుఁ దాళక
జాగు సేయక పొదరింటి చాటున నే నిల్వ
దాఁగఁబోయిన చోటఁ దలవరు లున్నట్లు
బాగుగా విరులు నాపై రాలెనమ్మ.

కొదమచిలుకపలుకులకుఁ గొమ్మ నే తాళలేక
ఒదిగి యొకమావిదండ నుండఁబోతేను
సుదతిరో 'యిలుకులో సో' కన్న చందమున
పదరి గండుఁగోయిల పదరసాగెనమ్మ.

వా. అని యాచిత్రరేఖ రఘునాథభూపాలుని యందచందంబులు లిఖించిన చిత్రపటముఁ జూచి యేమనుచున్నది.

కాంబోజి – ఏకతాళం.

పల్లవి ఏమి సేతురా నే నేమిసేతురా
ఏమి సేతురా రఘునాథస్వామి నేంతురా.

చెలువరాయనిరూపు సేవించినప్పుడే
మరుఁడు వెలిగుడారు వేయించెరా
కండచక్కెరవిలునారి మ్రోయించెరా
తా నేలిన దళములు మొన సేయించెరా.—ఏమి.

రామావతార నీ మోముఁ జూపినప్పుడె,
ఆమని మచ్చరించెరా
ఈప్రొద్దు చందమామను హెచ్చరించెనా, రా
చిల్కలేమో సుద్దు లుచ్చరించెరా.—ఏమి.

నారీపాంచాల నీవు న న్నేల్లనివాఁడవు —మా
కెరి(?)దోవ స్వారివత్తురా
నీనగరి నున్నవారు నన్నుఁ జేరనిత్తురా
ఓయిటువంటి, మొఱ లెవ్వరైన మెత్తురా ?

వా. అని యానీలాలక భూపాలునిపై మేలు జాలువాఱ మ
ఱియు నే మనుచున్నది.

పదం......

ప్రతిమను గానైతిగా, నేరతనాల ప్రతిమను గానైతిగా
ప్రతిమనై తే వాని పాదాంగదంబున[1]
కుతుకంబుతో నుంటి కొలువు సేయుదుగా.

1. పాదాంగతంబుగ

తాళిని గానైతిగా నే శ్రీరామ తాళిని గానైతిగా
తాళినినైతే యాదక్షిణసామ్రాజ్య
మేలు భూపాలుని ఎదపైఁ జేరాడుదుగా.

విరిబంతిఁ గానైతిగా, వానిచేతి విరిబంతిఁ గానైతిగా
విరిబంతినైతే యావీర నన్నుమూర్కొను
తఱి వాని కెమ్మోవితావిఁ గ్రోలుదుగా.

అద్దముఁ గానైతిగా, నే నిల్వుటద్దముఁ గానైతిగా
అద్దమైతే వాని ముద్దుమోమునీడ
కొద్దికయైన నే నొద్ద నుండుదుగా.

శయ్యను గానైతిగా, నే నరవిరిశయ్యను గానైతిగా
శయ్యనైతే యాసరసుండు నామీఁద
తియ్యముగాఁ బవళింప నుండుదుగా.

వా. అని యాలోచనసేయు నాలోలలోచన విరహాసూచనలు తెలిసి కలసి నెచ్చెలులు[1] శీతాంశువదన మదనవేదన తీఱ శిశిరోపచారంబులు సేయ నుద్యోగించి యొకరొకరినిం జూచి యిట్లనుచున్నారు. ఎటువలెను.

దరువు.........

కలకంఠకంఠికి గంబూరదీవిపై
అలరులపానుపు హావణింపరమ్మ.

జలజాక్షిగుబ్బల చలువగంద మలంది[2]
చెలులార పన్నీరు చిలికింపరమ్మ.

---

1. కుచలల. 2. గందమునించి.

చలువమీఱంగ ఘనసారకంకణము లీ
యలివేణికరముల హత్తించరమ్మ.
నలినాక్షికిఁ బద్మనాళహారంబులు
కులుకుగుబ్బలమీఁదఁ గూర్పరోయమ్మ.
సన్నజాజివిరుల చలువదుప్పటిఁ దెచ్చి
కన్నియనెమ్మేనఁ గప్పరోయమ్మ.
చిన్నారి పొన్నారి చిగురాకు సురఁటుల
విన్నాణముగఁ జేసి వీవరోయమ్మ.

వా. అని శీతలవస్తుజాలంబుల శీతాంశువదనకు సేయుశీతలోపచారంబులఁ జేతోజాతానలజ్వాలలు చల్లారకున్న నాఫుల్లారవిందలోచనలు తమలోఁ దా మిట్లనుచున్నారు.

ద్వి. చెలులార మనము చేసిన చల్వ లెల్లఁ
గలికితాపముఁ దీర్పఁగాఁ జాలవయ్యెఁ
జెఱకువిల్తుని పూజ సేయక మనము
పాఱఁదోలంబోవఁ బోవునే[1] కాఁక
అని నిశ్చయించి నారంద అచ్చెలిని
కనికరంబునఁ జేరి కనికరంబునను
జాలుఁబయ్యెదఁ గొంగు సవరించి గోరం
పారకు నెఱికురుల్ చక్కఁగా దువ్వి
అక్కునఁ జేర్చి యూరార్చి యోయమ్మ
చక్కెరఖాణంపు సామ్రాణిదొరను
నేఁడు పూజింపుమా నీమనోరథము
లీడేర్చు నతఁడు నీ కేల చింతింప.

1. పారదోలబోయిన పోవునే.

వా. అని రాజబింబాననలు రతిరాజపూజావిధానంబు హావణించినక్రమ మెట్టువలెను.

ద్వి. అని మండలించి నెయ్యము కందళింప
ఘనసారకదళికాకాంతారమునను
పరపైన ద్రాక్షచప్పరములోపలను
విరివియౌ పుప్పొడి వేదియమీఁద
కమ్రదామరముద్దెగద్దియపైని
ఘుమ్మను మొగలిరేకుపటంబు నిల్పి
బాలికల్ మృగనాభిపంకంబులోన
వాలారుఁ గొనగోరు వాగఱ నద్ది
రతిమన్మథుల వ్రాసి రతిరాజుచెంత
ఋతురాజు రేరాజు నిరుగడ వ్రాసి
వారికిఁ జుట్టును వలికరువలిని
గీర మయూర కోకిల మరాళాది
బలముల లిఖియించి భజనకుం దగిన
ఫల జల కుసుమాది బహుళవస్తువులు
జేని తట్టల నించి చెంగట నుంచి
యాసీలకుంతల నటకుఁ దోతెచ్చి
మదనునియెదుట సమ్మదమున నిల్ప.

వా. ఇవ్విధంబునఁ దోడితెచ్చి మదవతులు మదగజగమనను మదనునియెదుట నిల్పిరంట యెవటులెను.

ఈరీతి నారీతిలకంబు సఖీజనసమానీతయై చేతోజాతప్రతిమాసాన్నిధ్యంబుఁ జేరి యొక్కచొక్కపుఁ గమ్మదమ్మి

క్రొవ్విరిఁ గేలఁ గీలించి మన్మథమూర్తిని భావించి, యావాహ
నంబుఁ గావించి యేమనుచున్నది.

పూజావిధానము :

కమలాకుమార! నీ కిదే కమలకర్ణికాసింహాసనంబు
అసమకుసుమసాయక! నీ కివే యర్ఘ్యపాద్యాచమనంబులు
పంచబాణధురీణ! నీ కివే పంచామృతశుద్ధోద
కాభిషేకంబులు
భావసంభవ! నీ కివే పరిధానోత్తరీయంబులు
హరినందన! నీ కిదే హరిచందన కుంకుమసంకుమదపంకంబు
వారిజాతాయుధ! నీ కివే పారిజాతకుసుమదామంబులు
రత్నాకరదౌహిత్ర! నీ కివే రత్నభూషావిశేషంబులు
తుంటవింటియొంటరి నెఱదంటబంట ! నీ కివే ధూప
దీపంబులు
మకరధ్వజలాంఛన! నీ కివే మందారఫలోపహారంబులు
రేరాజు మేనల్లుఁడ ! నీ కిదే నీ రాజనంబు
దక్షిణగంధవాహవాహ![1] నీకివే ప్రదక్షిణనమస్కారంబులు
పుష్పకోదండపాండిత్యశాలి! నీ కిదే పుష్పాంజలి.

వా. అని రాజబింబానన రతిరాజ పూజఁగావించి యేమని
ప్రార్థించుచున్నది.

దరువు - రేవగుప్తి - ఆదితాళం

కేసరివిక్రమక్రీడలవాని
నీసరివచ్చు నాన్నృపశిఖామణిని

1. దక్షిణగంధవాహవాహవాహ.

రాజుల రాజైన రఘునాథవిభుని
నోజమీఱఁగ నేఁ బొసఁగూర్చు మదన.

వా. ఇవ్విధంబున రసదాడివిగుకాని వేఁడి, అతని వాడితూపుల వేఁడిమి హెచ్చఁ గనకకఁ గాంగి యా చెఱకుసింగాణిరాయల నుద్దేశించి యేమనుచున్నది.

దరువు – యదుకులకాంబోజి – ఆదితాళం.

పల్లవి. భళి భళి నే నెంత ప్రార్థన సేసినఁ
దలిరువింటిరాయ! దయ రాదాయె.
తెలివితో దేహంబుఁ దెలియఁజాలనివాఁడు
వెలఁదుల సుద్దులు విననేర్చునేరా.
పంకజనాయక! బధిరునిముందఱ
సంకు వినిపించిన చందమాయెఁగదరా.

వా. అని యా చందనగంధి చందమామయల్లుని గూర్చి చందమామ నుద్దేశించి యే మనుచున్నది.

దరువు – మనోహరి – ఏకతాళం.

నా నాథుఁడు రఘునాథుఁడని విన వేరా
నిశాచరవృత్తి మానరా చంద్ర!
జానకి నేఁచిన యానిశాచరరాజు
తా నేమి యయ్యెనో తలఁచుకోరాదా?

వా. అని వనజారిని దూఱి యామిటారి పటీరాచలకుటీరవిహారంబునఁ దుటారించు సమీరకిశోరంబుల నేమని దూఱుచున్నది.

దరువు.........

మలయపవన నీవు నాప్రాణంపు సఖుండని నమ్మియుంటిగా
తలిరువింటిజోదుఁ గూడి దాడివచ్చె నేమి సేతు.[1]

వా. అని మలయసమీరణునింద గావించి యావారణరాజయాన దారుణవచనంబులు పలుకు కలికిచిలుకలఁ జూచి యేమనుచున్నది.

దరువు.........

పక్షపాతము గల్గు బలగంబు లనుచు
రక్షింతుగా మిమ్ము[2] రాచిల్కలార
ఇక్షుకోదండధరుఁ డేచు వేళను
పక్షపాతము లేక పలుకఁగాఁదగవె?[3]

వా. అని కందర్పమందానిలాదుల నిందించి, ఆచందనగంధి యేవేల్పుల భావింతు, నేతపంబుఁ గావింతు, నేయర్థంబు సమర్థింతు, నేయింటిని బ్రార్థింతు, నప్పార్థివచంద్రుని రప్పించువా రెవ్వారు, ఈ బాధఁ దప్పించువా రెవ్వారు, ప్రాణదాన మిప్పించువా రెవ్వారని యవ్వీరునిపై హత్తిన చిత్తంబు మరలింపనేరక తెరలుచుం బొరలుచున్న తరళలోచనం జూచి యొకకీరవాణి యేమనుచున్నది.

దరువు – సావేరి – ఆదితాళం.

చిలుక తేజియఁట చెఱకఁట విల్లు
భళి భళి తుమ్మెదపౌఁజట నారి

---

1. దాడివచ్చి తేమిసేతు.
2. మమ్ము
3. పక్షపాతము లేక పలుకాట తగవె.

చెంగల్వవిరులఁట చేనున్నతూపు
లంగంబు లేనివాఁడఁట యేటుకాఁడు
ఆయమ్ము లెవ్వారి యూయమ్ము నాఁటు
నోయమ్మ యిఁటువంటి యూహాలుగలవె.

వా. అని తనవల పాఱడిఁబెట్టి కేరడంబులాడుచు నూరడింపసి ప్రౌఁడి చెలుల ధిక్కరించి యక్కరిరాజగమన విరహాశమనంబునకై యొక్కసంపంగిగుంపుదండనుండి నిందుమనంబున నేమని తర్కించుచున్నది.

పదం – కాంబోజి – అటతాళం:

ప. తుమ్మెద నంపుదునో నే నాడకు
తుమ్మెద నంపుదునో
తుమ్మెద నంపిన దారచేత నున్నట్టి
కమ్మని విరిబంతిఁ గని మళ్లీ రాఁడా.

ఎవ్వారి నంపుదునో వానియొద్ది
కెవ్వారి నంపుదునో
యెవ్వారి నంపిన యీరఘునాథుని
కెవ్వారు నాచంద మెఱుక సేసేరు.

గోరువంక నంపుదునో నే నాడకు
గోరువంక నంపుదునో
గోరువంక నంపిన గొబ్బునఁ బోయి యా
దారవంక సుద్దులు దొరకొని రాఁడా.

రాయంచ నంపుదునో నే నాడకు
రాయంచ నంపుదునో

1. చేపట్టిన తూపులెల్ల

రాయంచ నంపిన రఘునాథునియొద్ది
రాయంచగమనలు రానీరేమొ.

రాచిల్క నంపుదునో నే నాడకు
రాచిల్క నంపుదునో
రాచిల్క నంపిన రాజమందిరమున
నేచంద్రముఖిమోవిఁ జూచి రాదేమొ.

వా. అని యాలోలలోచన యాలోచనంబు చేసి అతని సమయంబుఁ దెలిసి రమ్మని యొకకొమ్మనుఁ జూచి యేమను చున్నది.

దరువు —

పల్లవి సుదతి రఘునాథనాయని సమయమేమో చూచి రావమ్మ.
పదం. ఎలమి పాండ్యభూపాలుని యింతులఁ బట్టి తెచ్చి
సెలవుసేసెనో తన చెలులకు సెలవుసేసెనో.

నారిజ మొదలయిన నాగసహస్రముల సారెకు
సెలవుసేసెనో, తన సేవకులకు (సారెకు) సెలవుసేసెనో

విజయకారణముగ వెలసిన పుత్రునికి
విజయరాఘవనామకరణము సేసెనో

తుండీరభూపాలుని దుర్గములు గొట్టించి[1]
అండనున్న దొరలకు హావాలుసేసెనో

శరణన్న నేపాళజగతినాయకునకు
దొరతనముఁ బాలించు సమయమో.

1. గట్టించి.

వా. అని పలుకుసమయమునఁ గుటిలాలకమనోరథంబు ఘటింపుమని పంచశరుండు పంచిన దూతిచందమున, నాతిడెందమానందంబుఁ జెంద నొకరాచిల్క యాచిలుకలకొల్కి చెంగటికి వచ్చెనఁట యొఱువలెను.

దరువు. .......

రాజదేవేంద్రుని రాక గోరుచున్న
రాజముఖిఁ జేరవచ్చె రాజకీర మపుడు.

వా. ఇవ్విధంబునవచ్చిన యచ్చిలుక చిలుకలకొల్కి ముంజేతిపై వ్రాలి యోలీలావతీ ఈచందంబునఁ గుందనేల అని మంలింప నాచంపకగంధి ఆకందర్పుని తేజసిం జూచి యేమనుచున్నది.

ద్వి. వింత యొక్కటిగంటి వింటివా చిలుక
సంతసంబున నేను సౌధంబుమీఁద
కొమ్మలు కొలువంగఁ గొలువున్న వేళ
కమ్మవిల్కాని చక్కఁదనంబువాఁడు
కర్ణాంతదీర్ఘమౌ కనుగోయువాఁడు
(పూర్ణేందుకళలను బోలుపొందువాఁడు *)
రసికుఁ డాయచ్యుత రఘునాథశౌరి
యసమానవైభవ మమరఁగా నేఁడు
రారాజువీథి యారాజమార్గమున
స్వారి రా నింకొకసారి రాఁగోరి
కన్నులపండువుగాఁ జూచుచుండఁ
గన్నులవిల్కాఁడు కడుఁగాసి చేసి

వేఁడిమిఁ జూప నా వెతఁ జూడలేక
తోడిచెలుల్ నన్నుఁ దోడితే నిందుఁ
బలవింపఁగా నాదు భాగ్యంబుకతనఁ
జిలుక వచ్చితివి నా జీవ మిచ్చితివి
ఆదికాలంబున నానైషధునకు
నాదమయంతికి హంసదూత్యంబు
నవరించి కీర్తులు సంతరించుటయు[1]
భువనైకమాన్య యాభోజకన్యకకు
నవనీతచోరు మన్నారుఁ జేకూర్చి
భువి నొక్కద్విజరాజు పొగడొందెఁ గాను
విన్నావు గనుక నావృత్తాంతమెల్లఁ
గన్నావు గనుక నాఘనమైన కాంక్షఁ
దీర్చు నుపాయంబుఁ దెలుపుమా నీవు
నేర్చిన నేర్పులు నేఁడు చూపెదను.

వా. అనిన శుకం బాశుకవాణినిఁ జూచి యిట్లనుచున్నది.

ద్వి. అనిశంబు నావంటి యనుఁగుఁజుట్టంబు
కనకాంగి కలుగంగఁ గలఁగంగ నేల
అపరంజి పంజరం బందు నన్నుంచి
కృపతోడ రతనాల గిన్నెలోపలను
గమ్మని పండ్లు పాల్ కండచక్కెరయు
సమ్మదమ్మున నిచ్చి సాకితి వీవు
ఇంతకాలంబు న న్నిట్లు పోషించు
టింతి యిప్పటికిఁగా కెప్పటికమ్మ

1. సంచరించుటయు

ననుఁ బంపవమ్మ యానరనాథుకడకు
మనసు రంజిల్ల నీ మనవులు తెలిపి
అచ్యుతేంద్రకుమారు నసహాయశూరు
నిచ్చటికేఁ దెత్తు నిదె పోయి వత్తు.

వా. అని రఘునాథభూపాలు నీపాలికిఁ దోడితెచ్చెదనని ప్రతిజ్ఞావచనంబులు వల్కి ప్రజ్ఞాధికంబగు శుకంబు శుకవాణి యనుజ్ఞఁ బడసి నడచెనఁట యెటువలెను.

ఆసమయంబున స్వారిఁబోయి వచ్చిన రఘునాథశౌరి నగరుఁ జేరి యారగించి హాసమువారితోఁ బేరోలగంబుండి[1] రాజకార్యంబులు మణాయించి రాణువవారినిం బంచి దినశేషంబు గడపి దినాంతవిధులు నడపి సమయోచితాంగరాగాది శృంగారవిధు లంగీకరించి యిందిరామందిరంబున నొప్పు గొప్పచప్పర మంచంబుమీఁద గూర్చుండి కపురంపువిడెంబు సేయుచున్న సమయంబున నమ్మహీకాంతుని సమ్ముఖంబున కంతఃపురకాంత లారతులు గొనివచ్చిరఁట యెటువలెను.

దరువు......

ఆరతుల్ గొనివచ్చి రంగనామణులు
ఆ రతిరాజమోహనమూర్తికడకు.

వా. అప్పు డా యారఘునాథశౌరి యారీతి నారీతిలకంబులతోఁ గొంతతడవు మంతనంబుసుద్దులఁ బ్రొద్దుఁ గడపుచుండి యంత నంతఃపురకాంతల వీడుకొల్పి, కొంద ఱాడిగంపుఁబడుచులు ముందు వెనుక సందడింప, మందిరారామంబుఁ జేరి యంటఁ

1. హాసమువారిణ పేరోలగఁబుండి

విల్లు చేపట్టి, చూపట్టిన లక్ష్యంబు లేయుచు, వినవిహారంబు సేయుచు వచ్చి, యొకానొకపున్నాగతరుమూలవేదికాంతరంబున నిలిచి, ఆవింటికొప్పున హస్తంబుఁ జేర్చి, పూవింటిరాయల సోయగంబున నున్న సమయంబునఁ జిత్రరేఖ పంచిన చిలుక యాధాత్రీకళత్రుని సమ్ముఖంబునకు వచ్చెనంట యెటువలెను.

దరువు - ఆహిరిరాగం - అటతాళం.

కీరంబు వచ్చె శృంగారవనంబులోఁ
జేరిన రఘునాథశౌరిచెంగటికి.

వా. ఇవ్విధంబున వచ్చిన కీర మాభూరమారమణుని హస్తంబుపై వ్రాలి, ప్రస్తుతవచనంబుల నే మనుచున్నది.

ద్వి. కల్యాణగుణశీల కరుణాలవాల
కల్యాణమగు నీకు కామినీమదన
నీ మోహనాకృతి నీ విలాసంబు
భూమిరాజులయందుఁ బొడఁగాన నేను[1]
ప్రభుశిఖామణియనఁ బ్రస్తుతికెక్కి-
యభినవాంగజుఁడవై యవతరించితివి
నినుఁ గనుంగొనునట్టి నెలఁత కంతైన
మనసు కరఁగకున్నె మదనావతార.

వా. అని పల్కు రాచిల్కకలికిపలుకుల కచ్చెరువంది యారాజకందర్పుఁ డేమనుచున్నాఁడు.

ద్వి. ఎవ్వరు పోషింతు రెచ్చట నుందు

1. బొడఁగాన నీకు.

విద్వాంసంబులకు రా నేమి కారణము
రాచిల్క నవసుధారసధార లొలుక
మా చెవులకు నీదు మాట లింపయ్యె
నీవు వచ్చిన కార్య మెఱిఁగింపు నీకుఁ
గావలసిన కోర్కెఁ గావింతు నీకు[1]

వా. అని పల్క నా కారముచ్చ్రఘునితో నాకీర మేమనుచు న్నది.

ద్వి. రాజకంఠీరవ రాజాధిరాజ
రాజన్యమూర్ధన్య రాజదేవేంద్ర
అమ్మునఘవంతుని యాచార్యుఁడైన
మిమ్ము మాటలచేత మెప్పింపఁగలఁడె
అంతటివారు మీ రవకాశ మిచ్చి
వింటగా నాపల్కు వినఁగోరు టెల్ల
బళి బళీ నేఁడు నా భాగ్యంబుకాదె
తెలిపెద వినవయ్య ధీరవిచార
నేను వచ్చిన కార్య మెఱిఁగింపు మనుచు
నానతిచ్చితివి కార్యంబు ఫలించె
పాడి తప్పని పట్టి భద్రుండ వందు
రాడి తప్పని రాజ వందురు నిన్నుఁ
గాన నే వచ్చిన కార్యభారంబు
పూని తెల్పెద విను భువనైకవీర
ప్రజలెల్లఁ గొలువంగ రాజమార్గమున
గజరాజుపై నెక్కి గరిమతో మీరు
నెరరాజసంబున నేఁడు విచ్చేయ

1. కోర్కెగావింతు నిన్ను.

సరిలేని మణిసౌధజాలమార్గమున
మక్కువ మిముఁ జూచి మాచిత్రరేఖ
మిక్కిలి సొక్కి యామినాంకు జేఁచ
శృంగారవనిఁ జేరి శృంగారవతులు
సంగతిగాఁ జేయు చలువలవలనఁ
గంతుసంతాపంబు కడతేఱకున్నఁ
గాంతను జూచి నే గనికరంబునను
జిన్ననాఁ డాదిగాఁ జెలిమితో నన్ను
మన్నించి పెంచిన[1] మన్నన లెంచి
కన్నెరో యేటికిఁ గందెద వన్న
నన్ను వీక్షించి యానారీలలామ
[సమ్మదంబున మీరు స్వారివ*]చ్చుటయు
మిమ్ముఁ గన్గొని తాను మేల్పడుటయును
ఆదిగాఁ గలకార్య మంతయుఁ జెప్పి
యేది దిక్కని మది నెంతయుఁ గుంది
అందని మ్రానిపం డ్లాసించియున్న
యందంబు కాదె నే నతనిఁ[2] గోరుటలు
కోరిన నేమాయె కువలయపతులఁ
గోరి తెమ్మనునట్టి కొమ్మలు లేరె
కూరిమిమీఱఁగాఁ గోరిన పతిని
నేరుపుతోఁ దెచ్చు నెచ్చెలుల్ లేరె
అక్కటా నామోహ మా ఱడిఁబెట్టి
యెక్కడి వల పేది[3] యెక్కడి తలఁపు
అక్కరో చాలించు మని రంతెకాని
మక్కువఁ జెలులు నా మదనవేదనలు

1. పంచిన. 2. నతివ. 3. పేది.

తెలిసి నావిభుఁ దోడితెచ్చెద మనుచు
భళి భళీ యొకమాట పలుకలేరైరి
అని వారిఁ దూఱి హంసాళిఁ గోకిలల
ననుపంగలేక న న్ననుపుచో మీకు
మాటిమాటికిఁ దన మనవు లన్నియును
బోఁటి[1] తెల్పు మటంచు బోధించి పంచె
మిమ్ము సారెకుఁ జూచి మీరూపరేఖ
నెమ్మదిలోపల నెలకొనఁ జేసి
సమ్మదంబున నున్న సమయంబుఁ జూచి
కమ్మగేదఁగినేజఁ గైకొని మరుఁడు
చేకొద్ది ననుఁ గుమ్మి చీకాకుచేసె
నోకృపానిధి యింక నోర్వలే ననియె
కనకాంగి రూపరేఖావిలాసములు
వనజాసనునికైన వర్ణింపఁదరమె
మరుని పట్టపుదంతి మరువంపు బంతి
తరుణుల మేల్బంతి తగు నీకె యింతి
ఆకన్ను లాచన్ను లావిలాసంబు
లాకుల్కు లాపల్కు లామిటారంబు
లానగ వాబిగు వారువారంబు
లానీటు లాపాట లావికాసంబు
లాచంద మాయంద మాయొయారంబు
నాచెల్వ మేచెల్వలందును[2] లేదు
ధరణీశ ! యాయింతి దక్కిన నీకు
మఱివేఱె తక్కినమాట లింకేల

1. బోంది తెల్పుమటంచు.  నాచల్వ మేచల్వ లందము.

రాజశేఖర! మిమ్ము రసదృష్టిఁ జూచు[1]
రాజబింబాస్యపై రతిరాజు కినియఁ
జేపట్టక పరాకు చేసితి రేని
కోపింప(వలవ*) దాకొదవ యెవ్వరిది.

వా. అని మఱియు నే మనుచున్నది.

సౌరాష్ట్రరాగము - ఆదితాళం.

పల్లవి. రామావతార! యచ్యుత రఘునాథధీర!
భామనుఁ జేర రారా భావజాకార!

పదము. చుక్కలరాజును జుల్కనఁ జేయును
జక్కవగుబ్బెత చక్కని మోము.

ఇరులకు నీలంపు సరులకుఁ దుమ్మెద
గఱులకు మాచెలి కురులకుఁ బోటి.

ఏపునఁ గంతుని తూపునఁ గాఁ జెలి
చూపనఁగా నొకరూపనఁ జెల్లు[2]

చిలుకల కప్పురంపుఁ బలుకుల రసదాడి
మొలకల మాచెలి పలుకులు[3] గెలుచు.

చెండ్లకు గజనిమ్మపండ్లకు బంగారు
గిండ్లకుఁ జెలిపాలిండ్లకుఁ జెలిమి.

వా. అని పల్కు రతిరాజుతేజితో రాజబిడౌజుం డేమనుచు
న్నాఁడు.

---

1. జూచి.
2. చూపనఁగారు నొకరూపనఁ జెల్లు.
3. పలుకుల.

ద్వి. మీచెలి మామీఁద మేఁ[ల్పడె నను*]చు
నాచిత్తజుఁడు చాల నల్గినాఁ డనుచు
నమ్మిన కొమ్మపై ననవింటివాఁడు
దొమ్మిసేయ నుపేక్షతో నుంట మాకుఁ
దగవు కా దనుచు వార్తాచమత్కృతిని
మొగమొగంబున మమ్ము మోవనాడితివి
ఇక్షుశరాసనుం డేఁచ నీచెలిని
రక్షించుటయె మాకు రాజధర్మంబు
అన్నిటఁ జక్కనిదఁట యటమీఁద
మన్నన గలదఁట మామీఁదఁ జాల
నటమీఁద ద్విజరాజవగు నీవె వచ్చి
ఘటియింతువఁట యెట్లు కాదనవచ్చు.

వా. అని తన విన్నపం బంగీకరించిన నృపాలపుంగవునితోఁ జెంగల్వసింగాణికాతుపటాణి యేమనుచున్నది.

ద్వి. భూపాలచంద్ర యద్భుత మిది కాదె
నేపాళ పాండ్య తుండీరాది రాజ
కన్యకామణులను గరుణాకటాక్ష
విన్యాసమున నైన వీక్షింపనట్టి
దక్షిణరాయమూర్ధన్యుఁడు వొక్క
పక్షిమాటలు విని పక్షీకరించి
మారుని కేళిని మాచిత్రరేఖ
నీరేయిఁ జేపట్టి యేలెద ననుచు
నానతిచ్చితివన్న నన్నళినాక్షి
యేనోము నోచెనో యెంతపుణ్యంబొ
మత్తేభగామిని మనవి నేఁ దెల్పఁ

జిత్తగించి పరాకు సేయరా దీకను
అచ్చ్యుతరఘునాథ యతిమోహనాంగ
విచ్చేయవలయు మా వెలఁదియింటికిని.

వా. అని విన్నవించినఁ బంచదారరతిబు? సామ్రాణిఁ జూచి సామ్రాజ్యధౌరేయుం డో చిలుక! నీపలుకులు వింటిమి మీ చిలుకలకొల్కి మనవిం గైకొంటిమి. చంద్రికాసమయంబున మీచం[ద్రబింబా*] ననయింటికి మేమే వచ్చి పచ్చవిల్కానికేలిఁ దేలింతుమని లాలించి పలికి మదవతికిఁ దన ముదలగా ముద్దుటుంగరముఁ బాలించి పంచినఁ గీరం బాశృంగార వనంబు వెడలి తనరా[క కెదురు*]చూచు రాకాసుధాకరముఖిచేత వ్రాలితాఁ బోయివచ్చిన తెఱం గెఱింగించి యుంగర మొసఁగి యేమనుచున్నది.

దరువు - ......

నీమందిరంబునకు నృపుండు [వచ్చే*] నన్నాఁడు
కొమరి నేఁడు నీ నోము ఫలించె.

వా. ఇవ్విధంబున నుంగర మొసంగ మెఱుంగుఁబోణి చేకొని కన్నుల నొత్తి చన్నుల హత్తించి శిరంబున నుంచి కరంబునఁ గీలించి, పులకలు మొలకలెత్తఁ గనుంగొలుకుల నానంద బాష్పంబు లొలుక, ఆకన్నులకలికి చిలుకను జూచి యేమని పలుకుచున్నది.

ద్వి. నాకోర్చు లీడేర్చి నాప్రాణవిభునిఁ
జేకూర్చి నన్ను రక్షించితి వీవు
సకులనెందఱనైన సంతరించితిని
పిక మరాళ మయూర భృంగసంతతులఁ

బోషించితిని నేఁడు పూవింటివాఁడు
ద్వేషింప నొకరైన దిక్కెక్కరె నాఁకు
నిను సంతరించుట నేఁడు ఫలించె
[మనము*] రంజిల్లెను మన్నోహాంపీరు
సమయంబుఁ గనుఁగొని చనవునఁ జేరి
మమతతో నేఁడు నామనవులు తెలిపి
మానవాధిపుఁడు నా మందిరంబునకుఁ
దానె వచ్చుటకు నెంతయు నొడంబఱిచి
నామీఁద దండెత్తి నడచినయట్టి
కాముని పాళెంబుఁ గడకుఁ దీయించు
ముద్రగా విభుచేతి ముద్రికఁ దెచ్చి
భద్రంబుగా నాకుఁ బాలించి తిపుడు
నీవు సేసిన మేలు నెమ్మదిలోన
నేవేళఁ దలఁతుగా కేనేల మఱతు.

వా. అని యాదరించి యక్కీరంబునకుఁ జక్కెరఁ బెట్టించి పట్టించి ఉడిగంపుఁ బడుచులఁ బడకిల్లు సింగారింప నియమించి, తాను మజ్జనభోజనంబులు గావించి, శృంగారరచనల నంగంబుఁ గైసేసె.[1]

తనరాక కెదురుచూచుచున్న కనకాంగి మనోరథంబులు పూరింపఁగోరి రఘునాథశౌరి సమయసముచితశృంగార హారియై యొకవేదండయానకై దండఁ బూని కుసుమకోదండ దీక్షాగురుండోయనఁ బండువెన్నెలబైట వీటిరాజమార్గంబున వెడలి, కొందఱు చనవరిగుఱిదొర లందందఁ దన ముందు వెనుకఁ గనిపించుకొనక యింతంతట నడవఁ బౌరనారీజార విరహంబులు చూచి నవ్వుచు వచ్చెనఁట యొటువలెను.

1. కైసేసి.

దరువు......

రమణీయమూర్తియై రాజమార్గమున
రమణియింటికి[1] వచ్చె రఘునాథశౌరి.

వా. ఇవ్విధంబున నవ్వాలుఁగంటియింటిఁ జేరవచ్చి నిల్వ, నప్పుడప్పుడమిఱేని యడపకత్తె యత్తలోదరి యున్నతసౌధంబుఁ జేరి యేమనుచున్నది.

దరువు......

పాండిత్యవతులైన పాండ్య తుండీర
మండలాధీశకుమారికామణులఁ
గడకంటఁ జూడని కాంతుండు నీదు
పడుకటింటికి రేయిఁ బాదచారమునఁ
దానె వచ్చెనటన్నఁ దరుణీలలామ
నీనోముఫలము వర్ణింపఁదరమ్మె
విమలాంగి నమ్ము భూవిభుఁడు నీసొమ్ము
రమణుని కెదురుగా రమ్ము లే లెమ్ము.

వా. అని యారాకాచంద్రముఖి తెల్ప నతనిరాక విని యారతులు పట్టించుకొని చిత్రరేఖ యాధాత్రీకళత్రుని కెదురుగా వచ్చెనఁట యెటువలెను.

దరువు......

మైత్రితో నారాజమన్మథుని కెదురుగా
చిత్రరేఖ వచ్చెఁ జెలువలు గొలువ.

వా. ఇవ్విధంబున వచ్చి జవ్వని యవ్వనితామన్మథుని యడుగులు కడిగి యారతు లెత్తి యారతిపతిమోహనాకారునిఁ జూచి యేమనుచున్నది.

---

1. రమణయింటికి

పదము-......

స్వామి రాఁగా నానోము లీడేఱె
రామాపాంచాల శ్రీరఘునాథభూపాల
భానుని కాంకలఁ బడలిన చెలువకు
ఆనందముగఁ జంద్రుఁ డరుదెంచినట్లు.

జీనిచక్కరవింటివాని దుముదారుకు
లోనైన నన్నుఁ గావఁబూని యీవేళ.

వేసవిదినముల వేఁడిమిచేతను
గాసిలు నెమ్మికొమ్మ కరకరి తీర.
వాసిగఁ బర్జన్యుఁడు వచ్చిన తెఱఁగున
ఈసమయంబున నాసొక్కు తీర.

కోరి చేరి పిల్చిన కుబ్జయింటికి నాఁడు
వారిజనాభుండు వచ్చినరీతి.

ఈరాజవీథిలో నిరుగుపొరుగులనున్న
వారు చూడంగ నాయొద్ది కీపొద్దు.

వా. అని యుపచరించిన రమణీమణికేలు కేలం గీలించి రఘునాథభూపాలుండు కేళీభవనంబుఁ బ్రవేశించి, పంచశరకళాప్రపంచంబెఱింగించి యమ్మెలుంగుఁబోణిని గరంగించి యచ్చటముచ్చట దీరిన మచ్చకంటిని బచ్చవింటిదొరతనంబునకు గుఱిసేసి యేలుచు నిజలీలావిలాసశృంగారటకంబుగా నాటకంబు హావణించిన తనముద్దుపట్టియగు విజయరాఘవపట్టభద్రునకుఁ బట్టంబుఁగట్టి యతఁడు కావించు వివిధోపచారంబులకు హర్షించుచు నమరులు పుష్పవర్షంబు వర్షింప శుభోదర్కంబుగా నటించెనంట యెటువలెను.

శ్రీ రఘునాథాభ్యుదయము
సంపూర్ణము.

---

Rathnam Press, Madras—1.